నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం | సెప్టెంబర్ 24, 2023 | www.navatelangana.com

కలెక్టర్ ఆదేశాలు తక్షణమే అమలు చేయాలి



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని ప్రభుత్వ భూములను రక్షించమని 40 రోజుల క్రితం కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ నెక్కొండ తహసీల్దార్ కు జారీ చేసిన ఆదేశాలు తక్షణమే అమలు చెయ్యాలని పేద గుడిసె వాసుల సంఘము నాయకురాలు గడ్డల కవిత అన్నారు. నెక్కొండ తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి మాట్లాడారు. 40 రోజులు గడిచిన కలెక్టర్ ఆదేశాలు అమలు కాలేదని, బొబ్బల యాదవ రెడ్డి రెవిన్యూ, పోలీస్ యంత్రాంగాలను జేబు సంస్థగా మల్చుకొని పేదలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు తరలించారన్నారు. ప్రభుత్వ భూమిని రక్షించడంలో రెవిన్యూ యంత్రానికి చిత్తశుద్ధి కొరవడిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. నెక్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 436, 32/1లో భూమిని రక్షించడంలో ప్రభుత్వం కదలకపోవడంలో అంతర్యమేమిటని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, సామ్య, సౌమ్య, సర్దార్ వెంకన్న, కవిత, ఈరమ్మ,విజయ, సునీత, స్వరూప,సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

యువత చేతిలోనే దేశ భవిష్యత్తు: మేయర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, వారు అన్ని రంగాలలో రాణిస్తూ ఆదర్శంగా నిలవాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ లో గణపతి నవరాత్రుల సందర్భంగా యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమానికి మేయర్ సుధారాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ యువత చిన్నతనం నుండే మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన, సామాజిక సేవా గుణం అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, ప్రముఖ వ్యాపారవేత్తలు బబ్బుల వెంకటేశ్వర్లు, బబ్బుల సుదర్శన్, యువసేన యూత్ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ వ్యాపారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పటిష్టమైన ఓటరు జాబితాను సిద్ధం చేయాలి



నవతెలంగాణ-వరంగల్

పటిష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలని ఎలెక్టోరల్ రోల్ అబర్వర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ. శ్రీధర్ అన్నారు. శనివా రం బల్దియా సమావేశ మందిరంలో వరంగల్ తూర్పు, అసంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాపై ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓలు, సూపర్వయిజర్లు, బిఎల్వోలతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన ఓటర్ల జాబితాలో 18ఏళ్లు నిండిన యువ ఓటర్ల నమోదు, ట్రాన్స్జెండర్స్, దివ్యాంగులు నమోదు, మరణించిన, డబల్ ఓటర్లు,శాశ్వతంగా వలస పోయిన ఓటర్ల తొలగింపు ప్రక్రియను, ఫారం నంబర్ 6 ద్వారా ఓటర్ల నమోదు, 7, 8 ద్వారా చేసిన మార్పులు చేర్పుల తీరును పరిశీలించారు. ఈ సమీక్షలో జీ డబ్ల్యు ఎం సీ కమిషనర్ భాషషేక్ రిజవ్వాన్ బాషా, వరంగల్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, తాసిల్దారులు ఇక్బాల్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోంది

నవతెలంగాణ-పర్వతగిరి



అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయకుండా పక్కదారి పట్టిస్తోందని అంగన్వాడీ కార్యకర్తల సంఘం నాయకులు అనిత,శారద లు అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మండలంలోని పలువురు అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అనిత, శారద మాట్లాడుతూ సంబంధిత మంత్రి తప్పుడు ప్రచారం మానుకోవాలని, లేదంటే మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఐసిడిఎస్ మంత్రి శుక్రవారం మాట్లాడిన వ్యాఖ్యలను త్రీవంగా ఖండిస్తున్నామని, ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని అన్నారు. సమ్మె లో ఉన్న సంఘాలతోటి చర్చలు జరిపి సమ్మె పరిష్కరించాలని, లేదంటే మా పోరాటాన్ని మరింత ఉధతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రాన్ని అడుగుతుంటే, ఈ అంశాన్ని పక్కన బెట్టి, కేంద్రం చుట్టూ తిప్పాలని చూడటం సరైంది కాదని, కేంద్రానికి సంబంధం లేకుండా అనేక రాష్ట్రాలు, అనేక సౌకర్యాలను అంగన్వాడీ ఉద్యోగులకు అందిస్తున్నారని, ఇక్కడ కూడా అదే విధంగా సౌకర్యాలు కల్పించాలని అంగన్వాడీ ఉద్యోగులు అడగటం తప్పు ఎలా అవుతుందో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షురాలు బొంపెల్లి రుక్మిణి, జిల్లా కోశాధికారి వి.లక్ష్మి, మండల లీడర్లు అరుణ, స్వరూప, కోమలత, విజయ, ఉపేంద్ర, ధనలక్ష్మీ, కవిత, ఆయాలు అనురాధ, విమల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ- 2023 లో మెరుగైన ర్యాంక్ కోసం అడుగులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

స్వచ్ఛతా హీ సేవ లో భాగంగా పట్టణ పరిధిలో తడి,పొడి చెత్త సేకరణపై పట్టణ ప్రజలకు, శ్రీచైతన్య స్కూల్ , మైనారిటీ స్కూల్ పిల్లలకు వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులు చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త అంటే ఏమిటి, వాటిని ఏ విధంగా, ఏ ఏ రంగు డబ్బాలలో వేరు చేసి ఇవ్వాలి అనేది వారికి వివరించారు. అలాగే వారికి తడి పొడి చెత్త వేరు చేసే బ్రోచర్స్ (పాంఫ్లేట్స్) ను ఇచ్చి అందులో సూచించిన విధంగా వేరు చేయాలనీ వారిని కోరారు. స్వచ్ఛ ఆటో సేకరించు చెత్తను పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. అనంతరం మానవ హారంలో భాగంగా స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇ. జోనా, వైస్ చైర్మన్ కోమండ్ల ఎలెందర్ రెడ్డి, మున్సీపాలిటి ఉద్యోగులు,రీసోర్స్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ ముక్తార్ పాషా వర్ధంతి సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-మట్టెవాడ

ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముక్తార్ పాషా మూడవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం వరంగల్ నగరంలోని రంగసాయిపేట క్రాస్ జంక్షన్ లో ప్రజా సంఘాల నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ ముక్తార్ పాషా గత మూడు సంవత్సరాల క్రితం కరోనా వ్యాధికి గురై , మరణించారని ఆయన సంస్మరణ సభ ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు రోడ్ లో ఏఎస్ఎం కాలేజ్ దగ్గర్లో ఉన్న అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని తెలిపారు. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి జాతీయ రాష్ట్ర నాయకులు హాజరై ప్రసంగిస్తారని ఈ సభను జయప్రదం చేయాలని వివిధ వర్గాల ప్రజలను వారు కోరారు. ఈపోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, ఐ ఎఫ్టియు నగర అధ్యక్షులు బన్న నర్సింగం, ఉపాధ్యక్షులు ఎం జయబాబు, ఇనుముల కృష్ణ, సాం బయ్య హరి బాబు, ఎండి అక్బర్, బండి చంద్రమౌళిలతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయండి: ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-వరంగల్



అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అధికారులను ఆదేశించారు.శనివారం కుడా కార్యాలయ సమావేశ మందిరం లో బల్ది యా కమిషనర్ రిజవ్వాన్ బాషా, కుడా చైర్మన్ సుందర్ రాజ్‌లతో కలసి వర్ధన్నపేట నియోజక వర్గ పరిధి లో వివిధ పథకాల కింద కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారుల తో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌లు మాట్లాడుతూ నియోజ కవర్గ పరిధిలో పట్టణ ప్రగతి, ముఖ్యమంత్రి హామీ నిధులు (సీ.ఎం.ఏ), స్మార్ట్ సిటీ పథకంలో భాగం గా కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, టెండర్ ప్రక్రియ పూర్తయిన పనులను వెంటనే చేపట్టాలన్నా రు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవాల రాధిక రెడ్డి, సిరంగి సునీల్ కుమార్ గుగులోతు దివ్య రాణి రాజు నాయక్, జక్కుల రజిత వెంకటేశ్వర్లు, ఈదురు అరుణ విక్టర్, మునిగాల సరోజన తదితరులు పాల్గొన్నారు.

జీవో 142 రద్దుకై టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మట్టెవాడ

టీఎన్జీవోస్ కేంద్ర సంఘం పిలుపుమేరకు వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి శ్రీనివాస్, రజనీకాంత్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ సమక్షంలో వైద్య ఆరోగ్యశాఖలో రేషనలైజేషన్ కొరకు జారీచేసిన జీవో నెంబర్ 142 ను వెంటనే రద్దు చేయాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ కి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం వినతిపత్రన్ని అందజేశారు. ఈసందర్భంగా టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో రేషనలైజేషన్ కొరకు జారీ చేయబడిన జీవో నంబర్ 142 పూర్తిగా ఆశాస్త్రీయంగా అసంబద్ధంగా చేయడం జరిగిందని ఉద్యోగ సంఘాలతో ఏమాత్రం చర్చించకుండా అధికారుల ఇష్టానుసారం జారీ చేసిన జీవో వలన ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, దీని ద్వారా ఉద్యోగులు తీవ్ర భయాందోళన చెందుతూ,మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. కావున ఈ 142 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యోగులు దశలవారీగా ఆందోళన చేపడుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో, కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, హన్మకొండ జిల్లా సహాధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, డిప్యూటీ డెమోలు అనిల్, రాజ్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శులు మధు, వంగ రవీందర్, మెడికల్ ఫోరమ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శరత్ బాబు, సిటీ యూనిట్ అధ్యక్షులు వెలిశాల రాజు, ఎంజీఎం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్,రవీందర్, నాగేశ్వరరావు, రమేష్, కిషన్, సంగెం యూనిట్ అధ్యక్షకార్యదర్శి కిరణ్, సతీష్, నెక్కొండ కార్యదర్శి అజార్, మెడికల్ ఫోరం ఉపాధ్యక్షులు రాధిక, జిల్లా బాధ్యులు నాగిరెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, రాజేష్, చిరంజీవి, కుమార్, పద్మ, మధు తదితరులు పాల్గొన్నారు.

మంజూరైన పంట నష్టం చెక్కులను రైతులకు తక్షణమే ఇవ్వాలి

రోడ్డెక్కిన అన్నదాతలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



గత సంవత్సరం అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం కింద ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయల చొప్పున మంజూరైన చెక్కులను ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన రైతులు రోడ్డెక్కారు. శనివారం మండల పరిధిలోనీ ముగ్దుం పురం నర్సంపేట - నెక్కొండ ప్రధాన రహదారిపై అన్నదాతలు ఆందోళనలు చేశారు. పంట నష్టపోయిన అసలైన రైతులకు చెక్కులు ఇవ్వకుండా, బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తల కేనా మాకెందుకు ఇవ్వరని ప్రశ్నించారు. మండలంలో మగ్దుంపురం , రాజ పల్లె, పాత ముగ్దుం పురం గ్రామాల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందలేదని, అడ్డగోలుగా గుంట భూములేని బీఆర్ఎస్ నాయకులకు చెక్కులు ఇస్తున్నారని, రైతులు చేపట్టిన ధర్నాకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ గౌడ్ పాల్గొని మాట్లాడారు.పంట నష్టపరిహారం మంజూరైన చెక్కులు మరియు మంజరి కానివారికి తక్షణమే ఈ ఎన్నికల కోడ్ లోపు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాటలే తప్ప చేతలు చేయాలని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.ముగ్దుంపురము శివారు, నర్సంపేట శివారు, పసునూరు శివారు, గురజాల శివారు,అక్కలచెడ శివారు,చెన్నారవుపేట శివారు, ఖానపురంశివారు-మాటువీరారం సాగులో ఉన్న 450 మంది అసలైన పంట నష్టపోయిన రైతులకు చెక్కులు రాలేదు అన్నారు. చిన్న, సన్న కారు రైతులు ఎంతో ఆవేదనతో ధర్నాలు చేస్తుంటే అధికార పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కొంతమంది రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. బెదిరింపులకు భయపడే సమస్య లేదని రైతుల కొరకు ఎంతవరకైనా పోరాడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోపి నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఇస్లావత్ నరాన్, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు అల్లి అశోక్, మాజీ వార్డు సభ్యులు గన్నోజు రవీంద్ర చారి, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు గుండె లింగస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ముకట్టయ్య, బైరగొని సత్యం, గన్నోజులింగాచారి, కోల రవికుమార్, నాంపల్లి సాంబయ్య, వేములపల్లి కుమారస్వామి, నాంపల్లి స్వామి, కొండపర్తి గంగాధర్, నాంపల్లి యాకయ్య నాంపల్లి సమ్మయ్య, నాంపల్లి అరుణ్ కుమార్, అంగోతు సక్రు, ఇస్లావత్ గన్య ఇస్లావత్ సూర్య అంగోతు ఉమాశంకర్, భీమ్లా కున్సోత్ జంపయ్య, బోడ రాజేందర్, ఇస్లావత్ బాలు, వేమునూరు సత్తయ్య, ఇస్లావత్ రమేష్, ఇస్లావత్ అశోక్, భూక్య తిరుపతి, చందవతు బద్రు నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం రైతులకు.. పరిహారం నాయకులకా..?



పంట నష్ట పరిహారంలో అవకతవకలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

యాసంగిలో వివిధ పంటలు వేసుకున్న రైతులకు అకాల వర్షాల ద్వారా పంట నష్టపోవడంతో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారులు పంట నష్టపోయిన రైతుల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల యొక్క వివరాలు సేకరించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం అందిస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇటీవల నష్టపరిహారాన్ని మంజూరు చేసి విడుదల చేసింది. వ్యవసాయ అధికారులు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేశారు. పంట నష్ట పరిహారంలో తీవ్ర అవకతవకలు జరిగినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పంట నష్టపరిహారం అసలైన రైతులకు కాకుండా భూమిలేని వారికి సర్పంచులు ఎంపీటీసీల కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ నాయకుల అనుచరులకు పంట నష్టపరిహారం చెక్కులు అందినట్లు గుర్తించారు. అసలైన రైతులకు నాలుగు ఎకరాలు ఐదు ఎకరాలు పంట నష్టం జరిగితే కేవలం ఎకరాకు మాత్రమే నష్టపరిహారం చెల్లించి అసలే భూమిలేని బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎకరాలలో పంట నష్టపరిహారం మండలంలో అందాయని తీవ్ర చర్చ జరుగుతుంది.

వ్యవసాయ అధికారి రాంనర్సయ్య కు వినతి పత్రం అందజేత

రైతు పంట నష్టం పరిహారంలో జరిగిన అవకతవకలపై మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి రాంనర్సయ్యకు కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు గుజ్జ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ కిసాన్ సెల్ అధ్యక్షులు గుజ్జ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం నీచమైన రాజకీయాలు చేస్తూ పంట నష్టపోయిన రైతులకు కాకుండా అసలు పంట వేయని రైతు సమన్వయ సమితి నాయకులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు పంట నష్టం పరిహారం చెక్కులను ఇవ్వడం జరిగిందని విమర్శించారు. వందల ఎకరాల్లో పంట నష్టం జరిగితే కేవలం పదుల ఎకరాలలో పరిహారం ఇవ్వడం జరిగిందని ఐదు ఎకరాలు పంట నష్టం జరిగితే ఐదు గంటలకు పరిహారం అందించారని ఆరోపించారు. నిజమైన పంట నష్టపోయిన రైతులకు కాకుండా సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసిలు ఎవరి పేరు చెప్పితే వారికి పంట నష్టం ఇవ్వడమేంటని ప్రశ్నించారు. సంక్షేమం పథకాలలో రాజకీయ జోక్యం చేస్తూ చివరికి రైతులకు అందే నష్టపరిహారం లో కూడా రాజకీయం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరాకు పదివేలు ఇస్తానని మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేసి మార్చిలో ఇవ్వాల్సిన పంట నష్టం చెక్కులను ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఇప్పుడు హడావిడితో నిజమైన అర్హులకు కాకుండా టిఆర్ఎస్ పార్టీ నాయకులకు నష్టపరిహారం చెక్కులు ఇవ్వడం జరిగింది అని అన్నారు. కొంతమంది రైతులకు ఐదు ఎకరాలకు నష్టం జరుగుతే కేవలం 10 గుంటలకు మాత్రమే పరిహారం అందించడం ఏంటని ప్రశ్నించారు. ఏదైతే క్షేత్రస్థాయిలో పంట నష్టం వివరాలను పరిశీలించి ప్రతి రైతుకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల సీనియర్ నాయకులు కొంగ సాంబమూర్తి, నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, మల్లెపాక సమ్మయ్య, రాములు, భాస్కర్, శ్రీను, రైతులు దుగ్యాల దుర్గారావు, కత్తి వెంకటేశ్వర్లు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష పరిశీలన

నవతెలంగాణ-నెక్కొండ

స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే పరీక్షలో భాగంగా మండలంలోని అప్పలరావుపేట ప్రాథమిక, జెడ్పి ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షను నెక్కొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వడ్డబోయిన రమణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో అప్పలావుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, శ్యామసుందర్, గోపాల్ రావు, శ్రీనివాసచారి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గణనాధునికి కుంకుమ పూజ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేట్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని సాయి గణేష్ నగర్ కాలనీలో శనివారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలు గణనాధునికి కుంకుమ పూజ నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, యూత్ సభ్యులు పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 21సంవత్సరాలుగా తమ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంధ్య, భార్గవి, రేణుక, లలిత, కావ్య, సరితా, లావణ్య, అరుణ, పూజారి కృష్ణమాచార్యులు, సాయి గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నాగారంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

మండలంలోని నాగారం గ్రామంలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న నేపథ్యంలో అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సుదర్శన్ ప్రారంభించారు ఈసందర్భంగా పల్లె దవఖాన వైద్యాధికారి డాక్టర్ సుధా ఆధ్వర్యంలో పరీక్షలు జరిపి మందులు పంపిచేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజు సిబ్బంది వినోద ప్రవళిక ఆశ కార్యకర్తలు అరుణ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ యాజమాన్య కోటా సీట్లకు మాప్ అఫ్ కౌన్సిలింగ్

నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్రంలోని ప్రైవేట్ వైద్య కళాశాలల్లో యాజమాన్య కోట ఎంబీబీఎస్ సీట్లకు ఈ నెల 23 , 24వ తేదీల్లో వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం మాప్ అప్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రెండవ విడత కౌన్సిలింగ్ తరవాత ఖాళీ అయిన సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. సీట్ల ఖాళీల వివరాలను వెబ్ సైట్లో పొందుపర్చారు. 23న సాయింత్రం 5 గంటల నుంచి 24వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవచ్చు. ఇప్పటికే యూనివర్శిటీ విడుదల చేసిన తుది మెరిట్ జాబితాలోని అర్హులైన అభ్యర్థులు ఈ విడత వెబ్ కౌన్సిలింగ్ కు అర్హులు. గత విడత కౌన్సిలింగ్ లో సీట్ అలాట్ అయి జాయిన్ కాకపోయినా, చేరి డిస్ కంటిన్యూ చేసినా అదే విధంగా అల్ ఇండియా కోటాలో ఇప్పటికే సీట్ పొందిన అభ్యర్థులు ఈకౌన్సిలింగ్‌కు అనర్హులు. ఇతర వివరాలకు www.knruhs.telangana.gov .in వెబ్ సైట్‌లో సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు సూచించాయి.

ఆర్టీసీ బస్సు టైర్ల కింద పడి మహిళా దుర్మరణం

బస్సును ఓవర్‌టేక్ చేసే క్రమంలో కింద పడడంతో దుర్ఘటన

నవతెలంగాణ-మట్టెవాడ



ఆర్టీసీ బస్సు చక్రాల కింద పడి మహిళ దుర్మరణం చెందిన సంఘటన శనివారం మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు బంధువులు అందించిన వివరాల ప్రకారం భూక్య బుజ్జి ఆమె భర్త లక్ష్మణ్ , బానోతు సుజాతలు ఒకే ద్విచక్ర వాహనంపై కూలి పని నిమిత్తం హనుమకొండ నుండి మామునూరు పై బయలుదేరారు. ఈ క్రమంలో సమీపంలో సిరిసిల్ల డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు ఖమ్మం వైపు వెళ్తుండగా దానిని ఓవర్టేక్ చేసే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడడంతో గూడూరు మండలం బ్రిక్రకుంట తండాకు చెందిన భూక్య బుజ్జి (35) ఆర్టీసీ బస్సు చక్రాల కింద పడడంతో ఆమె పై నుండి బస్సు వెళ్లింది. తలకు బలమైన గాయం అవడంతో పాటు మెదడు చెట్లు బయటపడడంతో అక్కడికి అక్కడే చనిపోయింది. లక్ష్మణ్ సుజాతలకు చేతులకు కాళ్లకు బలమైన గాయాలు తగలడంతో గమనించి 108 వాహనానికి సమాచారం అందించి వరంగల్ ఎంజీఎం కు చికిత్స కోసం తరలించారు చనిపోయిన భూక్య బుజ్జిని పోస్ట్ మార్టం నిమిత్తం ఎంజీఎం లోని శవ గారానికి తరలించారు. చనిపోయిన బుజ్జి తల్లి మా లోతు క్రాంతి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పోషకాహారం తీసుకోవడం ఆరోగ్యానికి పునాది



నవతెలంగాణ-సంగెం

మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో ఐసిడిఎస్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో పోషణ మాసము కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ కందగట్ల కళావతి, జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి హాజరైనారు.వారు మాట్లాడుతూ సరైన పోషకాహారం,ఆకుకూరలు,పళ్ళు, పాలు,గుడ్లు తీసుకోవడం వల్ల తల్లులు, పసిపిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు..అన్ని రకాల పోషకాహారాలు తీసుకోవడంతో పాటు పరిశుభ్రత కూడా పాటించాలని అన్నారు.పోషకాహారం తీసుకోవడం వల్ల రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ శ్రీదేవి అన్నారు.సరి అయిన పోషకాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి గ్రామ సర్పంచ్ రమ, ఎంపిటిసి రంగరాజు నరసింహస్వామి వివరించారు.అన్ని రకాల ఆహార పదార్థాలు ప్రతిరోజు తీసుకోవడం వల్ల ఎలాంటి జబ్బులకు గురికాకుండా ఉంటారని మెడికల్ ఆఫీసర్ పేర్కొన్నారు..పిల్లల యొక్క పోషణ పరిస్థితి,వారికి ఇవ్వవలసిన ఫుడ్ క్వాలిటీ, క్వాంటిటీ గురించి డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ కార్తిక్ తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో శ్రీమంతాలు,అన్నప్రాసన,అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమాదేవి,హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్,శారద, ఏఎన్ఎం సునంద,మారి స్వచ్ఛంద సంస్థ రమ,తీగరాజుపల్లి అంగన్వాడి టీచర్స్ స్వర్ణలత, మాధవి,కాపులకనపర్తి సెక్టార్ అంగన్వాడి టీచర్లు,గర్భిణీలు,బాలింతలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో శ్రీమంతాలు,అన్నప్రాసన,అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది..

గణపతి వర్తక సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

నవతెలంగాణ-మట్టెవాడ



అంగరంగ వైభవంగా జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా శనివారం దేశయిపేట 80 ఫీట్ రోడ్ లోని గణపతి వర్తక సంఘం ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండపంలో కొలువైన గణనాధునికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం వర్తక సంఘం సభ్యులు భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటామని దేవుడి సన్నిధిలో ప్రజలకు అన్న ప్రసాదాన్ని అందజేయడం తమకు ఎంతో ప్రశాంతతను ఇస్తుందని అన్నారు. వినాయకుని దయతో తమ వ్యాపారాలు దినదినం అభివద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలోగణపతి వర్తక సంఘం సభ్యులు ఇప్పకేల శ్రీనివాస్ ,ఎడ్ల రాజు, సామంతుల సతీష్, చుంచు రాజు, వెలుగొండ రవీందర్, తవటం గోపి, రామగిరి మోహన్, నరేష్, మహేందర్, తిరుమల రమేష్ పాల్గొన్నారు.

మార్కండేయ కాలనీలో మహాఅన్నదానం

నవతెలంగాణ-వరంగల్



నగరంలోని 12 వ డివిజన్ మార్కండేయ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం మేకల ప్రశాంత్ సహ కారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 12 వ డివిజన్ కార్పోరేటర్ కావటి కవితా రాజు యాదవ్ , 22 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ హజరై అన్నదాన కార్య క్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కండేయ కాలనీ అధ్యక్షుడు బూర రమేష్, కాశెట్టి సంజీవ్, 12 డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కాశేట్టి వేణు, రుద్ర వీర భద్రయ్య, చిలుక శ్రీధర్, ఎం. అనిల్, బి.అనిల్, కొక్కుల శంకర్, మామిడి సారయ్య అన్వేష్, బూర అరుణ్, సయ్యద్ కరీం, బండి శ్రీను, రాచర్ల రమేష్, స్వరూప, ముంద్రతి రమ, బూర ఉమా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యలో సమాజ భాగస్వామ్యం పెరగాలి

నవతెలంగాణ- నెక్కొండ

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణలో సమాజ భాగస్వామ్యం మరింత పెరగాలని అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యాసంస్థలకు ఆదేశాల మేరకు పేరేంట్, టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చేసే పనుల్లో ప్రోత్సహించాలని వారితో గౌరవప్రదంగా సంభాషించాలని ఇంటిదగ్గర చిన్న చిన్న పనులు చేయడంలో సహాయపడుతూ వారితో కలిసి భోజనం చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాజిటివ్ పేరేంటి ఇంటి వద్ద విద్యార్థుల అభ్యసనకు అనువైన వాతావరణాన్ని కల్పించడంలో తమ వంతు పాత్రను నిర్వర్తించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, శ్యాంసుందర్, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలో శిధిలావస్థలో ఉన్న ఇంటి గోడ కూలి ముగ్గురు మృతి చెందారని, ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని సిపిఐ మండల నాయకులు మారపల్లి క్రాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ శాయంపేట మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉన్న అతిపెద్ద మండలానికి 108 వాహనం లేకపోవడంతో సరైన సమయంలో చికిత్స అందక మరణిస్తున్నట్లు తెలిపారు. గోడ కూలిన సంఘటనలో జోగమ్మకు నడుము, కాలు విరగగా అంబులెన్స్ కోసం గంట 15 నిమిషాలు వేచి చూడడంతో సరైన సమయంలో చికిత్స అందక మరణించినట్లు తెలిపారు. 108 అంబులెన్స్ కోసం పలుమార్లు పాలకులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి స్పందించి 108 అంబులెన్స్ కేటాయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు అరికిళ్ల దేవయ్య, బి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్, ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల పవన్ కళ్యాణ్, రాజ్ కుమార్, రాజు, కిరణ్ పాల్గొన్నారు.

శంకర్‌లుక్‌కు ఘనస్వాగతం పలికిన పాస్టర్స్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



క్రిస్టియన్ మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ శంకర్ లుక్ కమిషన్ మెంబర్ దశరథ సింగ్ తొ కలసి కరుణాపూర్ జ్యోతి మందిరాన్ని సందర్శించారు. హనుమకొండ లో గల సిబిసి చర్చికి రాగా పాస్టర్స్ పుష్పగుచ్ఛము తొ ఘన స్వాగతం పలికారు అనంతరం పాస్టర్ తో కలిసి సెంట నరీ బాప్టిస్ట్ చర్చ్ పరిసర ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ భూములు అన్యాక్రాంతులకు గురవుతుండగా ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రెవ మంద కుమార్ రాష్ట్ర కార్యదర్శి రెవ యం అబ్రహం వరంగల్ పాస్టర్స్ ఫెలోషిప్. అధ్యక్షులు రెవ ఎన్ ప్రేమ్ కుమార్ చీఫ్ అడ్వైజర్ రెవ బి ఏలియా చైర్మన్ కే జేమ్స్ పోలేపాక ఇమ్మానుయేలు రెవ యం జోసఫ్ ప్రభాకర్ బ్రదర్ జనార్ధన్.పాస్టర్. ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం హేయమైన చర్య

చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-భీమదేవరపల్లి

అంగన్‌వాడీసెంటర్ల తాళాలు పగలగొట్టడం హేయమైన చర్య అని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు జిల్లా ప్రాజెక్ట్ నాయ కురాలు నాంపల్లి శోభారాణి కర్ర్యాజ జమున పెనాల శోభ అన్నారు మండల కేంద్రం భీమదేవరపల్లి లో నిరసన తెలుపుతూ శనివారం మాట్లాడారు మండలంలోని ముల్కనూర్ రెండవ సెంటర్ ఏడవ సెంటర్ అధికారులు తాళాలు పగలగొట్టడం హేయమైన చర్య అన్నారు అధికారులు తాళాలు పగులగొట్టడం వల్ల వద్ధాప్యంలో ఉన్న టీచర్లు ఆయాలు మానసిక ఆవేదనకు గురవుతున్నారని అన్నారు అధికారులు తాళాలు పగలగొట్టడం మానుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయి బాబుకు ఫిర్యాదు చేశారు సమ్మెలో భాగంగా 13వ రోజు కొత్తకొండ వీరభద్ర స్వామికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో టీచర్లు ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యూనివర్సిటీ లను గజదొంగల్ల దోచుకుతింటున్న కేసీఆర్, పల్లా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు 18 రోజులుగా దీక్షలు చేస్తుంటే వి.సి రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాసరావులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పి.హెచ్. డి కేటగిరి-2 అడ్మిషన్ లలో పారదర్శకత లేదు, ఇంటర్వ్యూ కి 30 మార్కులు కేటాయించారు అంటే అవినీతి, అక్రమాలకు తెరలేపినట్లు వి.సి,రిజిస్ట్రార్ లు ముఖ్యమంత్రి కేసీఆర్ కు తాబేదార్లుగా వ్యవరిస్తున్నారని రిటైర్డ్ కలెక్టర్ ఆకునూరు మురళి, సోషల్ డెమొక్రటిక్ ఫోరమ్ నాయకులు పథ్వి రాజ్ యాదవ్‌లు అన్నారు. శనివారం 18వ రోజు విద్యార్థులు అధ్యక్షులకు సంఘీభావం ప్రకటించి మద్దతుగా మాట్లాడారు. ఈకార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ అసిస్టెంట్ ప్రొఫెసర్ రావుల కష్ణ,ప్రో. పద్మజ,కే.యూ రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ యాదగిరి చారి తదితరులుదీక్షలో పోలీసుల చేతిలో గాయపడిన బాధితులు మాచర్ల రాంబాబు, అరగంటి నాగరాజు,మట్టెడ కుమార్, అంబాల కిరణ్, ప్రశాంత్ గౌడ్ కేయూ జాక్ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి జాక్ నాయకులు మందా వీరస్వామి,మేడ రంజిత్,గుగులోతు రాజు నాయక్, బొట్ల మనోహర్ బందీగా రాకేష్, ఎం.డి పాషా, మచ్చ పవన్ కళ్యాణ్, మధుగౌడ్,గుండేటి సుమన్, టి రమేష్,జగన్, అభిరామ్ రమేష్, కాశినాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-ఐనవోలు

ప్రాథమిక పాఠశాల ఉడతగూడెంను జిల్లా క్వాలిటీ కోఆర్డి నేటర్ ఏఎంవో శ్రీనివాస్ రెడ్డి, ఐనవోలు కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ఎ.వెంక టేశ్వర్లు సందర్శించి తగిన సల హాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. పాఠశాలలో శనివారం నిర్వహిస్తున్న స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే మాదిరి పరీక్షను, తొలిమెట్టు నిర్వ హణను, మధ్యాహ్న భోజనము, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి విద్యార్థులను, ఉపాధ్యా యులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు ప్రతి కంఠం ఉమాదేవి, ఎస్ఎంసి చైర్మన్ తాటికాయల శ్రీను, వార్డు మెంబర్ తాటికాయల ఆనందం, అంగన్వాడి టీచర్ కొండేటి ప్రణీత ,ఆయా బరిగెల రాధిక, తల్లిదండ్రులు ఇల్లందుల రాజు,మిద్దెపాక తారమ్మ, మిద్దెపాక పోశయ్య, కంజర్ల శ్రావణి,ఆకుల పెల్లి రవి, అంబాల వంశీ, మొలుగూరి రాకేష్, బరిగెల తరుణ్, తాటికాయల అనిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ ల పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని తహరాపూర్ గ్రామా నికి చెందిన యువకులకు జీఎంఆ ర్ఎం ట్రస్ట్ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ లను అం దించినట్లు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ తెలిపారు. జీఎం ఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరు నెలల ముందు ఉచిత డ్రైవింగ్ శిక్షణ అందించి, లర్నింగ్ లైసెన్స్ పొంది శనివారం ఆర్టీవో కార్యాలయంలో లైసెన్సులు పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యువకులందరూ జీఎంఆర్ఎం ట్రస్ట్ కు ప్రత్యేక కృత జ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు బడుగు అశోక్, దొమ్మాటి నరేష్, మామునూరు సాయి, కొమ్ముల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించాలి

నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని ఎంజెపి గర్ల్స్ హైస్కూల్ నందు, స్మైల్ ఫౌండేషన్ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో, విద్యార్థులలో, దాగి ఉన్న నైపుణ్యాలను బయటికి తీసే ప్రయత్నంలో, వినూత్న విద్యా కార్యక్రమాన్ని, స్మైల్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ గర్మీ కాపూర్, తో కలిసి ఆర్సిఎం మనోహర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని విద్యార్థులకు గత ఆరు నెలల నుండి నీటి, ఎనర్జీ, ప్లాస్టిక్ వేస్టేజ్ లపై, జీవితంలో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలపై, సుమారు 5153 మంది విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించి, వారిలో దాగివున్న నైపుణ్యాలను బయటికి తీసే ప్రయత్నంలో,విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను కమలాపూర్ ఎం జె పి గర్ల్స్ హై స్కూల్ నందు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఉమ్మడి జిల్లాలోని 17 పాఠశాలల నుంచి 130 ఐడియాస్ ని విద్యార్థులు ప్రదర్శించారు. ఇట్టి ప్రదర్శనలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రతి సంవత్సరం 5000 మందిని శాస్త్రవేత్తలను తయారు చేయుట లక్ష్యంగా ఎంచుకొని ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్టు ఆర్ సి ఓ మనోహర్ రెడ్డి, తెలిపారు. భారతదేశంలోని 25 రాష్ట్రాల్లోని 2,000 మారుమూల గ్రామాలు మరియు పట్టణ మురికివాడలలో విద్య,ఆరోగ్య సంరక్షణ , జీవనోపాధి మరియు మహిళా సాధికారతపై 400 కంటే ఎక్కువ ప్రాజెక్టులను కలిగి ఉన్న షెల్ యొక్క గ్లోబల్ ఫ్లాగ్‌షిప్ సోషల్ ఇన్వెస్ట్‌మెంట్ స్టెమ్ విద్యా కార్యక్రమం,ఇది స్థానిక, ప్రపంచ సవాళ్లను అర్థం చేసుకోవడం, నావిగేట్ చేయడం, పరిష్కరించడం ద్వారా పాఠశాల పిల్లలను, శాస్త్రవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రులు, సంఘాలు కూడా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నప్పుడు చురుకుగా, పాల్గొంటాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేయూ రిజిస్టార్ ను మర్యాదపూర్వంగా కలిసిన విద్యార్థులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ శ్రీనివాస రావును విద్యార్థి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి రిప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది. బీసీఐ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఫీజును విద్యార్థుల నుండి వసూలు చేయవద్దని దీని ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక భారం పడుతుందని ఇకనుండి ఈ ఫీజులు వసూలు చేయవద్దని మనవి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రభు చరణ్, బైరు ప్రసాద్ గౌడ్ ఎస్ ఎస్ యు ఐ కార్యదర్శి, జి . కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరుతున్నారు: ఎమ్మెల్యే చల్లా

వైయస్సార్ సిపి, బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను చూసి వైఎస్ఆర్సిపి, బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి నాయకులు వచ్చి టిఆర్ఎస్ లో చేరుతున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు నివాస కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. అదే విధంగా పరకాల పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులను స్థానిక టిఆర్ఎస్ నాయ కులు మండల దళిత బంధు కోఆర్డినేటర్ సోద రామకష్ణ ఆధ్వర్యంలో పార్టీలో చేరడంతో వారికి సైతం పార్టీ కండువాగాప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో



ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా: ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి



నవతెలంగాణ-కమలాపూర్

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కమలాపూర్ పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపూర్ మండలాన్ని అన్ని రంగాలలో అభివద్ధి పరుస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మత్స్యశాఖ బిడ్డల సంక్షేమం కోసం మండల వ్యాప్తంగా 18 లక్షల వ్యయంతో చేప పిల్లల పంపిణీ చేస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కులవృత్తులను పెంపొందించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో శాసనసభ్యునిగా ఈటెల రాజేందర్ కు ఏడుసార్లు అవకాశం ఇచ్చిన మండల ప్రజలు ఒక్కసారి శాసనసభ్యునిగా నాకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. తాను శాసన సభ్యునిగా ఎన్నికైన తర్వాత ఉప్పల్ శనిగారాన్ని మండలాలుగా ప్రకటించి కమలాపూర్ మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతిరెడ్డి, జెడ్పిటిసి కళ్యాణి లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ మౌటం కళ్యాణి అశోక్, ఎంపీటీసీలు వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, ఇంద్రసేన రెడ్డి ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

జీ ఓ142ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి: టీఎన్‌జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్

నవతెలంగాణ-సుబేదారి

వైద్య మరియు ఆరోగ్యశాఖలోని హేతుబద్ధీకరణ జీ ఓ 142 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆకుల రాజేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు వైద్య మరియు ఆరోగ్య శాఖకు సంబంధించిన 142 హేతుబద్ధీకరణ జీవోను వెంటనే రద్దు చేయాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ యాకూబ్ పాష కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపించవలసిందిగా వారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ ,వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న సిబ్బందిని హేతుబద్ధీకరణ చేయుట కొరకు ప్రభుత్వం విడుదల చేసిన జీ ఓ 142 ఉద్యోగులకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నదని పేర్కొన్నారు. ఇప్పటికే తీవ్రమైన పని ఒత్తిడితో పని చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని అశాస్త్రీయమైన పద్ధతిలో,ఉద్యోగ సంఘాలతో ఎలాంటి చర్చలు జరపకుండా హేతుబద్ధీకరణ చేయడం వల్ల ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు.కావున ఉద్యోగులను ఆందోళనకు గురి చేస్తున్న 142 జీ ఓ ను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మామిల్ల రాజేందర్ ,ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ల నాయకత్వంలో 142 జీవో రద్దు విషయాన్ని ప్రభుత్వం దష్టికి



తీసుకువెళ్లి అట్టి జీవో రద్దుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరి వేణుగోపాల్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్ ,కత్తి రమేష్, వెంకటేశ్వర్లు, మోయిజ్ లతో పాటు జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు సదానందం,రియాజ్, భగవాన్ రెడ్డి, మాధవ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ ,దుర్గారావు, ప్రసాద్ , వెంకటస్వామి,శ్రీనివాస్ తదితరులు పాల్గొని 142 జీవోను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నిరుపేదలకు దళిత బంధు పథకం అందని ద్రాక్షయేనా..?



ఎమ్మెల్యే చల్లా కి కుల వివక్ష పోరాట సమితి వినతిపత్రం

నవతెలంగాణ-ఆత్మకూర్/ఎన్‌జీవోస్‌కాలనీ

నిరుపేదలందరికీ దళిత బంధు పథకం రాబోయే ఎన్నికలలోపే అందించాలి లేకుంటే దళితుల ఆగ్రహానికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి గురికాక తప్పదని కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి సంపత్ అన్నారు.శనివారం హన్మకొండ లోని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను కలిసి అందరికీ దళిత బంధు ఇవ్వకుండా కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులకే ఇస్తున్నారని వెంటనే పరకాల నియోజకవర్గం లోని దళితులందరికీ దళిత బంధు పథకం ఇంటింటికి అందజేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి సంపత్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి గ్రామాలలో ఎలాంటి ఉపాధి లేని ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద దళిత కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం బిఆర్ఎస్ నాయకులకే ఆర్థికంగా బలపడిన వారికి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.

ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు

దళిత బంధు పథకంలో పార్టీలకు అతీతంగా నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించుకుంటే ఎమ్మెల్యే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సంపత్ అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కి పది సంవత్సరాలు అవుతున్న దళిత బంధు, దళితులకు మూడెకరాల భూమి,డబుల్ బెడ్రూమ్ ఇండ్లు,ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వంటివి అందించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. దళిత బంధు పార్టీలకతీతంగా నిరుపేదలకు ఇవ్వకుంటే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, నాయకులను గ్రామాలలో తిరగకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఆత్మకూరు మండల కార్యదర్శి అర్షం రాంకి, జిల్లా కమిటీ సభ్యులు కుక్కమూడి రవీందర్, కంచర్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థ రాజకీయాలను ఓడించాలి

జాగో తెలంగాణ సమావేశంలో ఆకునూరి మురళి, ఐఏఎస్

నవతెలంగాణ- హన్మకొండ

అవినీతి,ఆర్థిక దోపిడీ, విద్వేష, విభజన పేదల వ్యతిరేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థ రాజకీయాలను ఓడించాలని ఆకునూరి మురళి ఐఏఎస్ పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో జాగో తెలంగాణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆకునూరి మురళి మాట్లాడుతూ దేశం పెను ప్రమాదంలో ఉన్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విభజన రాజకీయాలు కులాల మతాల వారీగా విడదీసి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పేదరికం, నిరుద్యోగం, ప్రభుత్వ ఆఫీసులో లంచగొండితనంలో దేశం ముందంజలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేక వాగ్దానాలు చేసి ప్రజల్ని మోసం చేసిందని నల్లధనం వెనక్కి తెప్పిస్తామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి దేశంలోని ప్రయ ప్రజలను నీట్ట నిలువునా మోసం చేసిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా కుటుంబ పాలనతో పేద ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఈ రెండు పార్టీలను ఓడించే విధంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ పని చేయాలని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి మేలుకొలుపు చేసేటట్లు పనిచేయాలని పిలుపునిచ్చారు. ే ప్రో ,కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ దేశంలో తెలంగాణలో



చదువులు లాస్ట్ తాగడంలో ఫస్ట్ అనే విధంగా గల్లి గల్లికి చందు సందుకు ఒక బెల్ట్ షాపును ఏర్పాటు చేసి యువకులను తాగడానికి బానిసలు చేస్తున్నారని అన్నారు.ప్రొఫెసర్ పద్మజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ ఓట్లను డబ్బుకు అమ్ముకోవద్దని నిజాయితీగల నాయకుల్ని ఎన్నుకోవాలని కోరారు .ఈ సమావేశానికి ప్రొఫెసర్ యాదగిరి చార్యులు అధ్యక్షత వహించగా డాక్టర్ పథ్వీరాజ్, ప్రో ,లక్ష్మీనారాయణ, స్కైలాబ్ బాబు ,ప్రొ, రమ నైనాల గోవర్ధన్, ప్రజాసంఘాల బాధ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

పందుల గుడిసె కూలగొట్టిన సర్పంచ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూర్

జాతీయ రహదారి పక్కన అసైన్డ్ భూమిలో పందులను పెంపకం చేస్తున్న గుడిసెను కూల్చి వేసిన సర్పంచ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు సీఐ రవిరాజ్ తెలిపారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో సర్వే నెంబర్ 97 అసైన్డ్ ల్యాండ్ లో దుగ్యాల రమేష్ పందులను పెంచుకుంటున్నారు.గ్రామస్తులకు ఇబ్బంది కలుగుతుందని సర్పంచ్ పర్వతగిరి రాజు పందుల గుడిసెను కూల్చివేయడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు సర్పంచ్ పై నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

ఘనంగా కామ్రేడ్ ప్రకాశ్ రెడ్డి వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-పరకాల

ఘనంగా ప్రజాజీవి, కామ్రేడ్ కటంకూరి ప్రకాష్ రెడ్డి 62వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఐ నాయకులు కామ్రేడ్ బాలాజీ వేణుగోపాల ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కటం గురి ప్రకాష్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దోపిడి లేని సమాజ నిర్మాణం కోసం పోరాటం చేసిన గొప్ప మహానుభావులను వారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రజాసేవ ధ్యాసగా నిరంతరం కషి చేసే వ్యక్తులు ఎప్పుడు ప్రజల హదయాల్లోనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ నాయకులు దొమ్మాటి సాంబయ్య, ఉపేందర్, నిర్మలమ్మ ,లచ్చమ్మ, హుస్సేన్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సు కోసమే పందుల గుడిసెను తొలగించాం

దుగ్యాల రమేష్ పై సీఐ కి ఫిర్యాదు చేసిన ఆత్మకూరు సర్పంచ్



నవతెలంగాణ-ఆత్మకూర్

జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ స్థలంలో పందులు పెంచుతున్న దుగ్యాల రమేష్ కు తొలగించాలని నోటీసులు ఇచ్చిన పట్టించుకోకపోవడంతో గ్రామపంచాయతీ జీవో ప్రకారము తొలగించారు.శనివారం ఆత్మకూరు మండలం కేంద్రంలోని జాతీయ రహదారి పెద్దమ్మ దేవాలయం,రైతు వేదిక సమీపంలో ఉన్న పందుల గుడిసె లో పందుల పెంపకం జరుగుతుందని సర్వేనెంబర్ 97 ప్రభుత్వ భూమిలో పెంచడం వల్ల దుర్వాసనలతో ప్రజలు,రైతు వేదికకు వచ్చే రైతులు,పాఠశాలకు పోయే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ పర్వతగిరి రాజు,కార్యదర్శి మేడ యాదగిరి తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ అయ్యుండి కూడా ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవాలని ఎన్నిసార్లు చెప్పిన కూడా వినలేదని మూడు సంవత్సరాల నుండి పలుమార్లు నోటీసులు దుగ్యాల రమేష్ కు ఇవ్వడంతో వెంటనే పందులను తీసివేస్తానని 2022 హామీ ఇచ్చి నేటి వరకు తీయకపోవడంతో ప్రజా శ్రేయస్సు కోసం జెసిబి తో పందుల గుడిసెను తొలగించామని సర్పంచ్ రాజు తెలిపారు.సర్పంచ్ గా ప్రభుత్వ భూమి రక్షించడంతో పాటు ప్రజలు ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా చూడవలసిన బాధ్యత నాపై ఉందన్నారు. పందులు గ్రామంలో కలియ తిరుగుతూ మహిళలను బెదిరించడమే కాకుండా ఇండ్లలోకి చొరబడుతున్నాయని ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చి పంచాయతీ కార్యదర్శి,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి చెప్పిన కూడా పట్టించుకోకపోవడంతో గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం పందుల గుడిసెను తొలగించామని అన్నారు.దుగ్యాల రమేష్,అతని భార్య సుజాత సర్పంచ్ అయినా నన్ను నాతో పాటు గ్రామపంచాయతీ సిబ్బందిని నానా బూతులతొ దూషించారని అన్నారు.ఈ విషయంపై దుగ్యాల రమేష్ దంపతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆత్మకూర్ సర్పంచ్,కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-కేయూక్యాంపస్

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులర్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ వీణ డిమాండ్ చేశారు శనివారం వారం నాడు కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ అనేక సంవత్సరం నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ లిడాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి వివిధ విశ్వవిద్యాలయలో పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గత 141 రోజుల నుంచి వివిధ రకాలుగా ఆందోళన పోరాటాలు చేస్తున్న కానీ ప్రభుత్వం దిగిరాకపోవటం మూలంగా గత్యంతరం లేని పరిస్థితులలో ఈ టెంట్ వేసి నిరసనలు తెలియజేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డాదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. ఈదీక్షలో దయాకర్, శివ ప్రసాద్, తూర్పాటి వెంకటేష్‌లి కూర్చున్నారు ఈ కార్యక్రమంలో ఆర్ధి ప్రసాద్, , శశిధర్, డాక్టర్ అనిల్ కుమార్, , డాక్టర్ విజయ్ కుమార్, లక్ష్మీ, స్వప్న,మధుకర్ రావు అమరేందర్, కుమార్, సునీత, సుజాత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సంగీత్ కుమార్, రేఖ, మంజుల, సంతోష్, కల్పన, చందూలాల్, రుమేనా, వందన సిరి, డాక్టర్ చంద్రశేఖర్, చీకటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఎసిపి

నవతెలంగాణ-ఆత్మకూరు



నవరాత్రులు పూర్తయిన తర్వాత వినాయకుని నిమజ్జనం కొరకు కటాక్షపూర్ పెద్ద చెరువును అధికారులు పరిశీలించారు. శనివారం సాయంత్రం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలోని జాతీయ రహదారిని ఆను కొని ఉన్న పెద్ద చెరువును పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సిఐ రవిరాజు,తహసిల్దార్ సురేష్ కుమార్,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి లు పరిశీలించారు. ఏసీపీ కిషోర్ కుమార్ మాట్లాడుతూ చెరువు చాలా లోతుగా గుంతలు గా ఉన్నందువలన ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు వివరించారు.ఆత్మకూర్ మండలం శాయంపేట,నల్లబెల్లి,దుగ్గొండి,మల్లంపల్లి చుట్టూ గ్రామాల నుంచి వినాయకులను తీసుకువచ్చి ఇక్కడనే నిమజ్జనం చేస్తారని జాతీయ రహదారిపై వాహనదారులకు ఇబ్బంది కలగకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటామని ఏసిపి కిషోర్ కుమార్ తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు పోలీస్ ,రెవెన్యూ బందోబస్తు నిర్వహిస్తామని అన్నారు.నేటి వరకు కటాక్షపూర్ మత్తడి పోస్తుండడంతో వాహనదారు ఇక్కడ ఆగి పెద్ద చెరువును తిలకిస్తూ సెల్ఫీ ఫోటోలు దిగుతున్నారు.చెరువులోకి దిగ వద్దంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తహసిల్దార్ సూచించారు. వీరి వెంట ఆర్ఐ రవీందర్, రెవెన్యూపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా కార్మికులపై జరుగుతున్న వేధింపులను అరికట్టాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



హనుమకొండ లోని రాంనగర్ సుందరయ్య భవన్లో శనివారం యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ లో శ్రామిక మహిళ జిల్లా సదస్సు భూక్య సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసినారు ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సిఐటియు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఎస్ రజిత హాజరయ్యారు. సభలో వారు మాట్లాడుతూ అసంగటిత మహిళా కార్మికులపై తోటి పురుష కార్మికులు, యజమానులు డబల్ మీనింగ్ మాటలతో వేధింపులు చేస్తూ మహిళలని అనేక విధాలుగా హింసకు గురి చేస్తున్నారన్నారు ఉదాహరణకు భవన నిర్మాణ రంగంలో, వివిధప్రైవేట్ వ్యాపార సంస్థలలో, పెట్రోల్ బంకుల్లో అదేవిధంగా సంఘటిత ప్రభుత్వ రంగాలలో మహిళ కార్మికుల పై పురుష కార్మికులు అనేక విధాలుగా వేధింపులకు గురి చేస్తున్నారు అని అన్నారు ఈ సదస్సు లో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య , యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కడియం గెలుపు కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామనందు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్ల ఉపేందర్ రెడ్డి కోయ్యడ రాంచందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్‌ఘణపూర్ అభ్యర్థి కడియం శ్రీహరి అధిక మెజార్టీతో గెలుపొందాలని గ్రామంలోని గణపతి మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మండపాలకు గాను అన్నదానం నిర్వహించుటకు ఐదు వేల రూపాయల చొప్పున అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సమన్వయ అధ్యక్షుడు జున్నుతుల సుధీర్ రెడ్డి, అంబాల యాదగిరి, కోయ్యడ లింగం, గాడిపెల్లి ప్రభాకర్, నూనెముతలా హేమేందర్, అంబాల క్రాంతి కుమార్, అంబాల మహేష్, ఆకుల మధు, దొమ్మాట సాయి, దొమ్మాట శివ, పెరబోయిన శ్రీకాంత్, గొరిగే శ్రీకాంత్, అంబాల అఖిల్, బత్తిని సాగర్, గొరిగే వినయ్, గానగణ ఉమేష్, సుధాగోని రాహుల్, కొయ్యడా సాగర్, ఆకుల బాల ఆదిత్య, గాడిపెల్లి రవి, శివ, మహేష్, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలనే బీఆర్ఎస్‌లో చేర్పించుకుంటున్నారు : చిలువేరు బాలరాజు

నవతెలంగాణ-పాలకుర్తి

అధినాయకుని మెప్పు పొందేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలనే బీఆర్ఎస్‌లో చేర్పించుకుంటూ కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిలువేరు బాలరాజు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరారని దిగజారుడు ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఇంతవరకు తొర్రూరులో ఏ కాంగ్రెస్ కార్యకర్త బీఆర్ఎస్‌లో చేరలేదని, తొర్రూరులో కాంగ్రెస్ పటిష్టంగా ఉందని జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు పులి భాస్కర్, కడుదూరి ప్రభాకర్, కోశాధికారి సంగి రవి, మండల నాయకులు చిలువేరు సంపత్, గోనె సోమయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణకు ముందు తల్లడిల్లిన తండాలు

ప్రతీ తండాను గ్రామ పంచాయతీగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-దేవరుప్పుల



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు తల్లడిల్లిన తండాలు స్వ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మహర్దశ వచ్చిందని, ఒక్కో తండాకు రూ.కోటితో ప్రతీ తండాకు నూతన గ్రామ పంచాయతీ భవనం ఏర్పాటు చేసినట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలో శనివారం తండా బాట కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. పార్టీ జెండాలు ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ నూతన భవనాలకు శంకుస్థాపన, అలాగే సీసీ రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, చేస్తూ మంత్రి మండలంలో సాయంత్రం వరకు తండా బాట నిర్వహించారు. ఈసందర్భంగా దుబ్బతండా, లకావత్ తూర్పుతండా, దేవునిగుట్టతండా, పొట్టిగుట్టతండా, లక్ష్మణ్ తండా, సిత్య తండా, పడమటి తండా, లకావత్ తండాలలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో వేర్వేరుగా జరిగిన సభలలో మంత్రి దయాకర్ రావు మాట్లాడారు. 3,146 తండాలు, గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చారు. గ్రామాలకు దీటుగా గిరిజన తండాల అభివృద్ధి పరచిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది. ఒక్కో తండాకు రూ.కోటితో అభివృద్ధి జరిగింది. ఇంకా కోట్లాది రూపాయల సంక్షేమ పథకాలు అందుతున్నాయి. నిజానికి కాంగ్రెస్ వల్లే తండాలకు కష్టాలు వచ్చాయి. ముందు చూపు లేని కాంగ్రెస్ పాలన ప్రజలకు శాపంగా మారిందన్నారు. అందుకే కాంగ్రెస్‌కు ప్రజలు చరమ గీతం పాడారు. ఇంకా కాంగ్రెస్ వచ్చేది లేదు ఇచ్చేది లేదు. తండాలకు వచ్చే ఆ పార్టీ నాయకులను తరిమికొట్టండి అంటూ...మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఎస్టిలలో వర్గీకరణ చిచ్చుకు కుట్ర పన్నుతున్న కాంగ్రెస్‌ను తిప్పి కొట్టండి. తండాలకు వచ్చే ఆ పార్టీ నాయకులను తరిమికొట్టండి.అంటూ తమ పరిపాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఇవ్వని హామీలు, తెలంగాణలో కాంగ్రెస్ ఇస్తున్నది. అక్కడ లేనిది ఇక్కడ ఇస్తామంటే నమ్మాలా? ఆ పార్టీని నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే!.మన కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌కు, నాకు అండగా నిలవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపు నిచ్చారు. మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో బతుకమ్మలతో ఎదురేగి, కుంకుమ తిలకం దిద్ది, ఎడ్లబండి పై ఊరేగిస్తూ, బైక్ ర్యాలీ నిర్వహిస్తూ, మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ తండా బాట, అభివృద్ధి కార్యక్రమాల్లో అడిషనల్ కలెక్టర్ సుహాసిని, ఆయా తండాల ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



గుంతలయమంగా ప్రధాన రహదారి

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి నుండి జనగామ వరకు గల ప్రధాన రహదారిపై పలుచోట్ల గుంతలు ఏర్పడి ఏళ్లు గడిచినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. కుందారం ప్రాంతంలోని కాశీంకుంట చెరువు వెనుక, కిష్టగూడెం చిటూరు మధ్య అత్యంత ప్రమాదకరంగా రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ బాధ్యత పరిమితి కాలం ఉన్నను పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. కోలుకొండ నుండి తొర్రూరు వరకు రోడ్డు విస్తరణ చేసేటప్పుడు ఉన్న నిబంధన ప్రకారం రోడ్డుపై ఉన్న బీటీనీ తొలగించి మరల కంకర వేసి బీటీ వేయవలసి ఉండగా... బిటి తొలగించకుండా రోడ్డుకు రెండు వైపులా విస్తరణకు సరిపడినంత వరకు తవ్వి కంకర వేసి గతంలో ఉన్న బిటి పైనే మరలా బీటీ వేసి రోడ్డు విస్తరణ చేశారు. దీని ద్వారా ఇట్టి ప్రాంతంలో బీటీ కొట్టుకపోయి అధ్వానంగా రోడ్డు తయారైంది. అటు గుంతల రోడ్డుపై ప్రయాణికులు రాత్రిపూట ప్రయాణం చేస్తున్నప్పుడు అనేకసార్లు వాహనాలు ప్రమాదానికి గురైన సందర్భాలు ఉన్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం వాహనదారుల నుంచి రోడ్ టాక్స్ వసూలు చేసినప్పుడు వాహనాలకు నాణ్యతతో కూడిన దారిని ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని వాహనదారులు మండిపడుతున్నారు.

కాంట్రాక్టర్‌తో మరమ్మతులు చేయించాలి : ఏడునూరి మదర్, ప్రజా సంఘాల నాయకులు



రోడ్డు నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ ద్వారా రోడ్డుపై ఏర్పడిన గుంతలను ఇతరత్ర మరమతులన్నీ ప్రభుతం పూర్తి చేయించాలి. రోడ్డు మెయింటెనెన్స్ చేపట్టకపోతే కాంట్రాక్టర్ పై అధికారులు చర్య తీసుకోవాలి. ప్రజల నుండి ప్రభుత్వం పన్నులు వసూలు చేస్తున్నప్పుడు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి.

అధికారులు చర్యలు తీసుకోవాలి : చెరిపెల్లి అశోక్ సామాజిక వేత్త



పాలకుర్తి నుండి జనగామ వరకు గల రోడ్డు అనేక చోట్ల గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా తయారైంది. అధికారులు వెంటనే తగు చర్యలు చేపట్టి మరమ్మతులు చేయించాలి. రాత్రిపూట అనేకచోట్ల వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి.

ప్రమాదకరంగా కోలుకొండ బ్రిడ్జి

పాలకుర్తి నుండి జనగామ రహదారిపై ఉన్న కోలుకొండ బ్రిడ్జి ప్రమాదకరంగా తయారైంది. రెండు పిల్లర్ల మధ్య బ్రిడ్జిపై వేసిన పట్టాలు లేచిపోయినాయి.మరికొన్ని విరిగిపోయి ఉండడంతో రాత్రిపూట వాహనదారులు ప్రమాదానికి గురి అవుతున్నారు. తక్షణమే బ్రిడ్జిపై తగిన మరమత్తు చేపట్టాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

కాంగ్రెస్ నేత డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ

నవతెలంగాణ-జఫర్‌గడ్



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ అని కాంగ్రెస్ నేత డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి (వైద్య విభాగం) డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ మండల కేంద్రంలోని పేద, రైతు, చిరు వ్యాపారుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలయ్యే సంక్షేమ పథకాలను, సోనియమ్మ ప్రకటించిన 6 గ్యారెంటీలను వివరించారు. ఈకార్యక్రమంలో మండల గ్రామ ఉపసర్పంచ్ యాదగిరి, సీనియర్ నాయకులు డాక్టర్ సోమనరాయన,మంగలంపల్లి అంజయ్య, ముప్పారం గ్రామ సీనియర్ నాయకులు కొరిమి సతీష్, సోమదేవరపల్లి యూత్ నాయకులు చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

కురుమల సంక్షేమానికి కృషి

చౌరస్తాలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి



కురుమల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీ ఇచ్చారు. శనివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నోముల సతీష్, కర్రె రవీందర్‌లు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మొట్టమొదటి అమరుడు దొడ్డి కొమరయ్య కాస్య విగ్రహాన్ని పాలకుర్తిలో ఏర్పాటు చేయాలని, దొడ్డి కొమురయ్య పేరున కురుమలకు భవనాన్ని నిర్మించాలని మంత్రి ఎర్రబెల్లి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. స్పందించిన మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి చౌరస్తాలో దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. దొడ్డి కొమరయ్య పేరున్న భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని సేకరించి హద్దులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో సర్పంచులు నకిర్త యాకయ్య, మల్యాల సరిత పరుశరాములు, ఒగ్గు కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు సానిక మల్లేష్, నాయకులు మంగ సోమయ్య, కొలుపుల సుధాకర్, జోగు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని గుముల బండ తండా గ్రామ పంచాయతీలో మాజీ ఎంపిటిసి సీనియర్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన గుగులోత్ సీతారాం నాయక్‌తో పాటు 15 కుటుంబాలకు చెందిన యువకులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి ఆధర్యంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సురేష్ నాయక మాట్లాడుతూ హరిజన గిరిజన బతుకుల్లో వెలుగులు నింపింది కాంగ్రెస్ పార్టీ అని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని యువత అంతా చైతన్యమై పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మహేందర్, బీసీ నాయకులు ఆకవరం సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన లక్ష్మణ్ తండా సర్పంచ్

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని లక్ష్మణ్ తండా గ్రామ సర్పంచ్ భూక్య వీరన్న పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి నివాసంలో శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బుక్య సజ్జన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు వార్డు మెంబర్ సుందర్ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, భూక్య మల్లేష్ నాయక్, యూత్ నాయకుడు భూక్య అనిల్ నాయక్ వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ధరవత్ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంగోత్ రాజు, మాజీ వార్డు సభ్యులు అంగోత్ రమేష్, యాకన్న, అశోక్, నవీన్, సుధాకర్, శ్రీను, దేవేందర్, రవీందర్, రాందాస్ తండా బాట కార్యక్రమంలో శనివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



జీపీ కార్మికులను ప్రభుత్వం మోసం చేస్తుంది

అక్టోబర్ 2 నుంచి సమ్మె బాట

నవతెలంగాణ-జనగామ



జీపీ కార్మికుల సమస్య పరిష్కారం కోసం అక్టోబర్ రెండవ తేదీ నుండి సమ్మె బాట పట్టనున్నట్లు జీపీ కార్మికుల సంఘం జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో అక్టోబర్ రెండవ తేదీ నుండి సమ్మెలోకి వెళ్తున్నామని తెలియజేస్తూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జనగామ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, డిపిఓ కార్యాలయం ఏవో వసంతకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లా డుతూరాష్ట్ర ప్రభుత్వం, మంత్రి దయాకర్ రావు జీపి కార్మికులను మోసంచేశారని విమర్శించారు. 34 రోజుల సమ్మె విరమించితే రెండు రోజులలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి 43 రోజులు గడిచిన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అందు కోసంతాత్కాలికంగా వాయిదా వేసిన సమ్మెను అక్టోబర్ రెండో తేదీ నుంచి కొనసాగిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు 51 వేల మంది 34 రోజులపాటు సమ్మె అత్యంత జయప్రదంగా జేఏసీ నేతృత్వంలో నిర్వహించడం జరిగిందన్నారు.రాష్ట్ర శాసనసభలో, శాసనమండలిలో అధికార ప్రతిపక్ష శాసనసభ్యులు శాసన మండలి సభ్యులు గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. చలో పాలకుర్తి గ్రామపంచాయతీ జేఏసీ నేతృత్వంలో నిర్వహించగా వందలాది మంది పోలీసులను దింపారన్నారు.రెండు రోజులపాటు జేఏసీ నేతలను కార్మికులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని మండిపడ్డారు. అయినప్పటికీ గ్రామ పంచాయతీ జేఏసీ నేతలు ప్రభుత్వం చర్చల సందర్భంగా ఇచ్చిన హామీమేరకు తాత్కాలికంగా సమ్మె వాయిదా వేసి ప్రభుత్వానికి గడువు ఇవ్వడం జరిగిందన్నారు. హామీ నిలబెట్టుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత మంత్రి దయాకర్ రావు మాట తప్పారని ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అక్టోబర్ 2 నుండి సమ్మెను మరింత ఉధృతం చేసేందుకు జీపీ కార్మికులు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ పగిడిపల్లి మల్లేష్, బసవ రామచంద్రం, నారోజు రామచంద్రం, టి.యాకుబ్ కృష్ణ, సిద్దన్న, రాములు, వై. యాకూబ్, రమేష్ జేఏసీ నేతలు పాల్గొన్నారు.

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి శభాన, అహల్య

నవతెలంగాణ-జనగామ



చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండి షబానాలు డిమాండ్ చేశారు. ఐద్వా జనగామ జిల్లా కమిటీ సమావేశం శనివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలోవారు మాట్లాడారు.చట్టసభల్లో మహిళా రిజర్వేషన్‌బిల్లు తీసుకురావాలని ఐద్వా మూడు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తుందన్నారు. 2014 ఎన్నికల ముందు బిజెపి మేము అధికారంలోకి వస్తే మహిళా రిజర్వేషన్ బిల్లును తెస్తామని ఎన్నికల వాగ్దానం చేసిందన్నారు. కానీ మహిళల పట్ల చిత్తశుద్ధిలేని బిజెపి 9 సంవత్సరాలలో మహిళా బిల్లుని ప్రవేశపెట్టలేదని, ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మహిళల అసంతృప్తిని నుండి దృష్టి మరల్చడానికి మహిళా ఓటర్లకి గాళం వేయడం కోసం హడావుడిగా పార్లమెంట్ ముగింపు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఇచ్చినట్టే ఇచ్చి అందని ద్రాక్ష లాగా తక్షణమే అమలు చేయకుండా బిల్లు ప్రవేశ పెడుతూ జనగణన నియోజకవర్గ పునర్విభజన తర్వాతే బిల్లు అమల్లోకి వస్తుందని చెప్పడంలోనే మహిళల పట్ల కపట ప్రేమ కనిపిస్తుందన్నారు. పార్లమెంటులో మెజార్టీ సభ్యులు ఉన్నారని బిజెపి ఏ నిబంధనలు లేకుండా అన్ని బిల్లులు పాస్ చేసుకున్న బిజెపి మహిళా బిల్లుకు వచ్చేసరికి ఇంతకాలం జాప్యం చేసి హడావిడిగా అమల్లోకి రాని బిల్లు తెచ్చిందన్నారు. ఇప్పటికైనా మహిళా బిల్లు పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమలు చేయాలన్నారు. లేనిచో నీ కపట ప్రేమకు మహిళలు మోసపోరని ఏ ఎన్నికల కోసమైతే మహిళా బిల్లును తెచ్చారో అర్థం చేసుకుని ఎన్నికల్లో బిజెపి పార్టీని గద్దె దించడం కాయం అని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, సహాయ కార్యదర్శి మోకు భవాని, ఉపాధ్యక్షురాలు కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీలత, డి.రాములమ్మ, ఎండి గౌసియా, చంద్రకళ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలోని బొత్తలపర్రె గ్రామంలోని అంగరప్పకుంట ప్రాంతంలో 62 కోట్ల నిధులతో సాగునీటి సిస్టర్న్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ బొత్తలపర్రె గ్రామ ఎతైన ప్రదేశంలో సిస్టర్న్ నిర్మాణంతో చెరువులకు నీటిని నింపే డిజైన్ చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా మండలంలోని అబ్దుల్ నాగారం కొండాయ చెరువు, నర్సాపూర్ ఎట్టె చెరువు, కోడి చెరువు, తరిగొప్పుల సోమాద్రి కుంట, గొల్లకుంట, నల్లకుంట, సోలిపురం ఊర చెరువు, పోతారం గార్లకుంట, ఈదులకుంట, అంకుషాపూర్ కల్లె కుంట, బయ్యన్న చెరువు, ఊర చెరువు, బొంత గట్టు నాగారం బండాయి గుట్ట తదితర చెరువులకు నీటిని నింపి రైతులకు లబ్ధి చేకూరే విధంగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. మల్లన్నగండి నుండి కాలువ వచ్చు మార్గ మధ్యన వంపు ప్రాంతాల్లో చెక్ డ్యాములు ఏర్పాటు చేయడం జరుగుతుందని దీని ద్వారా బావులు, బోర్లలో భూగర్భ జలం పెరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి నిధులు ఇచ్చి శ్రీకారం చుట్టి రైతు రాబోయే యాసంగి పంట వేసే సమయానికి అంది వచ్చే విధంగా పనులు చూసుకోవాలని అనడంతోనే సిస్టర్న్ నిర్మాణ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, సహకరించిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, దయాకర్ రావులకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పింగిలి జగన్ మోహన్ రెడ్డి, తరిగొప్పుల ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్ గౌడ్, నర్మెట్ట ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, బొత్తలపర్రె గ్రామ సర్పంచ్ భూక్య కమల రవి, ఇరుమల్ల బాలమణి, తిరుపతి, మం డల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భూక్య జంలాల్ నాయక్, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి, పార్టీ మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి బ్రహ్మోత్సవాల్లో విద్యార్థినిల పేరణీ నృత్యం

నవతెలంగాణ-లింగాలఘనపురం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 21,22 తేదీలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో శ్రీ చంద్రకళ నాట్యం అకాడమీ మాస్టర్ ప్రకాష్, సంతోష్ నేతృత్వంలో లింగాలఘనపురం మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు వంగ దీక్షిత, కాసోజు. దీపిక, ఎడ్ల పూజిత, ఎడ్ల జాన్సీ మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బస్వాగాని సిద్ధిక్ష పేరణీ నాట్యంలో తమ నైపుణ్యం ప్రదర్శించారు.

అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిసిపి సీతారంలతో కలిసి ఆయన ఎన్నికల నిర్వహణకు తీసుకోవల్సిన చర్యలపూ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల కోసం జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టుల ఏర్పాటు, సిసి కెమరాల కవరేజ్ ఏర్పాటు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పోలీస్ సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మానవ వనరులను, వాహనాలను, మెటీరియల్‌ను, ఇతర సౌకర్యాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫామ్ 6, 7లను క్లియర్ చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు పోలీస్ సిబ్బంది, పోలీంగ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు చెందిన ఆర్.ఒ.లు రామ్మూర్తి, మురళీకృష్ణ, ఎసిపిలు దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, వర్ధన్నపేట ఎసిపి రఘుచంద్ర, ఎన్నికల నోడల్ అధికారులు వినోద్‌కుమార్, ఇస్మాయిఅల్, రావు, రంగాచారి, శ్రీనివాస రావు, అనిల్ కుమార్, డాక్టర్ మనోహర్, నాగులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు దివ్యాంగుల పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన బొంకూరి ఐలయ్య ఇటీవలే మృతి చెందడంతో శనివారం దివ్యాంగుల సంఘం నాయకులు మృతుడి కుటుంబ సభ్యులు ఉప్పలయ్యను పరామర్శించారు. ఈసందర్భంగా దివ్యాంగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వడిగం అంజనేయులు మాట్లాడుతూ దివ్యాంగులతో పాటు దివ్యంగుల కుటుంబాల్లో ఎవరు మృతి చెందిన ఆర్థిక సహాయాన్ని అందించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రావుల సత్యనారాయణ, విహెచ్పిఎస్ జనగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్రు నగేష్ దయన్న దివ్యాంగుల సేవా సమితి పాలకుర్తి నియోజక వర్గం అధ్యక్షులు షీలా అంజయ్య, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య దిండిగాల వెంకన్న, కున్సోతు రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్లో కొనుగోళ్ళను ప్రారంభించాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందు నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్‌లో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో గల ఐలమ్మ వ్యవసాయ మార్కెట్‌ను తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్నతో కలిసి రైతు సంఘం ప్రతినిధి బృందం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను మధ్య దళారీలు దోచుకుంటున్నారని తెలిపారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన వ్యవసాయ మార్కెట్‌ను పాలకులు రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా నిరుపయోగంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతులు పండించిన పత్తి, ధాన్యంతో పాటు ఇతర పంటలను పాలకుర్తి వ్యవసాయ మార్కెట్లో కొనుగోళ్లకు అవకాశాలున్నప్పటికీ పాలకులు, అధికారులు చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతులు పంటలను విక్రయించుకునేందుకు మార్కెట్లో కొనుగోలను ప్రారంభించాలన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించి రైతులు పండించిన పంటలను ఐలమ్మ మార్కెట్లో విక్రయించుకునేందుకు దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్య దళారీలు చిల్లర కంటాలతో రైతులను దోపిడీ చేస్తున్నారని, చిల్లర కంటాల వ్యాపారస్తులపై చర్యలు తీసుకొని చిల్లర కంటాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు శంకరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయాలి

అడిషనల్ డైరెక్టర్ విజయలక్ష్మి

నవతెలంగాణ-జనగామ



విద్యార్థుల్లోని నిగూఢమైన ప్రతిభను గుర్తించి వెలికి తీయాలని విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకులు అడిషనల్ డైరెక్టర్‌విజయలక్ష్మి అన్నారు. శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయ సమావేశాలు జనగామ జిల్లాలో గల అన్ని పాఠశాలల్లో నిర్వహించారు. సమావేశాల రాష్ట్ర పరిశీలకురాలు, అడిషనల్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాముతో కలిసి పాఠశాలలను సందర్శించారు. అందులో భాగంగా ఎంపియుపిఎస్ యశ్వంతపూర్ పాఠశాలలో జరిగిన పిటిఎం సమావేశాన్ని ప్రారంభం నుండి చివరి వరకు నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల బాలసభలో విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు, ఏడవ తరగతి చదువుతున్నటువంటి విక్కీ అనే విద్యార్థి పాడే పాటకు అనుగుణంగా తబలాను వాయించడం చూసి అడిషనల్ డైరెక్టం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు సమావేశాలలో తమ పిల్లలకు విద్యలో ఎదురయ్యేటువంటి ఎలాంటి సమస్యలను సభలో చర్చించాలని సూచించారు. ఇంటి వద్ద విద్యార్థులు చదువుకునే సమయంలో తల్లితండ్రులు తప్పక సమయం కేటాయించాలని తెలిపారు.

జిల్లా విద్యాశాఖ అధికారికె.రాము మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క భాగస్వామ్యంలో పాఠశాల విద్యాప్రగతి బాగా ఉందని అన్నారు. ప్రతినెల జరిగే పిటిఎం సమావేశాల్లో తీసుకున్నటువంటి నిర్ణయాల అమలును కూడా చర్చించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఎంవో నరసింహారావు, డిఈసిబి సహాయ కార్యదర్శి మెరుగు రామరాజు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | సెప్టెంబర్ 24, 2023 | www.navatelangana.com

వేస్ట్ టూ వండర్‌లో భాగస్వాములు కావాలి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

వేస్ట్ టూ వండర్‌లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి పిలుపు నిచ్చారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డితో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనికిరాని వస్తువులతో నూతన ఆవిష్కరణలు తయారు చేసి ఈనెల 27వ తేదీలోగా మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఎంపికైన వారికి ఈనెల 30న ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. వివరాల కోసం 8186824749 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, వార్డ్ కౌన్సిలర్లు గుగులోత్ శంకర్, నాయకులు దొంగరి శంకర్, కర్నె నాగరాజు, బిజ్జాల అనిల్, ధారావతు జై సింగ్, తూర్పాటి రవి, పేర్ల జంపా తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ విజయవంతం చేయండి : ఆదివాసీ సంక్షేమ పరిషత్

నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 27న జరిగే బైక్ ర్యాలీలో ఆదివాసీ నిరుద్యోగులు ఆదివాసీ యువకులు ఆదివాసి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ధనసరి రాజేష్ పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి వర్స ప్రకాష్ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 5వ షెడ్యూల్డ్ భూభాగంలో ఆదివాసీల అభివృద్ధి, మనుగడ కోసం, తెలంగాణ ప్రభుత్వం ప్రకటిస్తున్న ఉద్యోగ నియమకాలలో 100% రిజర్వేషన్‌తో చేపట్టాలని, జీవో ఎంఎస్ 3ని చట్టం చేయాలని ఆయన కోరారు. అక్రమంగా ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు విరుద్ధంగా నివసిస్తున్న వలస గిరిజనేతరులు కుట్ర పూర్వకంగా ఏజెన్సీ చట్టాలు అమలు జరగకుండా అడ్డుకుంటూ ఆదివాసుల నిరాధారమైన జీవోలను కుట్ర పూరితంగా కోర్టుల ద్వారా అడ్డుకోవడం దురదష్టకరమన్నారు. జిల్లాలోని కొత్తగూడ మండలం కొత్తగూడ నుండి గుంజెడు, గూడూరు, మహబూబాబాద్ మండలాల మీదుగా బయ్యారం, గార్ల కొత్తపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు తాటి సుధాకర్, జిల్లా కార్యదర్శి పునేం జనార్దన్, మంకిడీ సురేష్, దారం నరేష్ పాల్గొన్నారు.

అంగన్వాడీల ఉసురు పోసుకుంటున్న ప్రభుత్వం

అంగన్వాడీల పై అసత్య ప్రచారాలు చేస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్
సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీలపై మంత్రి సత్యవతి రాథోడ్ అసత్య ప్రచారం చేస్తుందని ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందని సీపీఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి విమర్శించారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో అంగన్వాడీల చేస్తున్న నిరవధిక సమ్మెకు శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి సంఘీభావం తెలుపుతూ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీల పట్ల తెలంగాణ ప్రభుత్వం వివక్ష చూ పెడుతుందని, కరోనా కష్టకాలంలో అంగన్వాడీల పాత్ర మరువలేనీదన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చూస్తుందని, ఎన్ని అవరోధాలు ఎదురైనా సమ్మె కొనసాగిస్తామన్నారు. లక్షలాదిమంది అంగన్వాడీలు మీదికి వస్తే ఈ ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డట్టు చూస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే



అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, నేతలు శ్రావణ్, కుంట ఉపేందర్, కుమ్మరికుంట్ల నాగన్న, వెలుగు శ్రావణ్, అంగన్వాడీ నేతలు బిందు, ఎల్లారీశ్వరి, చిర్ర లక్ష్మీనరసమ్మ, భానోతు లలిత, కీసర, సౌమ్య, వరలక్ష్మి పాల్గొన్నారు

గార్ల : అంగనవాడి సెంటర్లలో అధికారులు తాళాలు పగులు కొట్టి సరుకులు పంపిణీ చేసి సమ్మెను విచ్ఛిన్నం చేసి మా పొట్ట కొట్ట వద్దని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, అంగనవాడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నీలాదేవిలు ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) అధ్వర్యంలో స్దానిక నెహ్రూ సెంటర్‌లో చేపడుతున్న నిరవధిక సమ్మె శనివారం 13వరోజుకు చేరుకుంది. సమ్మెలో అంగనవాడీ వర్కర్స్, సిబ్బంది ఉండగా స్దానిక మసీదు సెంటర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో సంబంధిత అధికారులు తాళాలు పగుల కొట్టి అంగన్‌వాడీ సరుకులను గ్రామ పంచాయతీ ట్రాక్టరు ద్వారా తరలించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకుని సెంటర్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్నామని ముందస్తు సమ్మె నోటీస్ అందించినప్పటికీ అధికారులు సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.సమ్మె పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేసేంత వరకు అంగన్‌వాడీ కేంద్రాలలో తాళాలు పగుల కొట్టి బలవంతంగా సరుకుల సరఫరాను అధికారులు నిలిపి వేసి సమ్మెకు సహకరించాలని లేని యెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు టి.పద్మ వి.సుజాత, శ్రీ లక్ష్మి, క్రిష్ణ కుమారి పాల్గొన్నారు.

పెద్దవంగర : అంగన్వాడీలపై కేసీఆర్ ప్రభుత్వం మొండి వైఖరి వీడనాడాలని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పసుల స్వరూప అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మంజుల, ఝాన్సీతో కలిసి ఆమె మాట్లాడారు. 13 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు కనీస వేతనం రూ.26 వేలు, ఆరోగ్యబీమా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రేణుక, అంబిక, మమత, యాదమ్మ, యాకలక్ష్మీ, ఎల్లమ్మ, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

జిల్లా అదనపు న్యాయమూర్తి తిరుపతి

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా అదనపు కోర్టు న్యాయమూర్తి తిరుపతి అన్నారు. శనివారం మహబూబాబాద్ వికాస్ డిగ్రీ కళాశాలలో సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మహబూబాబాద్ జిల్లా అదనపు న్యాయమూర్తి.తిరుపతి మాట్లాడుతూ చట్టంలోని పొక్సో చట్టం, 144, 375, 420, 456 వివిధా రకాలైన చట్టాలపై విద్యార్థులకు వివరించారు. తప్పులు చేయకుండా నేర చరితలకు పాల్పడకుండా మీ అధ్యాపకులు తల్లి దండ్రుల సలహాల మేరకు మంచి ఉన్నత చదువులు చదివి పెద్ద ఉద్యోగాలు చేసి సమాజంలో ఆదర్శవంతులు కావాలన్నారు. మహబూబాబాద్ జిల్లా కోర్ట్ సీనియర్ న్యాయవాది దాసరి నాగేశ్వరరావు, న్యాయవాది మోహన్, కళాశాలల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి నేరచరితలకు తావు లేకుండా అవగాహన చేసుకుని మంచి ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడి సమాజానికి మీ ప్రాంత ప్రజలకు తల్లిదండ్రులకు మీ కళాశాలకు అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ కోర్టు అధికారులు, కళాశాల అధ్యాపకులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.వీరయ్య, అధ్యాపకులు వీరన్న, సిహెచ్ వెంకటేశం, ఎల్.కిషన్, పి.శ్రీనివాస్, ఆసియా నస్రీన్, రాడం సారంగం అధ్యాపక బృందం పాల్గొన్నారు.



మహిళా బిల్లును యథాతదంగా తీసుకు రావడం తీవ్ర అభ్యంతరకరం

పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పద్మ

నవతెలంగాణ-బయ్యారం

చట్ట సభలలో మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు 27 ఏళ్ల తర్వాత, ఇంత పోరాటం అనంతరం ఓబీసీ, మైనారిటీ సవరణ లేకుండానే యథాతథంగా చట్టంగా తీసుకు రావడం తీవ్ర అభ్యంతరకరమని ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఊకె పద్మ అన్నారు. శనివారం మండలంలోని గ్రామ పిఓడబ్ల్యు ముఖ్యులతో జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. ఇన్నేళ్ళు ప్రధానంగా బిల్లుకి అడ్డు పెట్టిన అంశాలను దానికి కావాల్సిన కుల జన గణనను పక్కకు పెట్టి, పితస్వామ్య, కుల దురహంకారంతో 27 ఏళ్లుగా తొక్కిపెట్టిన మహిళా బిల్లుకి మోక్షం కలిగించినట్లుగా చెప్పుకోవడం వెనుక ఉన్న కపట, అవకాశవాద రాజకీయాలను అర్థం చేసుకొని తిప్పికొట్టాలని ఆమె అన్నారు. బిల్లులో (ఇప్పటికే అమలవుతున్న ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు తప్ప) బహుజన, మైనారిటీ కులాల్లోని మహిళల ప్రాతినిధ్యం లేదని, సబ్బండ వర్ణాల, మైనారిటీ వర్గాల మహిళల ప్రాతినిధ్యం లేకుండా ఉన్నట్లయితే, ఆధిపత్య కులాల, సంపన్న వర్గాల మహిళలు తప్ప శ్రామిక వర్గాల మహిళలు, సామాజిక అణచివేతకు గురవుతున్న మహిళలు చట్ట సభలకు ఎన్నిక కాలేరని ఆమె అన్నారు. ఇప్పటికే, వారసత్వ కులతత్వ, ఆధిపత్య రాజకీయాలకు మాత్రమే మహిళలను పరిమితం చేస్తున్న రాజకీయ, ఆర్థిక పరిస్థితుల్లో స్వతంత్రంగా మహిళలు ఆయా వర్గాలకు, మహిళా లోకానికి ప్రతినిధులుగా చట్టసభల్లో అడుగుపెట్టలేరన్నారు. ఆయా రంగాలలోని మహిళా సమస్యలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కనే హింస, వివక్ష, సామాజిక అణచివేత తదితర అంశాలు చర్చించడానికి, తగిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి అమలు చేయడానికి అన్ని వర్గాల మహిళలకు చట్టసభల్లో సమ భాగస్వామ్యం కల్పించాలని, అన్ని రంగాల్లో సమ భాగస్వామ్యం మహిళల హక్కుగా గుర్తించాలని, అది మాత్రమే నిజమైన ప్రజా స్వామ్యమని, రాజ్యాంగ స్ఫూర్తి అవుతుందని ఆమె అన్నారు. ఈ సమావేశంలో మహిళా సంఘం నేతలు వంగ దుర్గమ్మ, రామగిరి కుమారి, రచ్చ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ముక్తార్ పాషా వర్ధంతి సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

పెంకు కార్మికుల, హమాలీ, భవన నిర్మాణ తదితర అసంఘటిత కార్మికుల హక్కుల కోసం, సింగరేణి కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన కార్మిక యోధుడు ముక్తార్ పాషా అని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాదంశెట్టి నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని కొత్తపేటలో కార్మిక అడ్డాలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పాషా 3వ వర్ధంతి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పాష చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ దేశంలోని అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఆయన సుదీర్ఘ పోరాటం చేశాడని ఆ క్రమంలోనే ఐఎఫ్‌టియు అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడన్నారు. ఆయన నిర్వహించిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే పెంకు, ఇటుక బట్టీల కార్మికులు మెరుగైన సౌకర్యాలు సాధించుకోగలిగారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులు హరిస్తున్న ఈ కాలంలో పాషా లేక పోవడం పూడ్చుకోలేని నష్టమన్నారు. కార్మికులు తమ హక్కుల రక్షణ కోసం బలమైన ఐక్య ఉద్యమాలు నిర్మించాల్సిన సమయంలో పాషా మరణం కార్మికోద్యమాలకు తీరని లోటన్నారు. ఐఎఫ్టియు పిలుపు మేరకు ఈ నెల 24 నుండి 30 వరకు పాషా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్ల రామన్న, రమేష్, ప్రభుదాస్, వంగూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ గ్రామీణ వైద్యుడు నాదెండ్ల కిషోర్ మృతి

నవతెలంగాణ-గార్ల

తెలుగు నాడు కమ్యూనిటీ పారామెడిసిన్ అసోసియేషన్ (టిఎన్ పిఎసిపి) ఉమ్మడి రాష్ట్రాల వ్యవస్థాపక అధ్యక్షుడు నాదెండ్ల కిషోర్(65) గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు. కిషోర్ మరణవార్త తెలుసుకున్న గ్రామీణ వైద్యుల అసోసియేషన్ నాయకులు శనివారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలోని తన నివాసంలో కిషోర్ మృత దేహం పై ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆర్ఎంపి యూనియన్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. నివాళులు అర్పించిన వారిలో ఖమ్మం జిల్లా ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాస్ రావు, పట్టణ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి షేక్ ఆలీ, జిల్లా ట్రెజరర్ షేక్ రబ్బానీ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన టిఎన్ సిపిఏ బాధ్యులు యం రవిచంద్ర, రసూల్, పి.వెంకటరావు, జావీద్, ఎ.శేషగిరిరావు, పి. రాజశేఖర్, బి.కోటేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఆర్ఎంపిడబ్ల్యూఏ నాయకులు షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

25న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

వైద్య ఆరోగ్య శాఖలోని జీవో 142 రద్దు చేయాలని వైద్య ఆరోగ్య శాఖలోని డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్స్ అసోసియేషన్స్ ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరక 25 సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు జీవో 142 రద్దు పోరాట కమిటీ మహబూబాబాద్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఏం.కృష్ణార్జున రావు, వడ్డెబోయిన శ్రీనివాస్, పి.నాగబ్రహ్మాచారి, ఆర్.విజయకుమార్, బి.బాలాజీ, రవీందరావు, ఎల్.బాలాజీ, వి.రామకృష్ణ, ఏ. పురుషోత్తం, కెవి రాజు, మహేందర్ రెడ్డి, డి.గీత, సక్కుబాయి, మంగమ్మ, డి.భిక్షపతి, రాధాకుమారి, లింగారెడ్డి ప్రకటనలో తెలిపారు.

ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేరుపుల వెంకన్న పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ప్రజా కళాకారులు ప్రముఖ పాత్ర నిర్వహించాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న కళాకారులకు పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథ భవన్‌లో ప్రజా నాట్య మండలి జిల్లా కమిటీ సమావేశం జంగం ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి మతోన్మాద శక్తులు రాష్ట్రంలో అవకాశవాద టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు అనేక హామీలను ఇచ్చి అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజల్లో ప్రజా కళాకారులు చైతన్యం తీసు కువచ్చే తమ ఆటపాటల రూపంలో ప్రజలకు అర్థమయ్యేలా కళారూపాలు ప్రదర్శించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నిర్మాణ బాధ్యులు సుర్ణపు సోమయ్య, ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ నక్క సైదులు, నూనె శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, మన్యం మల్లేష్, ఎస్డి పర్వీన్, వెంపటి మహేందర్, కడారి విజయ, మచ్చ వెంకన్న, అచ్చ నాగేష్, ఎస్కే జాకీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-గార్ల

మండలంలోని ముల్కనూరు పంచాయతీ దుబ్బగూడెం గ్రామానికి చెందిన తోటకూరి బాలకష్ణ-లలిత దంపతుల కుమార్తె 9 నెలల చిన్నారి ప్రణీద డెంగ్యూ జ్వరంతో హైదరాబాదు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా శనివారం వారి స్వగృహానికి వెళ్లి చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యలను పరామర్శించి మనోధైర్యం అందించారు. అనంతరం మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన బయ్యారం మండలం పిఎసిఎస్ డైరెక్టర్ జూలకంటి సీతా రామారెడ్డి సతీమణి శ్రీదేవి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా పరామర్శించి మనోధైర్యం అందించారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపిపి మూడ్ శివాజీ చౌహన్, మండల కార్యదర్శి లింగాల ఉమేష్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, నాయకులు బి.మురళి, ముల్కనూరు ఉప సర్పంచ్ సలీం, మండల నాయకులు వెనిగళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ కులాల సంక్షేమం కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యుడు కిషోర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డ్‌కు చెందిన పోలేపల్లి రమేష్ ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకానికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం అర్హుడుగా గుర్తించి బిసి బంధు పథకాన్ని లక్ష రూపాయల చెక్కును విడుదల చేయగా శనివారం రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు రామసహాయ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి రమేష్‌కి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ సబ్బండ కులాల సంక్షేమం కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని పేర్కొంటూ చేతి వృత్తుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టి బీసీలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా మధ్యతరగతి బీసీ కుటుంబాలు కొంతవరకు ఆర్థికపరమైన ఇబ్బందుల నుండి ఉపశమనం పొందటానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేర్పుల ఆమని ఐలయ్య, ఉప సర్పంచ్ రామలింగం, మాజీ ఉప సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్ రెడ్డి, రెడ్యా, కిషన్, సోమేశ్, రవి చందు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల అవగాహన సదస్సు

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ షేర్ ఎన్జీవో మండల కమ్యూనిటీ మొబిలైజర్ చిత్తారి సోమన్న ఆధ్వర్యంలో శనివారం బాలల హక్కుల అవగాహన సదస్సు నిర్వహించాగా సఖి లీగల్ అడ్వకేట్ ఉష పాల్గొని మాట్లాడారు. చైల్డ్ ట్రాఫికింగ్, చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ సెక్సువల్ వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కుల మీద అవగాహన కల్పించారు.అనంతరం దాశరధి ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేర్ ఎన్జీవో కౌన్సిలర్ శ్రీలత, ప్రధానోపాధ్యాయులు రెహమాన్, కమ్యూనిటీ మొబిలైజర్ బిందు, రమేష్, భాస్కర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుదారుల ఎదురుచూపు

పట్టించుకోని ప్రజాప్రతినిధులు
బీఆర్ఎస్ నాయకులేదే హవా

నవతెలంగాణ-నర్సింహులపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా గత నెలలో ఇల్లులేని వారికి ఇంటి స్థలం ఉంటే 3 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి అందిస్తామని, దరఖాస్తు చేసుకోండని ప్రకటన చేయటంతో మండలంలోని 22 గ్రామపంచాయతీల నుండి చాలా మందిపేదలు గత నెలలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్నారు. మండలంలోని 22 గ్రామపంచాయతీ పరిధిలోని సుమారు 3068 అప్లికేషన్లు వచ్చాయి. ఆన్లైన్లో 2200 గుర్తించారు. ఇంకా 800 మంది ఆన్లైన్లో చేయలేదు. తహసీల్దార్, ఎంపీడీవోకు మండల ప్రజలుదరఖాస్తులను అందజేశారు. గృహలక్ష్మి అందాలంటే దరఖాస్తుదారులకు కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు ఉండాలని చెప్పడంతో మీ సేవలో వాటికోసం గృహలక్ష్మి దరఖాస్తుదారులు నానాయాతనలతో పోటీపడి ఆన్లైన్లో చేయించి, తహసీల్దార్,ఎంపీడీవో కార్యాలయంలో సర్టిఫికెట్లు పొంది దరఖాస్తుకు జోడించి అందజేశారు. గృహలక్ష్మి అర్హుల పేర్ల జాబితాను ఆన్లైన్ చేసి 25 రోజులైంది. అప్పటినుండినేటి వరకు ఇండ్లు మంజూరు కాలేదు. మండలంలో అంతకంటే ముందు కాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలో ఇండ్లు నిర్మాణం జరిగింది. మండలంలో సుమారు 13 సంవత్సరాలనుండి గ్రామాల్లోప్రజలు ప్రభుత్వపరంగా నూతన ఇండ్లు నిర్మాణం చేసుకోలేదు. రేకుల షెడ్లు, పెంకుటిల్లు, స్లాబ్ లెవల్ ఉన్న ఇండ్లు శిథిలావస్థలకు చేరుకున్నాయి.శిధిలావస్థలో ఉన్న ఇండ్లలోనే ప్రజలు జీవనం సాగిస్తూ ప్రభుత్వం మంజూరు కోసం ఎదురుచూస్తున్నారు. ప్రజల్లో ఇల్లుకట్టుకోవాలని కోరిక బలంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం చేయూత లేకపోవడంతో ఆశ, నిరాశల మధ్య ప్రజలు ఊగిసలాడుతున్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే దత్తత తీసుకున్న కనీసం డబల్ బెడ్ రూమ్ కూడా లేవు. మండలంలో అన్ని గ్రామాలలో దళిత బంధు అంత బీఆర్ఎస్ నాయకులకే అని చెబుతున్నారు. మా పార్టీ వాళ్లకు తప్ప వేరే పార్టీకి ఇవ్వం అని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని చాలామంది పేద ప్రజలకు అన్యాయం జరుగుతున్నా అధికారులు, ఎమ్మెల్యే గాని ఏం పట్టించు కోకపోవడం వలన మండల నాయకులు రెచ్చిపోతున్నారు, ఈ సారి ఎలక్షన్లో ఓట్లు అడగడానికి వస్తే మాకు ఏం పథకాలు ఇచ్చావు అని నిలదీస్తామని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

అందరికీ వస్తుందీ : ఎంపీడీవో భారతి

గృహలక్ష్మి పథకంపై ఎంపీడీవో భారతి వివరణ కోరగా అర్హులను గుర్తించి గ్రామపంచాయతీల వారీగా సెక్రటరీలకు అందజేసి క్షేత్రస్థాయిలో డోర్ టు డోర్ సర్వే చేసి అర్హులనుపేర్ల జాబితాను తయారు చేయాలని చెప్పారు. పంచాయతీ సెక్రెటరీలు, గ్రామాలలో క్షేత్ర స్థాయిలో దరఖాస్తులను తీసుకొని ఇల్లు, ఇల్లు తిరిగి కష్టపడీ సర్వే చేసి 2,200 మంది అర్హుల పేర్ల జాబితాను ఆన్లైన్లో చేశామని ఫస్ట్‌య లీస్టులో 450 మంది ఎమ్మెల్యేకు పంపించినట్లు ఆమె తెలిపారు. రెండోవిడుతలో కూడా త్వరలో గృహలక్ష్మి ద్వారా అందరికీ ఇల్లు వస్తాయని ఆమె తెలిపారు.

ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారు : సీపీఎం కార్యవర్గ సభ్యులు మోహన్



గ్రామాలలో గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారు. నేటికీ నెల రోజులైనా ప్రభుత్వం మండలంలోని 22 గ్రామ పంచాయతీ జీపీలలో గ్రామాల్లో పేర్లు జాబితా ఆన్లైన్ చేసి జిల్లా అధికారులకు మండల అధికారులకు ఇండ్ల మంజూరుపై ప్రకటన చేయలేదు. గృహలక్ష్మి పథకం వస్తుందా..? లేదా..? మండల ప్రజలు ఎదురుచూస్తున్నారని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ అన్నారు.

మహిళలకు అండగా పోలీస్ : ఎస్పీ

నవతెలంగాణ-బయ్యారం

ప్రయాణికుల మహిళల భద్రత కొరకు అభయ అప్లికేషన్‌ను మహబూబాబాద్ జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు, అందరి భద్రతే మా లక్ష్యం అని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్రమోహన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్ ఆవరణలో మహిళలకు అత్యవసర సమయాల్లో, రాత్రి పగటిపూట ప్రయాణాల్లో ఆటోలు, క్యాబ్లో ప్రయాణించే వారు భద్రతకు భరోసా కల్పించేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ మీ భద్రతే మా లక్ష్యం అనే నినాదంతో అభయ (సేఫ్ ఆటో) మొబైల్ అప్లికేషన్‌ను మహబూబాబాద్ ఎస్పీ జి.చంద్రమోహన్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో అభయ్ యాప్‌ను సద్వినియోగం చేసుకొని జరగబోయే ప్రమాదాలు నివారించవచ్చని, ప్రయాణ సమయాల్లో ఆకతాయిగా వ్యవహరించే డ్రైవర్ల ఆట కట్టించేందుకు మహబూబాబాద్ జిల్లా పోలీస్ పరిధిలో వాహనాలకు క్యూఆర్‌తో కూడిన యూనిక్ నెంబర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆటోలకు క్యూఆర్ కోడ్‌తో మహిళల భద్రతకు భరోసా కలుగుతుందని అన్నారు. క్యూఆర్ కోడ్/యూనిక్ నెంబర్ ఇవ్వడం వలన ఉపయోగాలు క్యూఆర్ కోడ్ (క్విక్ రెస్పాన్స్) విధానంలో ఆటో యజమాని/డ్రైవర్‌కి సంబంధించిన పూర్తి వివరాలు ఉంటాయని, ఆ వాహనం యొక్క పూర్తి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్, కమాండ్ కంట్రోల్ రూమ్‌కి అనుసంధానం చేయబడి ఉంటాయని, తెలిపారు. ప్రయాణీకులు వారి వస్తువులను వాహనం లో మరిచిపోయిన ఈ విధానం ద్వారా సులభంగా తెలుసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె.చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ టి.సత్యనారాయణ, గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.బాబు రావు, మహబుబాబాద్ రురల్ సిఐ రమేష్, గూడూరు సిఐ ఫనిందెర్, డోర్నకల్ సిఐ ఉపేందర్, ఎసిబిఐ రమాకాంత్, బయ్యారం ఎస్ఐ జి.ఉపేందర్, గార్ల ఎస్ఐ బి.వెంకన్న, జిల్లా ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, రెండు మండలాల మహిళ సంఘాలు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



హక్కులతో పాటు బాధ్యతలు ఉండాలి

తొర్రూర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత

నవతెలంగాణ-మరిపెడ

ప్రజాస్వామ్యంలో పౌరులకు అనేక హక్కులు కల్పించబడ్డాయని దాంతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని తొర్రూర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల అండ్ కళాశాల ఆవరణములో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జడ్జి సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థినిలకు సౌకర్యాలు ఉన్న లేకున్నా చదువుకోవాలని ఆలోచనతో ఇక్కడికి రావడం జరిగిందని ఆమె విద్యార్థులకు గుర్తు చేశారు. నేడు 191 దేశాలలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం జరుగుతుందని 18 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలను అక్రమ నిర్బంధ విద్యను ప్రభుత్వాలు అందిస్తున్నాయని తెలిపారు. 18 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదని చట్టాలు ఉన్న విషయం తెలుసుకోవాలన్నారు. దానిని ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేస్తుందని తెలిపారు. బాల్య వివాహాలు చేసిన, బాలికలను అక్రమ రవాణా చేసిన, బాలి కలపై ర్యాగింగ్ పాల్పడిన చట్టాలు న్యాయ సేవా సంస్థ ద్వారా వ్యవస్థ ద్వారా వారికి రక్షణగా ఉంటాయన్నారు. ఈ సదస్సులో తొర్రూర్ కోర్టు బారు అసోసియేషన్ అధ్యక్షులు బి లాలు, లింగాల శ్రీనివాస్ మరిపెడ ఎస్సై దూలం పవన్ కుమార్, నర్సింహుల పేట సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల హెచ్ఎం సునీత, వైస్ ప్రిన్సిపాల్ జీ.వాణి, అడ్వకేట్ బాష్పంగు వెంకటేశ్వర్లు, సైదులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన...

శనివారం మ రిపెడ మండలంలోని గిరిపురం రైతు వేదికలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రైతులకు రైతు చట్టాలపై పంటబీమా, బ్యాంకు రుణాలు, అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వేసిన పంటలే మళ్లీమళ్లీ వేయకుండా భూసార పరీక్షలు నిర్వహించిన తర్వాత విత్తనాలు నాటాలని అధికారుల సూచనలు సలహాలు తీసుకొని రైతులు పంటలు వేసుకోవాలని ఆమె సూచించారు. వ్యవసాయ అధికారులను శాస్త్రవేత్తలను సంప్రదింపులు చేయకుండానే వరి పత్తి మిర్చి ఇతర పంటలను వేస్తున్నారని, దిగుబడులు రాక రైతు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు నా దృష్టికి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సహకారంతో రైతులు పంటలపై అవగాహన పెంచుకోవాలని ఆమె వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, మల్యాల కషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి, ఏడిఏ శోభన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి ఏవో వీరాసింగ్, ఎస్సై పవన్ కుమార్,తొర్రూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బిలాలునాయక్, లింగాల శ్రీనివాస్,ఏఈవోలు జావీద్, సైదమ్మ, అడ్వకేట్స్ బాషిపంగు వెంకటేశ్వర్లు, సైదులు, రైతులు అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ చంద్రమోహన్‌ను కలిసిన వేం వాసుదేవ రెడ్డి

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ ఎస్పీ చంద్రమోహన్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీటీసీల ఓరం కన్వీనర్ వేం వాసుదేవారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా జిల్లా కేంద్రం ఎస్పీ కార్యాలయంలో కలిశారు. శాలువాతో సత్కరించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీల తరపున పోలీసులకు సహాయ సహకారాలు అందిస్తామని శాంతి భద్రత విషయంలో సహకారం ఉంటుందని తెలిపారు.



25న ప్రజావాణి రద్దు : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

అనివార్య కారణములచే ప్రజావాణి తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ శశాంక నేడొక ప్రకటనలో తెలిపారు. కావున ఈనెల 25న సోమవారం నాడు ప్రజలు తమ విజ్ఞప్తులు ఇచ్చేందుకు మహబూబాబాద్ కలక్టరేట్ కార్యాలయానికి రావొద్దని కలెక్టర్ తెలిపారు.

రాజేశ్వరావుపల్లి సర్పంచ్ బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-ములుగు

వెంకటాపుర్ మండలం రాజేశ్వరావుపల్లి కాంగ్రెస్ సర్పంచ్ వేములపల్లి రవీందర్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణ రెడ్డి,ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం బడే నాగజ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులయ్యే చాలా మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్కా రమేష్,సీనియర్ నాయకులు కూరేళ్ల రామ చారి,చెన్న విజయ్,భిక్షపతి గౌడ్,రామసహాయం శ్రీనివాస్ రెడ్డి,కోగల మహేష్,ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేటీపీపీ దొంగతనం కేసులో ఒకరి డిమాండ్

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో జరిగిన కోటి రూపాయల దొంగతనం కేసులో ఎట్టకేలకు పోలీసులు ఒకరిని రిమాండ్‌కు పంపారు. మూడు నెలల క్రితం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలోని స్టోర్ రూమ్‌లో దాదాపు కోటి రూపాయల విలువచేసే పరికరాలు దొంగలించగా జెన్కో అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీరియస్‌గా తీసుకొని ఒక డిఎస్పి ఇద్దరు సిఐలు ఒక ఎస్సై ఆధ్వర్యంలో ముమ్మరంగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం 60 మంది జెన్కో ఇంజనీర్లు, కిందిస్థాయి అధికారులు ఆర్టిజన్ కార్మికులను పిలిపించి రాత్రి 11 గంటల వరకు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఇంజనీరింగ్ వర్క్స్ కాంట్రాక్టర్ వద్ద కొన్ని పరికరాలు లభ్యమైనట్లు తెలిసింది. కాగా ఆయనను శుక్రవారం రాత్రి రిమాండ్‌కు పంపారు. కాగా సంబంధిత కాంట్రాక్టర్ ఈ పరికరాలు తమవేనని బిల్లులు కూడా చూపించినట్లు సమాచారం అయినప్పటికీ పోలీసులు సంబంధిత కాంట్రాక్టర్‌ను రిమాండ్‌కు పంపినట్లు తెలిసింది.

28 నుంచి మధ్యాహ్న భోజనం కార్మికుల సమ్మె

ఎంఆర్ఓ, ఎంఈఓ, ఎంపీడీఓకి సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరం కోసం ఈ నెల 28 నుంచి సమ్మెలోకి వెళ్తున్నామని మహదేవపూర్ మండల ఎంఆర్ఓ, ఎంఈఓ, ఎంపీడీఓకి సమ్మె నోటీస్‌లు శనివారం ఎమ్మార్వోలక్ష్మి రాజయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్, మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ మహదేవపూర్ మండల అధ్యక్షురాలు కల్వపల్లి శారద మాట్లాడుతూ 2022 మార్చి 15న సీఎం అసెంబ్లీలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై అదనంగా 2000 రూపాయలు పెంచనున్నట్లు ప్రకటించారు. జీఓ 8ని విడుదల చేశారు. కానీ కార్మికులు పెరిగిన జీతం ఇంతవరకు ఇవ్వలేదు. పెండింగ్ బిల్లులు కూడా విడుదల కావడం లేదన్నారు. కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన వేతనాలకు బడ్జెట్ కేటాయించిచెల్లించాలని, పెండింగ్ బిల్లులు, గుడ్లకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కొత్త మెనూకి అదనపు బడ్జెట్ కేటాయించాలి. లేదా పాత మెనూ కొనసాగించాలని, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులందరూ పారిశ్రామిక విధానాల చట్టం 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ సెప్టెంబర్ 28వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మల్లమ్మ, పార్వతి, చిర్ర వెంకటమ్మ, షకీరా, బుజ్జమ్మ, తదితరులు ఉన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-తాడ్వాయి

అంగన్వాడి టీచర్లు హెల్పర్లు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు 13వ రోజు శనివారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. మండల కేంద్రంలో 163 జాతీయ రహదారిపై మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా మరిచిపోయారని, దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కురేందల సమ్మక్క మాట్లాడుతూ గతంలో సీఎం కేసీఆర్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు 26 వేల వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు 10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షల చొప్పున ఇవ్వాలని గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాగా ఈ సమ్మెకు శనివారం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దుగ్గీ చిరంజీవి, దాసరి కృష్ణ మద్దతు తెలిపారు.

కాంగ్రెస్‌కు మహిళలే బుద్ధి చెప్పాలి

టీఎస్ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

మహిళా రిజర్వేషన్ బిల్లు ఓటింగ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మాత్రం పాల్గొనకుండా పారిపోవడం యావత్ మహిళా లోకాన్ని అవమానించడమే అవుతుందని, మహిళా రిజర్వేషన్ బిల్లును బహిష్కరించిన తెలంగాణ కాంగ్రెస్‌కు మహిళలే బుద్ధి చెప్పాలని తెలంగాణ రాష్ట్ర పునరుత్పాధక శక్తి అభివృద్ధి సంస్థ (టీఎస్ రెడ్కో) చైర్మన్ వై.సతీష్ రెడ్డి తెలిపారు.శనివారం సతీష్ రెడ్డి మాట్లాడుతూ సభ్యులంతా సభకు హాజరై పూర్తి మెజారిటీతో బిల్లు పాసవ్వాలని దేశంలోని మహిళలంతా ఆశించారు. కానీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీలు ముగ్గురు ఓటింగ్ సమయం దాకా ఉండి, ఓటింగ్ టైంలోనే సభ నుంచి వెళ్లిపోయారంటే బిల్లును బహిష్కరించారు. కాబట్టే సరిగ్గా ఓటింగ్ టైంలో వెళ్లిపోయారన్నారు. దీన్ని బట్టి మహిళలకు, మహిళా సాధికారతకు తెలంగాణ కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకమని దీని ద్వారా స్పష్టమైందన్నారు. ఈ ముగ్గురు ఎంపీలు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి వ్యతిరేకమని, అందుకే ఓటింగ్‌ను బహిష్కరించారని, చరిత్రాత్మక బిల్లుకు ఆమోదం కోసం దేశమంతా ఆతతగా ఎదురుచూస్తున్న టైంలో ముగ్గురు ఎంపీలకు అంతకుమించిన ముఖ్యమైన పని ఏముంటుందని ప్రశ్నించారు. మహిళల ఓట్లు కావాలి కానీ, మహిళా బిల్లును బహిష్కరిస్తారా..? అని బడితెపూజ చేయండి. చితకబాది, దుమ్ము దులిపి పంపించండని అప్పుడు కానీ తెలంగాణ కాంగ్రెస్‌కు, ఆ పార్టీ ఎంపీలకు బుద్ధి రాదన్నారు.

అసమర్ధన పరిపాలన చేస్తున్న ప్రభుత్వం

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్



నవతెలంగాణ-ములుగు

ఉమ్మడి రాష్ట్రంలో నీళ్ల నిధులు నియామకాలు ఆంధ్రుడు దోచుకుంటున్నాడని కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ప్రాంతాలను విడదీసి తెలంగాణ ఏర్పాటైన తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని తొమ్మిది ఏళ్లుగా కనీసం ఉద్యోగాలు భర్తీ చేయాలేని అసమర్ధ దద్దమ్మ పాలన చేస్తుందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో డివైఎఫ్ఐ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం చంటి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ 9 ఏండ్లుగా రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల కోసం ఏర్పాటు చేసిన సంస్థ టీఎస్పీఎస్సీ నిర్వహణ కూడా సరిగ్గా చేయలేని స్థితిలో ఉందనీ టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతి పరీక్షలో విఫలం కావడం జరిగిందని, ఇచ్చిన ప్రతీ నోటిఫికేషన్ మీద నిరుద్యోగులు హైకోర్టుకు వెళ్లాల్సిన దుస్థితి హైకోర్టులో ఎగ్జామ్స్ నిర్వహణ సక్రమంగా జరగలేదని రద్దు చేయడం లాంటివి ప్రభుత్వాన్ని చివాట్లు పెట్టడం సిగ్గుచేటన్నారు. కనీసం పరీక్షలు సక్రమంగా నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చే స్థితిలో ప్రభుత్వం లేదని ప్రభుత్వనిర్లక్ష్యమే తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు శాపంగా మారిందని, రాష్ట్రంలో ఒక పోలీసు ఉద్యోగాలు తప్ప ఏ ఉద్యోగాలను సక్రమంగా భర్తీ చేయలేదని ప్రతి ఉద్యోగానికి సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల చేయడం నిలిపివేయడంతో కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతుంది తప్ప ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం ఏవైతే నోటిఫికేషన్ ఇచ్చిందో వాటన్నింటికీ పరీక్షలు సక్రమంగా నిర్వహించి ఉద్యోగాలు నియమిస్తే తప్ప ప్రభుత్వం నిలబడదని వెంటనే ఉద్యోగాల భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి 5000 ఇవ్వాలనే డిమాండ్ చేశారు. లేనియెడల నిరుద్యోగులు అందరినీ ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్, గణేష్, చందు, వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

టీ షర్ట్‌లను పంపిణీ చేసిన భూక్య దేవ్ సింగ్

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలో శ్రీనగర్, వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్‌లో ప్రజా సేవకులు భూక్య సింగ్ శనివారం ఏకదంతుని మండపాలను సందర్శించి దేవుని ఆశీస్సులు, ఆశీర్వాదాలు తీసుకొని యువకులకు 55 టీ షర్ట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవ్ సింగ్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో అన్ని వనరుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, ఈ దేవుని ఆశీస్సులతో తప్పకుండా నిస్వార్ధపరంగా ఏ వ్యక్తి అయితే రాజకీయంలో ఆశయంతో వస్తారో అలాంటి వ్యక్తికి యువకుల యొక్క ప్రోత్సాహం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మాట్లాడుతూ ములుగు నియోజక వర్గంలో అనేక వినూత్నమైన కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తప్పక మీలాంటివారు రాజకీయంలో వస్తే మా యువకుల ప్రోత్సాహం, భరోసా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రమేష్, శ్రీరామ్, సోను, కిషోర్, యోగి, క్రాంతి, యాకయ్య అర్జున్, చిరంజీవి పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

ఎమ్మెల్యే దనసరి సీతక్క



నవతెలంగాణ-ములుగు

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్స్‌లో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో శనివారం ములుగు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీతక్క మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడగానే ఓట్ల కోసం అధికార పార్టీ నేతలు ప్రజల దగ్గరికి వస్తున్నారని, కానీ నేను గెలుపుతో సంబంధం లేకుండా తిరిగే నాయకురాలినని ప్రజసేవే లక్ష్యంగా ప్రజా సేవా చేస్తున్నానన్నారు. ఓట్ల కోసం అధికార పార్టీ చేసే గారడీ మాటలు నమ్మవద్దని, ప్రజల కష్టకాలంలో చూడడానికి కూడా రాని వారు ఇవ్వాళ ఓట్ల కోసం మీ గుమ్మాలు తొక్కుతున్నారన్నారు. అర్హులైన పేదవారికి అందరికీ ఇండ్లు ఇస్తా అని చెప్పిన కెసిఆర్ ఇప్పుడు నియోజకవర్గానికి 3000 మాత్రమే ఇస్తా అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

అలాగే మండలంలో దాదాపు 2000 కు పైగా బీసీ కుటుంబాలు, 1000 కి పైగా మైనారిటీ కుటుంబాలు ఉంటే బీసీ బంధు, మైనారిటీ బంధు 20, 30 కుటుంబాలకు ఇవ్వడం ఏంటని, అందరికీ లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే కుర్చీ వేసుకుని మరీ పోడు భూములకు పట్టాలు ఇస్తానని చెప్పి మండలంలో పట్టుమని పది మందికి కూడా పట్టాలు ఇవ్వకుండా ప్రజల్ని మోసం చేశారు. పంట రుణమాఫీ చేస్తానని నమ్మించి ఐదు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న ఇంతవరకు పంట మాఫీ జరగలేదని రైతే రాజు అని చెప్పే ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల సొమ్మును దోచుకుంటున్న భారాస పార్టీని గద్దె దించాలని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, టిపిసిసి సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి,రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి,టీపీసీసి కార్యదర్శి చల్లా నారాయణ రెడ్డి, జెడ్పీటీసీలు నామా కరంచంద్ గాంధీ, పూల్సం పుష్పలత శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఎస్.సి. సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి. ఆయుబ్ ఖాన్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న, బైరెడ్డి భగవాన్ రెడ్డి,ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ రవిమండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా పాలడుగు వెంకట కృష్ణ,బొల్లు దేవేందర్, చిట మట రఘు, మైల జయరామ్ రెడ్డి,ఎండీ అఫ్సర్ పాషా, వజ్జ సారయ్య,జాడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ సువర్ణ పాక సరోజన జగ్గారావు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి,మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొలెబోయిన సజన, సహకార సంఘ అధ్యక్షులు బొక్క సత్తిరెడ్డి, పన్నాల ఎల్లారెడ్డి,వైస్ చైర్మన్ మర్రి రాజుతో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు జిల్లా నాయకులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

మన బాధ్యతలతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



జిల్లా ప్రధాన న్యాయమూర్తి పివిపి లలిత శివజ్యోతి

నవతెలంగాణ-ములుగు

మన బాధ్యతలతో పాటు మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పివిపి లలితా శివజ్యోతి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలనుసారంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ములుగు ఆధ్వర్యంలో వరల్డ్ డెఫ్ డే సందర్భంగా డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ములుగు ఆధ్వర్యంలో శనివారం మెడికల్ హెల్త్ క్యాప్ జిల్లా కోర్ట్ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీవీపీ లలిత శివ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు చెప్పారు. మనం అందరం నిత్యజీవితంలో పనుల్లో భాగంగా మనం మన ఆరోగ్యంను పట్టించుకోము ఉద్యోగంతో పాటు ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించాలన్నారు. మనము ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైన పనిని సక్రమంగా చెయ్యగలుగుతాము. కాబట్టి ప్రతి ఒక్కరూ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అని తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య డిఎమ్ అండ్ హెచ్ఓ మాట్లాడుతూ ప్రతి రోజు వ్యాయామం చేస్తే మనం అందరం ఆరోగ్యంగా ఉండగలుగుతామని, వ్యాయామం నిత్య జీవితంలో ఒక భాగంగా అలవాటుచేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బంది కీ సుమారుగా 100 మందికి రాండోమ్ బ్లడ్ చక్కర వ్యాధి పరీక్ష, కంప్లీట్ బ్లడ్ పరీక్షలు, సీజనల్ ఫీవర్ మలేరియా డెంగ్యూ పరీక్షలు, లివర్ ఫంక్షనింగ్ తదితర పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టీ.మాధవి, కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, డి.రామమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, కుమారి జే.సౌఖ్య అదనపు జూనియర్ సివిల్ జడ్జి ములుగు,డాక్టర్ పి రవీందర్ మెడికల్ ఆఫీసర్ రాయినిగూడెం, డాక్టర్ ప్రేమ్ సింగ్ మెడికల్ ఆఫీసర్ రాయినిగూడెం, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ వేణుగోపాల చారి,బార్ జనరల్ సెక్రటరీ మేకల మహేందర్, న్యాయవాదులు ఆర్.బిక్షపతి, కొండి రవీందర్, సునీల్ విజయ్ కుమార్, మెడికల్ సిబ్బంది, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

రమన్ మరణం బాధాకరం

నవతెలంగాణ - ములుగు

పైడిమల్ల రమన్ కుమార్ మరణం బాధాకరమని, సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ వ్యవస్థాపకులు,మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు.ములుగు జిల్లా కేంద్రానికి చెందిన పైడిమల్ల రమన్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందగా శనివారం మృతుడికి నివాళులర్పించి, అంతిమ యాత్రలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పాల్గొని, అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. రమన్ కుమార్ చిన్న వయస్సులోనే మరణించడం బాధాకరమని, అతడి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని తస్లీమా అన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



నవతెలంగాణ-మహాదేవపూర్

విద్యుత్ షాక్ తో ఓ ఎద్దు మృతి చెందిన ఘటన మహాదేవపూర్ మండలం సండ్రుపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం రైతు గోమాస లక్ష్మణ్ శనివారం సండ్రుపల్లి గ్రామంలోని తన పంటచేను వద్దకు ఎడ్లబండితో వెళ్లి బండి విడవడంతో ఎడ్లు మేసుకుంటు వెళ్లి ప్రమాదవాత్తు అక్కడే పడిఉన్న విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిందని తెలిపారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ పరిశీలించి ఎద్దు విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు.

జోనల్ స్థాయి ఆటల పోటీలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జోనల్ స్థాయి పాటల పోటీలు నిర్వహించి ఎంపిక చేస్తున్నామని అన్నారు. జీఎస్ఎఫ్ జోనల్ కన్వీనర్ విజయలక్ష్మి .శనివారం ఏహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాదేవపూర్, మహాముత్తారం పలిమెల గ్రామాల పాఠశాల విద్యార్థులకు 25వ తేదీన జోనల్ స్థాయి క్రీడలు వాలీబాల్ కబడ్డీ కోకో లాంటి క్రీడలు నిర్వహించి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మహాముత్తారం కన్వీనర్లు పూర్ణిమ, భాను ప్రకాష్, పీడీలు జితేందర్, సుదర్శన్, పిఈటిలు రాంబాబు, అజయ్ పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు నమోదు చేయాలి

జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్

నవతెలంగాణ-గణపురం

విద్యార్థిని విద్యార్థుల హాజరు నమోదును తప్పకుండా చేయాలని జిల్లా విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ గణపురం పాఠశాలను తనిఖీ చేసి మాట్లాడారు. ఫేషియల్ రికగ్నేషన్ ద్వారా విద్యార్థుల హాజరును ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ఈ యాప్ పనితీరును ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయునికి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎం ఓఏ కిషన్ రావు అకాడమిక్ మానిటరింగ్ అధికారి కే.లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు రాచకొండ భాస్కర్, ఉపాధ్యాయులు చంద్రమౌళి, కోమల, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ముదిరాజ్ భవనం నిర్మాణం కొరకు ఒక ఎకరం స్థలంతో పాటు 50 లక్షల రూపాయలు మంజూరు చేసిందని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య ముదిరాజ్ తెలిపారు. ఈనెల 28 న భూమి పూజ జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, భూపాలపల్లి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ చాడ కిష్ట స్వామి పాల్గొన్నారు.

మంథని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలి

మంత్రి కేటీఆర్ ను కోరిన జెడ్పీ చైర్మన్ పుట్ట

నవతెలంగాణ-మల్హర్ రావు/మహదేవ్‌పూర్

మంథని నియోజవకర్గంలోని పేద ప్రజల సంక్షేమంతో పాటు మంథని ప్రాంత అభివృద్ధికి తోడ్పాటునందించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కోరారు.శనివారం హైదరాబాద్ ప్రగతిభవన్ లో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన పలు విషయాలను మంత్రి దృష్టికి తీసుకపోయారు. నియోజకవర్గంలో అనేక మంది పేదలకు సొంతిల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, గత కాంగ్రెస్ పాలకులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అన్యాయం చేశారని ఆయనకు గుర్తుచేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం, సీఎం కేసీఆర్ గొప్ప సంకల్పంతో ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేద సొంతింటి కల నెరవేర్చాలని, నియోజకవర్గానికి అదనంగా మరో వెయ్యి ఇండ్లు మంజూరీ చేయాలని కోరారు. అదే విధంగా గిరిజన ప్రాంతమైన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డీటీడబ్ల్యూ కార్యాలయం ఏర్పాటుతో పాటు డీటీడబ్ల్యూఓను నియమించాలని కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ ఆదివరహస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో చొరవ చూపాలని ఆయన మంత్రిని కోరారు.

నాన్ డిఎస్ పంటలు నమోదు చేసుకోవాలి : ఏవో

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతులు ఈ వానకాలం 2023, పట్టకాని (నాన్ డిఎస్) భూముల్లో వరి, పత్తి పంటలు వేసిన రైతులు ఆధార్ కార్డుతో తమ క్లస్టర్ ఏఈఓల దగ్గర నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాన్ డిఎస్ నమోదు చేసుకొని రైతుల యొక్క వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేయుటకు వీలు కాదని, పత్తి రైతులు సీసీఐలో అమ్ముకొనుటకు ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. కావున రైతులందరూ ఆయా అందుబాటులో ఉన్న క్లస్టర్ల ఏఈఓల దగ్గర నాన్ డిఎస్ పంటల వివరాలు తెలియజేయాలని సూచించారు.

ఎలికేశ్వరం జీపీలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం గ్రామ పంచాయతీలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 35 మందిని పరీక్షించి అనారోగ్యం కలిగిన వారిలో ముగ్గురికి మలేరియా రాపిడ్ టెస్ట్‌లు చేసి రక్త నమూనాలు సేకరించి వివిధ అనారోగ్య సమస్యలు కలిగినవారందరికీ మందులు పంపిణీ చేచి ప్రజలందరికి పరిసరాల పరిశుభ్రత, దోమలు విజృంభించకుండా తీసుకోవలసిన జాగ్రత్త తెలియజేస్తూ మలేరియా,టీబి, డెంగ్యూ, లెప్రసీ,ఫైలేరియా సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిపించారు. ఈ మెడికల్ క్యాంపులో సర్పంచ్ ఇమ్మడిశెట్టి మల్లక్క, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సుస్మిత, డాక్టర్ ఇమ్రాం, పిహెచ్ఎన్ నీరజ, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్‌యం సుశీల, పంచాయతీకార్యదర్శి గాయిత్రి, ఆశ వర్కర్ శైలజ ప్రజలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డిపిఓ ఆశలత

నవతెలంగాణ- కాటారం

మండలంలోని దేవరంపల్లి గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి ఆశలత పరిశీలించారు. గ్రామంలో విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. బ్లీచింగ్ పౌడర్, సోడియం హైడ్రో క్లోరైడ్ పిచికారి చేయించారు. ఇళ్లల్లో ఉన్నటువంటి పాత కూలర్లలో పాత కుండలలో, ప్లాస్టిక్ వ్యర్థాలలో ఉన్నటువంటి నీటిని పారబోసి ఎండ పెట్టుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మౌనిక, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్ల సమ్మెను విజయవంతం చేయండి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత కొద్దీ రోజులుగా వాళ్ళగోడు చెప్పుకోవటానికి అనేక నిరసన కార్యక్రమలు చేశారు. అలాగే ఈ నెల 25వ, తేదీ నుంచి నిరాధిక సమ్మెలో దిగుతున్నారని సీఐటీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ తెలిపారు.శనివారం 'నవతెలంగాణ'తో అయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఆశాలకు అన్యాయం చేస్తుందాన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతాలలో గల 32 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గల 18 సంవత్సరాలు నుండి పని చేస్తున్నారు. బిపి, షుగర్స్, థైరా యిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు. తగిన జాగ్రత్తలు ఇప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు. వీటితో పాటు గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలు, ఇతర ప్రజలకు సేవలందిస్తున్నారు. తదితర అన్ని రకాల పనులు ఆశలు చేస్తున్నారు. ఇంత పని చేస్తున్న ఆశలకు కేవలం 9,750 రుపాయల పారితోషికం మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుంది. ఒక వైపు పని భారం పెరిగింది. మరొకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. వచ్చే పారితోషికం సరిపోక ఆశ వర్కర్లు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఆశాల పారితోషికాలను 18,000 రూపాయలు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, ఆశ వర్కర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

గృహలక్ష్మి పేరుతో గ్రామ కార్యదర్శి చేతివాటం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారును ఎంపిక చేయాలని సర్వే నిర్వహించగా ఎడపల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి 300 రూపాయలు తీసుకున్నారని లబ్ధిదారుడు చేకూర్తు సమ్మయ్య శనివారం తెలిపారు. డబ్బులు ఎందుకు తీసుకుంటున్నావని ప్రశ్నిస్తే గ్రామపంచాయతీ ఇంటి పన్ను అని, మరికొందరికి సమాధానం చెప్పలేదని ఆయన తెలిపారు. ఇంటి పన్ను అయితే రసీదు ఇవ్వలేదని ఆరోపించారు. సంబంధిత అధికారులు అతనిపై చర్య తీసుకోవాలని కోరారు.

అంగడి వలన బస్సు రావడం లేదు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని అంబటిపల్లిలి అంగడి సంత ప్రతి శుక్రవారం ఉండడంతో రాపల్లి కోట ఎనకపల్లి కృష్ణరావుపేట గ్రామాలకు చెందిన విద్యార్థులు మహదేవపూర్ కాలేజీకి సూరారం ప్రభుత్వ హైస్కూల్‌కు ప్రతిరోజు 30 నుంచి 35 మంది ఆర్టిసి బస్సు ద్వారాపోతున్నామని అంబటిపెల్లి అంగడి వలన ప్రతి శుక్రవారం సాయంత్రం బస్సు రావడం లేదని, దీంతో ఆటోలకు30 రూపాయలు ఖర్చు అవుతుందని, నిరుపేద కుటుంబాల చెందిన తమ ఆటో కిరాయిలకు పెట్టలేక ఆర్టీసీ బస్సు పాస్ తీసుకున్నామని, విద్యార్థులు శనివారం తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం బస్సు వచ్చే ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహా రావు, సర్పంచ్ నడిపల్లి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఇదే గ్రామానికి చెందిన శనివారం లక్ష్మీ 11500, రైలు భద్రయ్య 24000 వేలు బానోత్ భరత్ లకు 12000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు కాగా వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ.రజియా, మండల నాయకులు కొత్త వెంకన్న, ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధుకర్,వార్డు సభ్యులు రవీందర్, శ్రీనివాస్, హఫీజ్ పాల్గొన్నారు.

ఎన్నికల ముందే అభివృద్ధి గుర్తుకువచ్చిందా..?

శంకుస్థాపనలకు మమ్ముల పిలువరా..?

నవతెలంగాణ-గణపురం

ఎన్నికల ముందే అభివృద్ధి గుర్తుకు వచ్చిందా..? అని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గణపురం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేశాడని ఆ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను పిలవకపోవడం విడ్డూరమన్నారు. గత 15 సంవత్సరాలుగా మండల సమైక్య భవనం పిల్లర్ల దశలోనే నిలిచిపోయిందన్నారు మండల సమైక్య భవనాన్ని ఆనుకొని హెల్త్ సబ్ సెంటర్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గతంలో 2009లో ఎమ్మెల్యేగా ప్రభుత్వ చీఫ్‌గా పనిచేసినప్పుడు మండల సమాఖ్య భవనాన్ని శంకుస్థాపన చేయడం ఆ భవనం పిల్లర్ల దశలోనే అప్పటినుండి ఇప్పటివరకు అలాగే ఉందన్నారు మండలంలోని బుద్ధారం గ్రామానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఏమి చేశాడో చెప్పాలన్నారు. ఒక్కరోజైనా ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయినా బుద్ధారం గ్రామంలో చేపట్టలేదని ఆకస్మికంగా హుటాహుటిన వచ్చి బుద్ధారం గ్రామానికి చెందిన సర్పంచి ఎంపీటీసీలకు సమాచారం లేకుండా పోలీసు పహారా నడుమ హెల్త్ సబ్ సెంటర్ శంకుస్థాపన చేసి వెళ్లిపోవడం సిగ్గుచేటన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



నవతెలంగాణ-కాటారం

భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని శంకరంపల్లి గ్రామానికి చెందిన బోనగిరి శ్రీకాంత్ చెందిన పాడే గేదె కరెంట్ షాక్‌కు గురై శనివారం మతి చెందింది. శ్రీకాంత్ తన పాడి గేదెను మందలోకి పంపించగా గ్రామంలోని ట్రాన్స్ఫారం దగ్గర ఎర్త్ లైన్ కు తగిలి పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ సుమారు 50 వేల రూపాయలు ఉంటుందని గేద యజమాని తెలిపారు. ట్రాన్స్కో అధికారం నిర్లక్ష్యం మూలంగానే ఈ ప్రమాదం జరిగినట్లు బాధిత రైతు ఆరోపించారు. విద్యుత్ శాఖ ప్రభుత్వం సంయుక్తంగా తనను ఆర్థికంగా ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ విద్యుత్ షాక్‌తో శంకరం పల్లి గ్రామంలో పాడే గేదలు మృతి చెందుతున్నట్లు తెలిపారు. విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కనీసం స్పందించడం లేదని తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరారు.

మంచి ఫలితాలు సాధించడం కోసమే పరీక్షలు

నవతెలంగాణ-గణపురం

ఎంపీపీఎస్ గణపురం పాఠశాలలో శనివారం స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష నిర్వాహన తీరును జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాగిత లక్ష్మణ్ పరిశీలించారు. నవంబర్ 3న నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే ఫలితాలు మన రాష్ట్రంలో మంచి ఫలితాలను సాధించడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే పేరుతో ఆరు ప్రాక్టీస్ పేపర్లను ప్రవేశపెట్టిందన్నారు.రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు సంసిద్ధులు చేయడం కొరకు ఈ ప్రాక్టీస్ పేపర్లను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యవేక్షణలో ఉపాధ్యాయులు ఎం.శ్రీదేవి, భాస్కర్, చంద్రమౌళి, పి.కోమల పాల్గొన్నారు.

గ్రూపు-1 పరీక్షను రద్దు చేయడం హర్షణీయం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

న్యాయస్థానం గ్రూపు-1 పోటీ పరీక్షను రద్దు చేసి నిరుద్యోగులకు అండగా నిలబడడం హర్షించ దగ్గవిషయమని బీఎస్పీ ములుగు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఈసం హరికృష్ణ, అసెంబ్లీ అధ్యక్షుడు ఎంపెల్లి వీరస్వామి, ఇన్‌చార్జ్ గడ్డం బిక్షపతి అన్నారు. శనివారం మండలకేంద్రంలో బీఎస్పీ నాయకులు ప్లకార్డులు చేతబూని న్యాయస్థానం చేసిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గ్రూపు-1 రద్దు కోసం దీక్షలు, నిరసనలు చేపట్టారన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ డాక్టర్ జనార్ధన్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని, ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని ఆయన అనేక పోరాటాలు చేశారన్నారు. గ్రూప్-1 కుంభకోణంలో తెలంగాణ సీఎం కేసీఆర్, కేటీఆర్ అవినీతికి పాల్పడిన వారిపై విచారణ చేపట్టి వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాగర్, కిషోర్, పాషా పాల్గొన్నారు.

గృహలక్ష్మీలో అనర్హులను తొలిగించాలి : బీజేపీ

నవతెలంగాణ-మల్హర్ రావు

గృహ లక్ష్మీ పథకంలో అనర్హులను గుర్తించి వెంటనే తొలగించి, అర్హులైన వారికి న్యాయం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని,అధికారులను డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిఓ విక్రమ్ కుమార్‌కు వినతి పత్రాన్ని సమర్పించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో మండల కేంద్రమైన తాడిచర్లతో పాటు ఆయా గ్రామాల్లో కొందరు బిఆర్ఎస్ నాయకులు చేతివాటం ప్రదర్శించి అనర్హులకే పథకాలు కట్టబెడుతున్నారని ఆరోపించారు. అధికారులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను గుర్తించి చేయవలసిన ప్రక్రియను బిఆర్ఎస్ నాయకులే అధికారాన్ని అడ్డం పెట్టుకుని తమ బంధువులకు, తమ కుటుంబ సభ్యులకు ఇప్పించుకుంటు పథకాలు పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. మండల అధికారులు బిఆర్ఎస్ నాయకుల చేతుల్లో కీలు బొమ్మలుగా మారి సొంత ఇల్లు లేని నిరుపేదలకు తీవ్ర అన్యాయం చేస్తూ ఇండ్లు, బిల్డింగ్స్ ఉన్న వారిని అర్హులుగా ప్రకటించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే పథకాలు కట్టబెట్టారని ప్రభుత్వ పథకాలు ఏమన్నా వారి జాగీరా.? బిఆర్ఎస్ నాయకులు ఇంట్లో నుండి ఇస్తున్నారాని ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధితో వెంటనే గృహ లక్ష్మీ జాబితాలో అనర్హుల పేర్లు తొలిగించి అర్హులైన పేద వారికి న్యాయం చేయాలన్నారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు రాగం సతీష్ యాదవ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ నిషాన్ పాష, మండల కార్యదర్శి ఊట్నూరి శ్రావణ్, మేనం సంతోష్, సురేష్, మోత్కూరి రాజమల్లు, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

పోషకాహారంతోనే తల్లి బిడ్డ క్షేమం

నవతెలంగాణ-మల్హర్ రావు

అంగన్ వాడిల ఆధ్వర్యంలో అందిస్తున్న పోషకాహారాలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని, విటితోనే తల్లిబిడ్డలు క్షేమంగా ఉంటారని అంగన్ వాడిల మండల సూపర్ వేజర్ సరస్వతి అన్నారు పోషణ్ మాసం వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని పివినగర్‌లో అంగన్ వాడి కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా పోషణ్ మాసం వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యదితిగా సూపర్ వైజర్ హాజరరై మాట్లాడారు.ముర్రుపాల ప్రాధాన్యత,అంగన్ వాడిల్లో లభ్యమైయ్యే పోషకాహారాలు, బలామతంపై వివరించారు. కిశోర బాలికలకు కిశోరమతం అందించారు. 14 నుంచి 18 సంవత్సరాల పిల్లలకు ఒక్కొక్కరికి 3 కిలోలనర కిశోరమతం అందిస్తారని దీనిద్వారా రక్తహీనత తగ్గి ఆరోగ్యమైన పిల్లలకు జన్మనివ్వడానికి తోడ్పడుతుందన్నారు.ఇందుకు రోజుకు 140గ్రాముల కిశోరమృతం తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు హ్యాండ్ బాచ్ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు, ఆశాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్త గజ్జల రమేష్ తండ్రి గజ్జల సాంబయ్య మరణించగా శనివారం రేగొండ బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొలేపాక బిక్షపతి వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పట్టెం శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, 2000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేగొండ పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, రెండవ వార్డ్ మెంబర్ సుమలత సంజీవ్, రైతు మండల అధ్యక్షులు ఏనుగు లింగరెడ్డి సీనియర్ నాయకులు గోగుల చంద్రకర్ రెడ్డి, మడగాని రామచందర్, తాళ్లపల్లి రాజు గౌడ్ చింటూ రామకష్ణ గజ్జల సుమన్ గజ్జల సురేష్ గజ్జల సదయ్య మైస జగదీష్ పాల్గొన్నారు.

క్రీడల్లో నైపుణ్యం సాధిస్తున్న మాదారం పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ -మహాముత్తారం

క్రీడల్లో మంచి నైపుణ్యం సాధించిన మాదారం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మహాముత్తారం మండలంలోని 67వ ఎస్‌జిఎఫ్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు జోనల్ స్థాయికి ఎంపిక కాబడినటువంటి క్రీడాకారులు గిరిజన ఆశ్రమ పాఠశాల మాదారంలోని విద్యార్థులు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ అండర్ 14 అండర్ 17 విభాగంలో ఖోఖోలో ఆరుగురువిద్యార్థులు,కబడ్డీలో నలుగురు వాలీబాల్‌లో ఆరుగురు మొత్తం 16మంది విద్యార్థులుఎంపిక అయినారని జె. రమేష్ తెలియజేశారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు ఎం.శివరాజం మరియు డిప్యూటీ వార్డెన్ జె.రమేష్ పీడీ. జితేందర్ నాయక్ మరియు ఏ.రాజు నాయక్,ఎం.మహేష్, ఆర్.విశ్వనాథం, సిహెచ్.మణికుమార్, హెచ్ రాజు బి. రాధిక ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఇంటింటి సర్వేలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు రాజేందర్

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని రాయపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో వాడ వాడ తిరుగుతూ ఇంటిటి సర్వే కార్యక్రమంలో శనివారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్ పాల్గొని బిఆర్ఎస్ చేస్తున్న అభివద్ధి పనులను గడపగడపకు తిరుగుతూ వివరించారు. పార్టీ చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో గండ్ర వెంకటరమణ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి గెలుపు కొరకు ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి నారాయణ రెడ్డి, గ్రామ కమిటి అధ్యక్షులు కౌడగాని మాలహాల్ రావు, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దాట్ల రాజేందర్, గ్రామ ఉప సర్పంచ్ ల్యాదల్ల వీరాస్వామి,మాజీ ఉప సర్పంచ్ దాట్ల భద్రయ్య, ల్యాదల్ల బాబు, దాట్ల చేరాలు ల్యాదల్ల కుమార స్వామి, ల్యాదల్ల సంపత్,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ చైర్మన్,సభ్యులను బర్తరఫ్ చేయాలి

ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం : బీఎస్పీ

నవతెలంగాణ-ములుగు

టీఎస్పీఎస్సీ చైర్మన్,సభ్యులను బర్తరఫ్ చేయాలని,గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు టీఎస్పీఎస్సీ,ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులుశనిగరపు నరేష్ కుమార్ అన్నారు. బీఎస్పీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక రాజశేఖర్ వర్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బీఎస్పీ జిల్లా ఇంఛార్జి వీరబోయిన రాజేందర్ ముదిరాజ్(రిటైర్డ్ ఆర్మీ)శనిగరపు నరేష్ కుమార్ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జూన్ 11న టీఎస్పీఎస్సీ రెండోసారి నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు కేసీఆర్ నిరుద్యోగుల ద్రోహి అని, టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ సూత్రదారులు సీఎం కార్యాలయంలోనే ఉన్నారని, గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరైన వారికంటే కొత్తగా 270 ఓఎంఆర్ షీట్లు అదనంగా ఎలా వచ్చాయో, టీఎస్పీఎస్సీ చైర్మన్ సమాధానం చెప్పాలని, టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డిని, సభ్యులను ప్రభుత్వం తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 అభ్యర్థుల కోచింగ్ కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు 2వ సారి నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలో బయోమెట్రిక్ వివరాలు తీసుకోకపోవడం,హాల్ టికెట్ నెంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్ ఇవ్వడం కారణం నే నేడు ఈ పరీక్ష రద్దు అయ్యే పరిస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల తల్లిదండ్రులను వివిధ రకాల బంధుల పేరుతో మభ్య పెడుతూ వారి బిడ్డలకు తీరని ద్రోహం చేస్తున్న కేసీఆర్ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, మేధావులు, నిరుద్యోగులు, తెలంగాణ ప్రజలంతా రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళన పోరాటాలకు, మద్దతు నివ్వాలని టిఎస్పిఎస్ చైర్మన్ సభ్యులను వెంటనే బర్తరఫ్ చేసి, నూతన సభ్యులతో కమిషన్ ఏర్పాటు చేయాలని, నవంబర్ నెలలో నిర్వహించబోయే గ్రూపు 2 పరీక్షలు కూడా కొత్త కమిషన్ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా కూడా బిజెపి కేంద్ర ప్రభుత్వం, టిఎస్పిఎస్సి లీకేజీ పట్ల సిబిఐ ద్వారా ఎంక్వైరీ నిర్వహించకుండా కేసీఆర్‌కు వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. సోమవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో నిరుద్యోగులతో ఆందోళన పోరాటాలకు వుంటాయని, పోలీసుల ద్వారా అడ్డుకోవాలని చూస్తే, రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ కార్యదర్శి నక్క రాజు, మండల అధ్యక్షుడు చాగంటి రమేష్, నాయకులు శ్రీకాంత్, అఖిల్, రాజు, అశోక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

గణపతి మండపంలో అన్నదానం

నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసిపి బ్లాక్-1లో ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎమ్మార్ ఉద్యోగులు,కార్మికులు సంక్షేమంగా ఉండాలని, బొగ్గు వెలికతీత కంపెని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని గణపతి విగ్రహానికి చేసుకోవాలని కంపెనీ సిఎండి మహేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం 2 వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి,జిఎం చంద్రమొగిలి, మైన్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, సిపిఆర్ఓ మల్లేష్, ఏఎమ్మార్ ఉద్యోగులు,కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నైనాల గ్రామంలో మృతి చెందిన నలమస సుజాతను పరామర్శించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యదళ్ళ యాదవ రెడ్డి మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్ తెలిపారు. మండలలోని నైనాల గ్రామంలో ఆమె మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె మృతి చెందడం బాధాకరమన్నారు. ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. వారి కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు బైరు అశోక్ గౌడ్, సీనియర్ నాయకుడు నాయిని శ్రీపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు యాక్ సాయిలు, ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షుడు జాటోత్ వీరన్న, మాజీ ఉపసర్పంచ్ గంజి గోవర్ధన్ ముట్ట వెంకట్ రెడ్డి, బోల్లపల్లి సతీష్ గౌడ్, సట్ల యాకయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా శనివారం మహాదేవపూర్ మండలంలోనిరాపల్లి కోట సూరారంక్రాస్ రోడ్ వద్దఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన ధృవీకరణలేని వాహనదారులకు జారిమానా విధించి అనుమానినీతులను ప్రశ్నించి వదిలిపెట్టారు. సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారు.



తగ్గేదే లేదు... పోటీలో ఉంటా : భూపాల్ నాయక్

నవతెలంగాణ - మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి నాకు టికెట్ వచ్చిన రాకపోయినా పోటీలో తగ్గేదే లేదని స్వతంత్రంగా నైనా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు డోర్నకల్ నియోజకవర్గ యువ నాయకుడు ప్రముఖ కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక భార్గవి ఫంక్షన్ హాల్‌లో జర్నలిస్టులతో అలాయి.. బలాయి.. అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని పరిపాలించిన నేతలు విద్య, వైద్యం, ఉపాధి, కల్పించలేకపోయారని దాంతో యువత భవిష్యత్తు అంతా సర్వనాశనం అయిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డోర్నకల్ నియోజకవర్గంలో 256 బూత్ కమిటీలు ఉండగా అందులో 2568 మంది నా సైన్యం ఉన్నారని పేర్కొన్నారు. వారంతా ఒక్కరు 50 ఓట్లు తెచ్చిన నాకు లక్ష ఇరవై వేల ఓట్లు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే గత 15 సంవత్సరాలుగా నేను 200 మంది సాఫ్ట్వేర్ కంపెనీలు ఉద్యోగం కల్పించినట్లు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో లేక ఎస్సీ ఎస్టీ విద్యార్థులు విద్యకు దూరమవుతున్నట్లు పేర్కొన్నారు. స్థానిక రైతులకు ప్రయోజనం చేకూర్చేలా పామాయిల్ ప్లాంట్లను ఏర్పరచినట్లు తెలిపారు. రైతులకు మంచి ధర ఇచ్చేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తానని తన భవిష్యత్తు భరోసా పత్రం ద్వారా తెలిపారు. అనంతరం మండల ఇన్చార్జులకు ట్యాబ్‌లను అందజేశారు. ఇంకా ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డివై గిరి, జెర్రిపోతుల రంగన్న గౌడ్, రాష్ట్ర ఇంచార్జ్ ఉపేందర్, మండల ఇన్చార్జులు ఎడెల్లి వెంకన్న, కారంపొడి వెంకటేశ్వర్లు, ప్రకాష్, ఐలేష్, తదితరులు ఉన్నారు.

శరత్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శరత్ హాస్పిటల్ హన్మకొండ వారి ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం నిర్వహించబడతుందని సర్పంచ్ తెలిపారు. కంటి వైద్యం చేయడంతో పాటు ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ వర్తిస్తుందని, ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల తనిఖీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలను శనివారం తహసిల్దార్ లక్ష్మి రాజయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న ఆహారం, వసతులను పరిశీలించారు అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న ఆహారం వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు పాఠశాలను తనకి నిర్వహించి పరిస్థితులను ఉన్నతాధికారులకు వివరించనున్నామని అన్నారు. గణితం బోధించడానికి ఉపాధ్యాయుడు లేడని విద్యార్థులు తెలపడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోహాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ శ్రీపతిబాపుకు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ (బాలుర) పాఠశాల ఉపాధ్యాయ బందం సర్పంచ్ శ్రీపతిబాపుని శనివారం ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహూకరించారు.జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా మహాదేవపూర్‌ను తీర్చిదిద్దిన తీరును ప్రశంసించారు. సర్పంచ్ కృషి ఫలితమే గ్రామంలో మార్పు వచ్చిందని అన్నారు. సాధించాలనే పట్టుదలనే గ్రామాన్ని ప్రగతి పథంలో ముందంజలో నిలబెట్టాలని అన్నారు. ఇదే ఉత్సాహంతో పనిచేసి గ్రామాన్ని మరింత అబివృద్ధిలోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆకుల అశోక్, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, సక్కరాం, రాజునాయక్, ప్రవీణ్ రెడ్డి, అనిల్ మరియు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు బీసీ సంఘాల సంక్షేమ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

బిసి సంఘాల సంక్షేమ కమిటీని నేడు ఎన్నుకుంటున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇంఛార్జి విజయ గిరి సమ్మయ్య కాటారం డివిజన్ యాదవ సంఘం అధ్యక్షుడు ఆత్మకూరి స్వామి లు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కష్ణయ్య ఆదేశాల మేరకు బిసి కుల సంఘాలను బలోపేతం చేస్తూ ప్రజల సంక్షేమానికి పాటుపడేలా కార్యాచరణ చేపట్టడానికి కమిటీ ఎన్నుకోనున్నట్లు తెలిపారు. కమిటీ ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి బీసీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బయోలాజికల్ సంస్థలు పరిశోధన విద్యార్థులకు చాలా అవకాశాలు కల్పిస్తున్నాయి

ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ సతీష్ కుమార్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వడ్డేపల్లి హనుమకొండ పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల స్వయం ప్రతిపత్తిలో శనివారం లైఫ్ సైన్స్ మొదటి సంవత్సరం విద్యార్థులకు లైఫ్ సైన్స్ కోర్సులపై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి అధ్యక్షతన జరిగినది. దీనికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎన్ఐటి ప్రొఫెసర్ సతీష్ విశిష్ట అతిథిగా జి డబ్ల్యూ ఎం సి హార్టికల్చర్ హెడ్ రమేష్ విచ్చేశారు. ఎన్ఐటి ప్రొఫెసర్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ నేటి కాలంలో లైఫ్ సైన్స్ విద్యార్థులకు అనేక అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలంటే సబ్జెక్టుకు సంబంధించిన అవగాహన ఉండాలని పరిశోధనా అవకాశాలను అందిపుచ్చుకోవడానికి గాని కష్టపడాలని అనేక బయోలాజికల్ సంస్థలు పరిశోధన విద్యార్థులకు చాలా అవకాశాలు ఇస్తున్నాయని అన్నారు. విద్యార్థులందరూ సర్టిఫికెట్ కొరకు కాకుండా సబ్జెక్టులలో నాలెడ్జ్ సంపాదించాలని కోరినారు. ఎంత విద్యావంతుడైన సంస్కారం లేకపోతే తల్లిదండ్రులతో పాటు వ్యవస్థకు కష్టాలు కలుగుతాయని తెలిపినాడు విశిష్టా తిథిగా విచ్చేసిన రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలో డిగ్రీ స్థాయి ఎంతో విలువైనదని ఈ వయసులో విద్యార్థినులు ఎంతో క్రమశిక్షణతో ఏకాగ్రతతో చదివితే ఉద్యోగాలు కోకొల్లలుగా ఉంటాయని నేటి కాలంలో జ్ఞానము మీదనే ఉద్యోగులబ్ధి అనేది ఆధారపడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుహాసిని అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. పార్వతి పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. రామకృష్ణారెడ్డి మరియు డాక్టర్ జి రేణుక ఇతర అధ్యాపకుల బందం విద్యార్థినులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆపదలో ఉన్నవారికి సహాయం అందించాలనే లక్ష్యంతో తమ్ముని జ్ఞాపకార్థం సుమన్ ట్రస్ట్ ను స్థాపించి తమకు తోచిన సహాయం అందిస్తున్న ట్రస్టు వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ యూత్ నాయకులు కలకోట్ల రాజేష్ జ్యోతి దంపతులు మరోసారి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన కలకోట్ల నర్సయ్య అకాల మరణం చెందగా ఆయన కుటుంబానికి సుమన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కలకోట్ల రాజేష్ జ్యోతి దంపతులు శనివారం రూ.5 వేల నగదు ను అందించి ఔదార్యం చాటుకున్నారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఉంటామని భరోసానిచ్చారు.ఆపదలో ఉన్న పేదవారికి తమకు తోచిన సహాయం అందిస్తామని తెలిపారు.

మీ పిల్లలను నిత్యం బడికి పంపించండి

చదువు నేర్పే బాధ్యత మాది: జెడ్పిహెచ్ఎస్ వేలేరు హెచ్ఎం జి.రాజన్న



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలలో ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయుల ఆధ్వర్యంలో పేరెంట్ టీచర్స్ మీటింగ్ శనివారం నిర్వహించారు. జెడ్పిహెచ్ఎస్ వేలేరు లో జరిగిన సమావేశంలో హెచ్ ఎం జి. రాజన్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లా డుతూ మీ పిల్లలను నిత్యం బడికి పంపించండి, చదువు నేర్పే బాధ్యత మాది అని తెలిపారు. పిల్లలయెడల తల్లులే మొదటి గురువులని వారిని ప్రభుత్వం అందించిన పుస్తకాలు, నోటు బుక్స్ , పరిశుభ్రమైన దుస్తులతో ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా తల్లితండ్రులు చొరవ చూపాలని వారి అభ్యసన ప్రక్రియపై ఉపాధ్యాయులను సంప్రదించవచ్చని తెలిపి మనమందరం కలిసి విద్యార్థుల అభివద్ధికి పాటుపడతామని కోరారు. అనంతరం హెచ్ ఎం రాజన్నను పెరెంట్స్ గుండు సాంబరాజు తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో సిఆర్పిలు మొగిలిచెర్ల శ్రీనివాస్, వెంకటేశ్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

శాలపల్లిలో మహాఅన్నదానం



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలం శాలపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా గణపతి మండపం వద్ద ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బండి అభిలాష్, భార్గవ్, హరికష్ణ , కిరణ్, ప్రవీణ్ , వివేక్, వర్ధన్,, అన్నదానం దాతలు కూరపాటి సదాన ందం- భాగయమ్మ, కూరపాటి శ్రీరామ్- రామ, కన్నబోయిన అనిల్- హరిశ,, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అన్ని దానాలకెల్ల అన్నదానం ఎంతో శ్రేష్టం: సీఐ రవిరాజు

నవతెలంగాణ-ఆత్మకూర్

అన్ని దానాలకెల్ల అన్నదానం ఎంతో శ్రేష్టమని..భక్తి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేయడం వల్ల దైవానుగ్రహం లభిస్తుందని స్థానిక సిఐ రవి రాజు అన్నారు.శనివారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి వేద పండితులు ఆరుట్ల కేశవమూర్తి ఆధ్వర్యంలో ఆత్మకూరు సిఐ రవిరాజ్, ఎస్సై రాజేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని సిఐ రవి రాజు ప్రారంభించారు.కోరి కొలిచే వారికి కొంగుబంగారం వినాయకుడని సిఐ అన్నారు. ఈ వేడుకల్లో గూడెప్పాడ్ గ్రామస్తులు,భక్తులు,పోలీస్ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యారం బోర్డుల పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు

వనమాల కనపర్తి గ్రామంలో వినాయకుని మండపాల వద్ద ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆరూరి విశాల్ అధ్వర్యంలో శనివారం 8 క్యారంబొర్డు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ యువత గట్టుమల్లు ఫౌండేషన్ కు కతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా డాక్టర్ సౌందర్య వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-పరకాల

విద్యావేత్త ,వైద్యులు ప్రజాసేవ ధ్యేయంగా ఎన్నడు ముందుండే డాక్టర్ సిరంగి సౌందర్య వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి అధ్యక్షతన జరగగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మొలుగురు బిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరంగి సౌందర్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందించేవారని అన్నారు. పరకాల చుట్టూ ప్రాంతాల ప్రజలకు డాక్టర్ సౌందర్య సామాజికంగా ఎంతో సేవలు అందించడం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ,గురు ప్రసాద్, మేఘనాథ్, సోమ రాజ్ ,తిరుపతి ,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే తల్లి బిడ్డలు క్షేమం

నవతెలంగాణ-చెన్నారావుపేట

పోషకాహారంతోనే తల్లి బిడ్డలు క్షేమమని సర్పంచ్ తూటి పావని రమేష్, సూపర్వైజర్ రాధా అన్నారు. మండల కేంద్రంలోని అక్కల్ చేడ గ్రామ పరిధిలో నీ హర్య తండా అంగన్వాడీ టీచర్ స్వరూప రాణి ఆధ్వర్యంలో పోషణ్ మహోత్సవాన్ని పురస్కరించుకోవాలని పోషకా హార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ తూటి పావని రమేష్ మాట్లా డుతూ, అంగన్వాడి కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న చిరుధాన్యాలు, పోషకాహార పదా ర్థాలను గర్భిణీ స్త్రీలు, పిల్లలు క్రమం తప్పకుండా తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కవిత,సరిత, ఆయాలు,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పఠనంతో విద్యార్థుల్లో మెరుగుదల

నవతెలంగాణ-మట్టెవాడ

విద్యార్థుల్లో దాగి ఉన్న సుజనాత్మకతను వెలికి తీసేందుకే భగవద్గీత పటన పోటీలు నిర్వహించినట్లు గోపాలస్వామి గుడి అభివద్ధి కమిటీ సభ్యులు రమేష్ పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని గోపాల స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు భగవద్గీత పటన పోటీలు శనివారం నిర్వహించారు. 15 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని భగవద్గీత పట్టణం చేశారు. పోటీలలో గెలుపొందిన వారికి నిర్వాహకులు బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా భగవద్గీత పటన పోటీ నిర్వాహకులు రమేష్ గోపాలచార్యులు మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నప్పటినుండే భగవద్గీత పాటించటం ద్వారా సజనాత్మక పెరుగుతుందని ఆ ఉద్దేశంతో గణపతి నవరాత్రి ఘనంగా నిర్వహిస్తూ తుల మధ్య భగవద్గీత పటన పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు కోట నవీన్, ఇరుకుల రమేష్ ,శ్యాంసుందర్, భాస్కర్, రజినీకాంత్ ,వివిధ పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సర్వాయిపేటలో ఐసీటీసీ క్యాంప్

నవతెలంగాణ-పలిమెల

పలిమెల మండలం సర్వాయిపేటలో శనివారం రోజున మహదేవపూర్ ఐసిటిసి కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ టెస్టింగ్ క్యాంపు నిర్వహించారు. అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సర్వాయిపేటలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జ్వర పీడితులకు మలేరియా, టైఫాయిడ్, హెచ్ఐవి, వైరస్ తదితర వ్యాధుల నిర్ధారణకు గాను రక్త పరీక్షలను నిర్వహించారు. ఐసిటిసి రక్త పరీక్షల శిబిరాన్ని సర్వాయిపేట సర్పంచ్ జనగామ సమ్మక్క ప్రారంభించారు. 36 మందికి రక్త పరీక్ష నమూనాలను ప్రయోగశాలలో పరీక్షల నిర్వహణకు సేకరించారు. ఈ కార్యక్రమంలో అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రఘురాం, మహదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్, ఐసిటిసి ల్యాబ్ టెక్నీషియన్ తెర్లుమద్ది శ్రీనివాస్, ఏఎన్ఎం పద్మాదేవి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, లింక్ వర్కర్ స్కీం ఓఆర్డబ్ల్యు సూపర్వైజర్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి, ఆశా కార్యకర్త సరస్వతి, అంగన్వాడి కార్యకర్త బి ఎలంద్ర, ఐకెపి కోఆర్డినేటర్ బి స్వామి, కరోబార్ సడవల్లి తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక రుద్రేశ్వర స్వామి దేవాలయంలో మహాఅన్నదానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఉత్కృష్ట గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ బిల్డర్ వేముల సత్యమూర్తి ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో ఆరవ రోజైన ఈరోజు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది. అన్నదాన కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేందర్ శర్మ సేవా సమితి సభ్యులు పులి రజనీకాంత్ రావుల సుదర్శన్ చీకటి ప్రకాష్ అశోక్ ఇంకా దేవాలయ సిబ్బంది మరియు సేవా సమితి సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

నవతెలంగాణ-శాయంపేట

గర్భిణీలు, తల్లులు, కిశోర బాలికలు ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ఆకుకూరలతో కూడిన పౌష్టికాహారం తీసుకున్నట్లయితే ఆరోగ్యవంతంగా ఉంటారని హెచ్ఎం అనిత అన్నారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషకాహార మాసం వారోత్సవాలను పురస్కరించుకొని పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. తల్లిపాలు, చిరుధాన్యాలు, బెల్లము, నువ్వులు, సజ్జలు, రాగులు, ఆరోగ్యలక్ష్మి అయిన పాలు, కోడిగుడ్ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సులోచన, ఏఎన్ఎం మమత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆశా కార్యకర్త రాణి పాల్గొన్నారు.

ఆడపిల్లలను అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో అవగాహన కార్యక్రమాన్ని జిల్లా మహిళా సాధికారత బందం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డి హెచ్ ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ హరిత మాట్లాడుతూ.ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, బాలికలను చదివిస్తే మహిళా సాధికారత సాధ్యమైతుందని పేర్కొన్నారు. స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసి సుజాత బాలికలకు బాల్య వివాహాలు, బాల కార్మికులు, గృహహింస చట్టం, చైల్డ్ లైన్, సఖి సెంటర్, భరోసా సెంటర్, హెల్ప్ లైన్ సెంటర్, 181, 100, 1098 వాటిపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, పాఠశాల అధ్యాపకులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల ద్వారానే పౌష్టికాహారం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ పైడిపల్లి సెక్టార్ పైడిపల్లిలో శనివారం జిల్లా పరిషత్ పాఠశాలలో సూపర్ వైజర్ లావణ్య ఆధ్వర్యంలో కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ విశ్వజా మాట్లాడుతూ చిరుధాన్యాల ద్వారానే పౌష్టికాహారం లభిస్తుందని, గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. రక్తహీనత పరీక్షలు నిర్వహించి హెచ్ బి ప్లేట్లెట్స్ తక్కువ ఉన్న పిల్లలను పి. హెచ్.సి కి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతం చేసి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సఖి కోఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ మహిళల భద్రత, రక్షణ గురించి హెల్ప్ లైన్ నంబర్ లపై అవగాహన కల్పించారు. అనంతరం పోషణ అభియాన్ ప్రతిజ్ఞ బేటీ బచావో బేటీ పడావో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జలజ, ఏఎన్ఎంలు యశోద, రాధిక ఏడబ్ల్యుటిపి బేబీ నిర్మల, కనకలక్ష్మి, సాంబలక్ష్మి, సునీత, భాగ్యమ్మ, వసంత, స్వరూప, శ్రీకళ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నెక్కొండలో ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

నవతెలంగాణ- నెక్కొండ

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం నెక్కొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం రాత్రి సామూహిక కుంకుమార్చనలు ఘనంగా సాగాయి. స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఆర్యవైశ్య సంఘం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ మహాకాళి, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహ సరస్వతి సమేత గౌరీ అమ్మవారిని పూజించి అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. మహాగణపతికి తొలుత పురుష సూక్త విధానంలో పూజలు జరిపి అనంతరంలో అమ్మవారిని కొలిచారు. స్థానిక అర్చక పురోహితులు బివియన్ శాస్త్రి, శ్రావణ శాస్త్రి,సహజల్ యోధన్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు జరిగాయి. అనంతరం నిత్య పూజా కార్యక్రమాన్ని దొడ్డ విజయకుమార్ కవిత, బొల్లం పూర్ణచందర్ రాధిక దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రతినిధులు తాటిపెల్లి సురేఖ, దొడ్డ కవిత, గన్ను లత, మారం సునీత, గోరంట్ల రాధ, తాళ్లూరి విజయ, దుర్గ, నంగునూరు ఉమారాణి, దొడ్డ సంధ్యారాణి, అనంతుల విశాలి, ఆర్యవైశ్య సంఘం నాయకులు దొడ్డ విజయ్, గోరంట్ల వెంకటనారాయణ, గన్ను సత్యం, దుబ్బ నాగరాజు, తాటిపల్లి శివకుమార్, తాళ్లూరి నరసింహస్వామి, కొణిజేటి బిక్షపతి, దొడ్డ నగేష్, నంగునూరి శివయ్య ,కొత్తపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలకు ప్రపంచ స్థాయి గుర్తింపు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

సమాజ శ్రేయస్సు కోసం లయన్స్ క్లబ్ వారు అందిస్తున్న సేవలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో పెద్దవంగర మండల నూతన కమిటీ ప్రమాణస్వీకానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లయన్స్ క్లబ్ ప్రముఖులు వెంకటేశ్వర్ రావు, వెంకట్ రెడ్డి, లక్ష్మి నరసింహా రావు, రాజేందర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సామాజిక సేవా దక్పథాన్ని అలవర్చుకోవాలని, ఇతరులకు తోడ్పాటు అందించాలని కోరారు. లయన్స్ క్లబ్ లో సభ్యులు కావడం నిజంగా గొప్ప వరంగా భావించాలని, భవిష్యత్ లో విస్తత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కాగా లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడిగా ఏదునూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర వెంకన్న, కోశాధికారిగా మొర్రిగాడుదుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిరణ్ కుమార్, వెంకన్న, శారదా, నాగవాణి, సరేష్, వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఈదురు ఐలయ్య, కేతిరెడ్డి సోమనసింహారెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, శ్రీరాం సుధీర్, సలిదండి సుధాకర్, బానోత్ సోమన్న, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, శ్రీధర్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

తుడుం దెబ్బ మండల అధ్యక్షులుగా లింగాల కిరణ్ కుమార్

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల తుడుం దెబ్బ మండల అధ్యక్షులుగా లింగాల కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పోనక వీరస్వామి ఎన్నుకున్నట్లు తుడుం దెబ్బల జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య తెలిపారు శనివారం మండల కేంద్రంలో ఎన్నిక జరిగినట్లు పేర్కొన్నారు నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఆదివాసి హక్కుల చట్టాల అమలు కోసం ఎల్లవేళలా పనిచేస్తూ గూడూరు మండలంలోని ఆదివాసి ప్రజలను చైతన్యం చేస్తూ ఆదివాసి ప్రజల సమస్యలను పరిష్కారం దిశ వైపు తుడుందెబ్బ సంఘం బలోపేతానికి కషి చేస్తా అన్నారు ఉపాధ్యక్షులుగా ఈసం మల్లికార్జున్ కార్యదర్శిగా తురస నరేష్ లను నియమించారు

విష జ్వరాలతో కొట్టుమిట్టాడుతున్న పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి గ్రామ లో ఎంపిటిసి-2 రజిని కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ప్రజలు అకాల వర్షం వలన విష జ్వరాలు విజ్రంబిస్తూన్న గ్రామ ప్రజలు దోమల బారిన ఆసుపత్రుల పాలవుతున్న కొంతమంది ప్రజలు చావు బ్రతుకుల మధ్యలో పోరాడుతున్న కనీసం గ్రామంలో మురికి కలువులను ,వాడలను శుభ్రం చేయించకుండా పాలన చేస్తున్నారు. గ్రామ ప్రజా ప్రతినిధులకు ఎన్నోసార్లు విషయం తెలియజేసినప్పటికీ ప్రజల ఆరోగ్య విషయంలో ఏలాంటి బాధ్యతలు మరియు నివారణ, పారిశుద్ధ్య పరిశుభ్రత లేక ప్రజలు దోమల కాటుకు గురై డెంగ్యూ జ్వరాల తో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నరు. గత ఆరు నెలల నుండి దోమల నివారణ "క్లోరిన్" అనే మందును స్ప్రే చేయమని అధికార ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పిన చేయడం లేదని ఇప్పటికైనా ప్రజల పాలన ఆరోగ్యాల సమస్యల గురించి పరిశోధన చేయాలని అన్నారు.

ఘనంగా వినాయకుని నిమజ్జనం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో ఫోటో వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు కడారి రమణ తెలిపారు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఫోటోషాప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ కు 5 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి శనివారం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మహారాజ్ జై అంటూ గణేష్ బొప్పా మరియా అంటూ వీధులలో ఊరేగించుకుంటూ వెళ్తున్న క్రమంలో గ్రామస్తులు మొక్కిన ముక్కులు చెల్లించుకుంటూ నూతన కోరికలు కోరుకున్నారని అన్నారు అనంతరం బ్రాహ్మణ కొత్తపెల్లి నెల్లికుదురు మధ్యలో ఉన్న ఆఖరి వాగులో నిమజ్జనాన్ని చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు ఉపాధ్యక్షులుబొమ్మన బోయిన శ్రీకాంత్ యాదవ్,కోశాధికారిసింగరంనాగేంద్ర ప్రసాద్,గౌరవ అధ్యక్షులు అండెం శ్రీధర్,నరేష్,నరసింహ,దుడ్డేల వెంకన్న,విశ్వనాధ్,హరీష్‌బీ వెంకటేష్ ,అశోక్,తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు సాయం చేయడానికి నిరంతరం కృషి

నవతెలంగాణ-గార్ల

నియోజకవర్గ పరిధిలో ఉన్న నిరుపేదలకు చదువు, వైద్యం,ఆర్థిక వేసులు బాటు కల్పించి సహకారం అందించి అందుకునేందుకు కషి చేయనున్నట్లు ఇన్ కాం ట్యాక్స్ డిపార్ట్మెంట్ మాజీ అధి కారి గంగావత్ రాంసింగ్ నాయక్ తెలిపారు. స్దానిక కష్ణ తార ఫంక్షన్ హల్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ ఇంటి పక్కన ఉన్న వాటితోపాటు, కనీసం కుటుంబ సభ్యులకు ఆపద వస్తే ఆదుకునే పరిస్థితులు లేని నేటి ఆధునిక సమాజంలో నిరుపేద అభాగ్యులకు అండగా నిలుస్తూ ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామానికి చెందిన రాంసింగ్ ఇప్పటికే మండలంలోని పెద్ద కిష్టాపురం, చిన్న కిష్టాపురం పరిసర గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురికి విద్య, వైద్యం కోరకు, పలు దేవాలయాలకు, కామేపల్లి మండలంలోని గోవింద్రాల గ్రామంలో కొన్ని కుటుంబాల కు సైతం ఆర్థిక సహాయం అందించి అయా కుటుంబాలకు భరోసా గా నిలిచినట్లు తెలిపారు. క్లిష్టమైన పరిస్థితులలో ఉండి, నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి శాయ శక్తులా సహాయ సహకారాలు అందించి ప్రజా సేవా చేయడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు టీ షర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులకు గూడూర్ ఒలంపిక్ అసోసియేషన్స్ అధ్యక్షుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రేగ పాపయ్య, శుక్రవారం టీ షర్టులను బహుకరించారు 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించబోతున్న 2023 24 జోనల్ స్థాయి క్రీడోత్సవాల్లో సందర్భంగా మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులందరికీ టీ షర్టులను బహుకరించడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయులు పాపయ్యను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, నిర్మల ,లక్ష్మి, వెంకటేశ్వర్లు రావు, వెంకటేశ్వర్లు, దేవేందర్, భారతి ,సదర్ లాల్, నగేష్, శ్రీను, భారత్ లు పాల్గొన్నారు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు చేపడతాం

నవతెలంగాణ-నెల్లికుదురు

అంగన్వాడి టీచర్ల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించకుంటే ఉద్యమాలు చేయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలీసు బ్యూరో చైర్మన్ ఆశోదా భాస్కర్ మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ సిఐటియు మండల కార్యదర్శి సిపిఐ జిల్లా పనివారాల సంఘం అధ్యక్షుడు వెంకన్న గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని అంగన్వాడి టీచర్లు ఆయాలు చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని శనివారం నాటికి 13వ రోజుకు చేరుకున్న సందర్భంగా జాతీయ మాల మహానాడు సంఘీ భావం తెలిపి వారు మాట్లాడారు అనంతరం అంగన్వాడి టీచర్లు ఆయాలు కలిసి అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ లక్ష్మీ నరసమ్మ సరస్వతి మాధవి కవిత వీరలక్ష్మి వెంకటలక్ష్మి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై పురుగు మందుల విక్రయాలు

నవతెలంగాణ-నర్సింహులపేట

ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి 563పై నర్సింహులపేట మండలంలోని వంతడుపుల క్రాస్ రోడ్డు వద్ద పురుగు మందులను అంగట్లో చేపలు అమ్మినట్లుగా అమ్ముతున్నారు. శనివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు టూవీలర్ పై వచ్చి ఆర్గానిక్ మందుల పేరుతో రశీదులు లేకుండానే అమ్మకాలు కొనసాగిస్తున్నారు. కొంతమంది వ్యక్తులకు అనుమానం రావడంతో ఆ వ్యక్తులను నిలదీశారు. ఆ కేటుగాళ్ళు పొంతన లేని సమాధానాలు చెప్పడం తో పాటు రశీదులు ఇవ్వక పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి మందులు అమ్మేవారిని పీసీకి తరలించినట్లు సమాచారం. వ్యవసాయ శాఖ అధికారులను "నవతెలంగాణ" సంప్రదించగా రశీదులు లేకుండా పురుగు మందులు అమ్మడం నేరమని, వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని నాంచారి మడూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి తల్లి చనిపోవడంతో మాజీ ఎమ్మెల్యే ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ సుధాకర్ రావు శనివారం పరామర్శించారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి ,యాకయ్య ,ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, కష్ణమూర్తి, నరేందర్ రెడ్డి, ఇమ్మడి రాము, మాజీ కోఆప్షన్ నెంబర్ యాకూబ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీయే లక్ష్యంగా పని చేయాలి: మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర



రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీయే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాశం ఉప్పలయ్య తదితరులు మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ షర్ఫీద్దీన్, సీనియర్ నాయకులు దుంపల వేణు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి ఎర్రబెల్లి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కషి చేస్తుందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, దేశంలోనే తెలంగాణ అగ్రభాగాన నిలిచిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. వారికి రాబోయే రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిలకర సైదులు, వెంకటరమణ, బ్రహ్మయ్య, దేవేందర్, ధర్మ పాల్, సోమయ్య, ఈశ్వర్, పాశం రమేష్, పరశు రాం, రాము, లక్ష్మణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు: మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రశాంత వాతావరణంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా గణేష్ నిమర్జనం ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ సరస్వతి అన్నారు. శనివారం స్థానిక పెద్ద చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ఏర్పాట్లకు అన్ని పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు, ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్ర జరిగే రహదారులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. శోభాయాత్ర మార్గంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడతామని, చెరువులో గుంతలను డోజర్ సాయంతో లెవెల్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో టిఎల్ఎఫ్ మీటింగ్ లో మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణకు బర్తన్ బ్యాంకులు (స్టీల్ ప్లేట్స్) వినియోగించాలని స్వయం సహాయక సంఘాలకు జీవనోపాధి కల్పించడంతోపాటు ప్లాస్టిక్ నిషేధించడంలో భాగంగా 16 వార్డులకు నాలుగు వార్డులలో బర్తన్ బ్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేట్ ఫంక్షన్లు, సామాజిక మతపరమైన కార్యక్రమాల ద్వారా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా ఈ బ్యాంకు ద్వారా స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు, స్పూన్లు, బర్ధన్ బ్యాంకులో ఉండాలని అన్నారు. లీఫ్ ప్లేట్స్, పేపర్ గ్లాసెస్, జ్యూట్ బ్యాగ్స్ తయారు చేయాలని సూచించారు. ఇలా చేయడం వలన 100 శాతం ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, టీ ఎల్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడికి శాలువాతో ఘనంగా సత్కరించినట్లు ఆ పార్టీ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తో కలిసి సమావేశాన్ని శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి కి ఎదెళ్ల యాదవ రెడ్డి ఎంత కషి చేశాడని అన్నారు అందరిని కలుపుకొని ముందుకు సాగాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని కులాలకు న్యాయం జరిగిందని అన్నారు కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర అభివద్ధి జరుగుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు ఇండ్లు గ్యాస్ విద్యుత్తు ఇతర అన్ని అందుబాటులో ఉండి పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలకు తప్ప చేతులకు లేదని అన్నారు మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చెందారు అనంతరం నూతన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ నాకు కట్టబెట్టినది పదవి కాదు అని ఒక బాధ్యత అని పార్టీ అభివద్ధికి నిరంతరం కషి చేస్తానని అన్నారు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పూర్తిస్థాయిలో అందరి కలుపుకొని సహకారం అందిస్తామని అన్నారు నాకు ఈ పదవి కట్టబెట్టిన మండల జిల్లా రాష్ట్ర నాయకులకు కతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో అధికారంలోకి తప్పక వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మండల అధికార ప్రతినిధి కుమ్మరి కుంట్ల మౌనేందర్. కిసాన్ సెల్ అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, జిల్లా నాయకుడు హెచ్ మల్లేష్ గుగులోత్ నరేష్ గడ్డం అరుణ్ కుమార్ హెచ్ రవి బత్తిని మల్లయ్య ఆకుల కొమురయ్య సట్ల యాకయ్య ఆకుల నరసయ్య తదితరులు పాల్గొన్నరు

ప్రతి మండల కేంద్రంలో డీలర్ల కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతి మండల కేంద్రంలో డీలర్ల కమ్యూనిటీ హాలు తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నట్లు డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు రాజేష్ గౌరవ సలహాదారులు డీలర్ మద్ది బుజ్జమ్మ వెంకటేశ్వర్లు తెలిపారు మండల కేంద్రం నుంచి డీలర్లు జిల్లా కేంద్రంలో నిర్వహించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించి డాక్టర్ సీతామహాలక్ష్మి తో కలిసి గణేష్ ను శనివారం వేడుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా డీలర్లు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలకు ఏమైనా సమస్య ఉంటే వారి పరిష్కారం కోసం మేము విధులు నిర్వహించేందుకు ప్రతి మండల కేంద్రంలో డీలర్ల సంఘానికి ప్రత్యేకమైన కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు ఈ కమిటీ హాలుకు మా వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతామాలక్ష్మి హామీ ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డీలర్లు వెన్నెల ఉప్పలయ్య తో పాటు కొంతమంది ఉన్నారు

విద్యార్థులను రాజకీయాలకు దూరంగా ఉంచటం ఒక కుట్ర

- యూనివర్సిటీల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను వినియోగించాలి
- కేంద్రీకృత చర్యలతోనే ఉన్నత విద్యా పరిరక్షణ సాధ్యం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థులను రాజకీయ భాగస్వామ్యానికి దూరంగా ఉంచటాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఒక కుట్రగా అభివర్ణించారు. దీని పర్యవసనాలు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో ప్రగతిపథంలో దూసుకెళుతోందని ఆయన అన్నారు. అయితే ఉన్నత విద్య వైద్యరంగాల్లో ఇంకా చేయాల్సింది చాలా ఉందని అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల అభివృద్ధి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను వినియోగించాలని ఆయన సూచించారు. సమాజ కేంద్రీకృత చర్యలతోనే ఉన్నత విద్యారంగాన్ని పరిరక్షించగలుగుతామని ఆయన నొక్కి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల అధ్యాపకుల మూడో సమావేశం శనివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఉన్నత విద్య సమకాలీన అంశాలు అనే అంశంపై బోయినపల్లి ముఖ్యవక్తగా ప్రసంగించారు. విద్యార్థులు అప్రెంటిషిప్ ల ద్వారా వాస్తవిక అనుభవాన్ని పొందేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ పీఎస్సీ మాజీ చైర్మెన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, టీఎస్ యుటీఏ అధ్యక్షులు ప్రొఫెసర్ జి.మల్లేశం, ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి (కేయూ), ప్రొఫెసర్ సీహెచ్. శ్రీనివాస్, ప్రొఫెసర్ గుంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఏ లోగోను వారు ఆవిష్కరించారు.

ఐసీడీఎస్ మంత్రి తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

- లేదంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం: పి.జయలక్ష్మి, ఎన్.కరుణకుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంగన్‌వాడీ సమ్మెను ఉద్దేశించి రాష్ట్ర ఐసీడీఎస్ మంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పి.జయలక్ష్మి (సీఐటీయూ) ఎన్.కరుణకుమారి (ఏఐటీయూసీ) తీవ్రంగా ఖండించారు. తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలనీ, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరపాలని వారు కోరారు. లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు. అంగన్ వాడీ ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరించామంటూ మంత్రి మాట్లాడటం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఆగస్టు 18న అదే మంత్రి చర్చలు జరిపి నిర్దిష్టంగా కొన్ని అంశాలపై హామీలను ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం చేసిన మోసాన్ని కప్పిపుచ్చి అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన సమ్మెపై దాడి చేయడం సరికాదని హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతుంటే ఆ అంశాన్ని పక్కన పెట్టి కేంద్రం చుట్టూ తిప్పాలని చూడటం సరైంది కాదని పేర్కొన్నారు. కేంద్రంతో సంబంధం లేకుండా అనేక రాష్ట్రాలు వారికి పలు సౌకర్యాలు అందిస్తున్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాల గురించి మాట్లాడే మంత్రి తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లోని అంగన్ వాడీ పర్మినెంట్ గురించి ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. రిటైర్ మెంట్ బెనిఫిట్లను రూ.4 లక్షలు ఇస్తున్న అస్సోం గురించి, రూ.3 లక్షలు ఇస్తున్న బెంగాల్ గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. సంక్షేమబోర్డుతో పాటు పెన్షన్ ఇస్తున్న కేరళ గురించి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇస్తున్న కర్ణాటక గురించి ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. అనేక రాష్ట్రాల్లో ఇస్తున్న వేతనాలను తక్కువగా చేసి చూపిస్తూ పచ్చి అబద్ధాలు మాట్లాడటం సరికాదని విమర్శించారు. 2018లో కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచితే ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఏమి పెంచలేదని చెప్పడం మంత్రి హెూదాలో సరైంది కాదని వారు విమర్శించారు.

మహిళా బిల్లుపై బీజేపీకి చిత్తశుద్ధి లేదు

- ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు లేవు
- టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీకి చిత్తశుద్ధిలేదని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ఆ బిల్లులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు లేవన్నారు. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అడిగితే బీజేపీ జవాబు చెప్పలేదని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ అధికార ప్రతినిధులు రియాజ్, హర్షవర్ధన్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. మహిళా బిల్లు ప్రవేశపెట్టిన ఘనత మాదే అన్నట్టు మోడీ ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎప్పుడో అమలయ్యే బిల్లును ఇప్పుడే అమలు చేస్తున్నట్టు హడావిడి చేస్తున్నారని విమర్శించారు.

జీవో 142ను రద్దు చేయాలి

- రేపు కలెక్టరేట్ల ముందు ధర్నాలు
- జీవో 142 రద్దు పోరాట కమిటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వైద్య ఆరోగ్య శాఖలోని జీవో 142ను రద్దు చేయాలని ఆ శాఖలోని డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్ల, అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పడిన 'జీవో 142 రద్దు పోరాట రాష్ట్ర కమిటీ' డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిటీ నాయకులు కే యాదానాయక్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జీవో రద్దు కోసం సోమవారం కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పోరాట కమిటీ సమావేశాన్ని శనివారం హైదరాబాద్‌లోని డైరెక్టర్ అఫ్ హెల్త్ కార్యాలయంలో నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సాయిరెడ్డి, శ్యాంసుందర్, వెంకటేశ్వర రెడ్డి, నెహ్రూచంద్, రాబర్ట్ బ్రూస్, రామలక్ష్మి, చంద్రప్రకాష్, పసియుద్దీన్, రాజశేఖర్, దేవ్‌సింగ్, ప్రసాద్, సత్యనారాయణ,సుదర్శన్, బలరాం, అనసూర్య, సుజాత, మహేల, రామేశ్వరి మాట్లాడుతూ...వైద్య ఆరోగ్య ఉద్యోగులకు, రాష్ట్ర ప్రజలకు, జీవో 142 గొడ్డలి పెట్టులాంటిదని తెలిపారు. దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేవారు. మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసం ఉండాలని సూచించారు. కానీ ప్రభుత్వం విడుదల జీవోలో అందుకు విరుద్ధంగా ఉందని తెలిపారు. క్షేత్ర స్థాయి సమాచారాన్ని, సలహాలను తీసుకోకుండా ఏకపక్షంగా ప్రభుత్వం జీవో విడుదల చేయటం తగదని హితవు పలికారు.

గుప్పెడు బాదం పప్పులతో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని జరుపుకోండి!

నవతెలంగాణ-హైదరాబాద్ : అమెరికన్ హార్ట్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు రోజువారీ అల్పాహారంగా 42 గ్రాముల బాదం తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. బాదం అల్పాహారంగా తీసుకోవటం వల్ల నడుము చుట్టుకొలత కూడా తగ్గుతుంది. మెరుగైన గుండె ఆరోగ్యాన్ని సాధించడంలో మొదటి అడుగు మెరుగైన ఆహార ఎంపికలు చేయడం. మీ కుటుంబానికి రోజువారీ ఆహారంలో కొన్ని బాదంపప్పులను జోడించడం మంచి అలవాటు, ఎందుకంటే అవి పోషకాలను కలిగి ఉంటాయి, ఆరోగ్యకరమైన అల్పాహారం కోసం మరియు గుండె ఆరోగ్యానికి సహాయపడతాయి. బాదంపప్పును తీసుకోవడం వల్ల LDL కొలెస్ట్రాల్ తగ్గుతుంది మరియు ఆరోగ్యకరమైన ఆహారంలో చేర్చబడినప్పుడు HDL కొలెస్ట్రాల్‌ను గణనీయంగా మెరుగుపరుస్తుంది. గుండె-ఆరోగ్యకరమైన జీవనశైలిని నడిపించడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రముఖ బాలీవుడ్ నటి, సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ "జీవనశైలి మార్పులు ఒకరి గుండె ఆరోగ్యంలో చాలా కీలక పాత్ర పోషిస్తాయని నేను గట్టిగా నమ్ముతున్నాను. దీన్ని దృష్టిలో ఉంచుకుని, నేను ఎల్లప్పుడూ సమతుల్యమైన, పోషకమైన ఆహారాన్ని తీసుకుంటాను. నేను ప్రతిరోజూ కొన్ని బాదంపప్పులను వర్కౌట్‌కు ముందు/తరువాత స్నాక్‌గా తీసుకుంటాను

మోడీజీ...ఈ ప్రశ్నలకు జవాబివ్వండి?

ఇంధన ధరల విధానం దోపిడీమయం

- లాభాలు దండుకున్న చమురు కంపెనీలు
- వినియోగదారులకు రిక్తహస్తం



న్యూఢిల్లీ : దేశంలో ఇంధన ధరలు స్థిరంగా పెరుగుతున్న నేపథ్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుతోంది. దీనికి అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు చమురు కంపెనీలు కూడా బాధ్యులే. ముడి చమురు ధరలు తక్కు వగా ఉన్నప్పుడు చమురు కంపె నీలు దానిని చౌకగా కొనుగోలు చేశా యి. ఆ తర్వాత వినియోగదారులకు ఒక్క రూపాయి కూడా బదిలీ చేయకుండా లాభాల మూటలు నింపుకు న్నాయి. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు కనిష్ట స్థాయిలో ఉంటే ప్రభుత్వమేమో ఇంధనంపై పన్ను పెంచి, తద్వారా ఖజానాను నింపుకుంది. చివరికి చమురు కంపెనీలతో పాటు ప్రభుత్వం కూడా ఇంధన వినియోగదారులకు కుచ్చుటోపీ పెట్టింది.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో రష్యా నుండి ముడి చమురును చౌకగా దిగుమతి చేసుకున్నప్పటికీ వినియోగదారులకు ఆ ప్రయోజనాలు దక్కలేదు. దీనివల్ల ఆహార ద్రవ్యోల్బణం మామూలుగానే ఉన్నప్పటికీ మొత్తంగా ద్రవ్యోల్బణ రేటు పెరిగింది. ఇప్పుడు ఆహార ద్రవ్యో ల్బణం కూడా పెరుగుతోంది. అది వేరే విషయం. అసలు దేశంలో ఇంధన ధరలను ఎవరు నిర్ణయిస్తారు ? ఈ ప్రశ్నకు సెంటర్ ఫర్ న్యూ ఎకనమిక్ స్టడీస్ (సీఎన్ఈఎస్) బృందం ఇచ్చిన సమాధానం ఏమిటంటే...

ఈ ప్రశ్నలకు బదులేది?

అంతర్జాతీయ చమురు ధరలు తగ్గినా, రష్యా నుండి చౌకగా ముడి చమురును దిగుమతి చేసుకున్నా ముడి చమురు దిగుమతి ధరల బిల్లులో కేంద్రానికి ఆర్థిక ప్రయోజనం ఎలా చేకూరింది? చమురు, గ్యాస్, పెట్రోలియం, పెట్రో కెమికల్ కంపెనీలు చౌకగా ముడి చమురును దిగుమతి చేసుకోవడం ద్వారా ఏ మేరకు లాభాలు దండుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది? ఆ కంపెనీలు పొందిన లాభాలలో కొంత మేరకైనా వినియోగదారులకు ఎందుకు బదిలీ చేయలేదు ? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సింది మోడీ ప్రభుత్వమే.

ఎక్సైజ్ సుంకాల రూపంలో...

మన దేశంలో చమురు దిగుమతులకు గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ స్థిరంగా పెరుగుతోంది. 2014-2022 మధ్యకాలంలో ముడి చమురు, ఇతర పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులు సుమారు మూడు రెట్లు పెరిగాయి. 2014 ఏప్రిల్‌లో రూ.78,281 కోట్ల విలువైన చమురు ఉత్పత్తులను దిగుమతి చేసుకోగా 2022 జూలైలో రూ.1,68,226 కోట్ల విలువైన చమురు ఉత్పత్తుల దిగుమతి జరిగింది. గత సంవత్సరం అంతర్జాతీయ చమురు ధరలు పడిపోయాయి. కానీ మన దేశంలో మాత్రం ప్రభుత్వం పన్ను విధానాన్ని ఉపయోగించి పెట్రోల్, డీజిల్ వంటి చమురు ఉత్పత్తుల ధరల పెంపును కొనసాగించింది. చమురు, పెట్రోలియం ఉత్పత్తులపై విధించే పన్నులు చిల్లర ధరలలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వీటి భారాన్ని వినియోగదారులు భరించాల్సిందే. ఉదాహరణకు రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72. లీటరు డీజిల్ ధర రూ.89.62. ఈ ధరలపై ఎక్సైజ్ సుంకం 36%గానూ, వ్యాట్ 31%గానూ ఉంది. 2021 అక్టోబర్‌లో ఇంధన ధరలు అధికంగా ఉన్నప్పుడు ఈ పన్నులు 54%, 49% వరకూ వెళ్లాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే వ్యాట్ కంటే కేంద్రానికి వెళ్లే ఎక్సైజ్ సుంకాలు అధికంగా ఉంటాయి. పెట్రోలియం రంగం నుండి ఖజానాకు చేరే ఆదాయంలో పెట్రోల్, డీజిల్‌పై విధించే ఎక్సైజ్ సుంకాలు 75-90% వరకు ఉంటున్నాయి.

2014 తర్వాత...

2002 వరకూ పెట్రోల్, డీజిల్ ధరలను అడ్మినిస్టర్డ్ ప్రైస్ మెకానిజమ్ నిర్ణయించేది. అనంతరం ఆ యంత్రాంగాన్ని రద్దు చేసినప్పటికీ ప్రభుత్వ రంగంలోని చమురు మార్కెటింగ్ కంపెనీలైన ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ వినియోగ దారుల ప్రయోజనాలను కాపాడుతూ వచ్చాయి. అయితే 2014 తర్వాత పరిస్థితి మారిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలకు అనుగుణంగా దేశీయ ప్రభుత్వ చమురు కంపెనీలు ఇంధన ధరలను రోజువారీగా నిర్ణయించడం మొదలు పెట్టాయి. కోవిడ్ సమయంలో ఇంధన ధరలు పెరగడంతో ఈ కంపెనీల లాభాలు కూడా బాగా పెరిగాయి. గ్యాస్ ధరల మాదిరిగానే పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలను మోడీ ప్రభుత్వం తొలుత అనుమతించింది. దీంతో ఇటు ప్రభుత్వ ఆదాయం, అటు కంపెనీల లాభాలు పెరిగాయి. ప్రభుత్వం ఇప్పటికే ఎక్సైజ్ సుంకాల రూపంలో అధిక ఆదాయాన్ని పొందింది. 2018 నుండి ఈ సంవత్సరం ప్రారంభం వరకూ చమురు ధరలలో వ్యత్యాసాలు ఉన్నప్పటికీ ద్రవ్యోల్బణం అధి కంగా ఉంది. అధిక పన్నులు, సెస్సుల కారణంగా ఇంధన ధరలు పెరగడంతో చమురు కంపెనీలు లబ్ది పొందాయే తప్ప వినియోగదారులకు ఒరిగిందేమీ లేదు.

గ్రూప్-1 మళ్లీ రద్దు

(మొదటిపేజీ తరువాయి)

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ జనార్దన్‌రెడ్డి బహిరంగంగా అంగీకరించినా రాష్ట్ర ప్రభుత్వం అందుకనుగుణంగా తగు చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ పీఏ ప్రవీణ్ లీకేజీకి ప్రధాన సూత్రధారిగా ఉన్న విషయం తెలిసిందే. ఇంకా విచారణ కొనసాగుతూనే ఉన్నది. అరెస్టుల పర్వం ఆగడం లేదు. అయినప్పటికీ టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, కార్యదర్శి, పాలక మండలి సభ్యులు ఇలా ఎవరిపైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. దీంతో రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, నిరుద్యోగులు ప్రభుత్వ తీరును తప్పుపడుతున్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అటకెక్కిన 80,039 కొలువుల భర్తీ

రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 80,039 పోస్టులను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా గతేడాది మార్చిలో ప్రకటించారు. అందులో ఒక్క పోస్టునూ భర్తీ చేయలేదంటే అతిశయోక్తి కాదు. దీన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయో అర్థమవుతున్నది. ఆ పోస్టుల్లో ఇప్పటి వరకు సుమారు 40 వేల కొలువుల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. అవి వివిధ దశల్లో ఉన్నాయి. రాతపరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి మెరిట్ జాబితా ప్రకటించి ఉద్యోగాలు మాత్రం ఇంకా ఇవ్వకపోవడం గమనార్హం. అంటే 80,039 పోస్టుల భర్తీ ప్రక్రియ అటకెక్కినట్టేనని తెలుస్తున్నది. దీంతో ప్రభుత్వ తీరు పట్ల నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యులను తొలగించాలి : సీపీఐ

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యులను వెంటనే తొలగించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీలో నమోదైన వారందరికీ అక్టోబర్ నుంచి రూ.3,016 నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరారు. టీఎస్‌పీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, అసమర్థత కారణంగానే రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దయ్యిందని విమర్శించారు. యువజన, విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు, రాజకీయ పార్టీలతో అఖిలపక్షం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రూప్-1 వివరాలు

నోటిఫికేషన్ విడుదల	: 2022, అక్టోబర్ 26
మొత్తం పోస్టులు	: 503
దరఖాస్తు చేసిన అభ్యర్థులు	: 3,80,081
రాతపరీక్షల వివరాలు	
పరీక్ష తేదీ	అభ్యర్థుల హాజరు
2022, అక్టోబర్ 16	2,85,916
2023, జూన్ 11	2,33,506

టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలి : విద్యార్థి, యువజన సంఘాలు

గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దులో ప్రభుత్వ, టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యాన్ని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, పీడీఎస్‌యూ, పీవైఎల్ విమర్శించాయి. నిరుద్యోగులకు రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, కోట రమేష్, కసిరెడ్డి మణికంఠరెడ్డి, వలీ ఉల్లా ఖాద్రీ, పెద్దింటి రామకృష్ణ, కె కాశీనాథ్, టి నాగరాజు, అనగంటి వెంకటేశ్, పుట్ట లక్ష్మణ్, కె ధర్మేంద్ర, నామాల ఆజాద్, కెఎస్ ప్రదీప్ వేర్వేరుగా ప్రకటన విడుదల చేశారు. కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. గ్రూప్-1 అభ్యర్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడిందని తెలిపారు. టీఎస్‌పీఎస్సీని తక్షణమే ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. చైర్మెన్ జనార్దన్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని కోరారు. నియామకాల ప్రక్రియను ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

హరీశ్వర్‌రెడ్డి మృతికి సీఎం సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్‌రెడ్డి మరణం పట్ల ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు సంతాపం ప్రకటించారు. పరిగి నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాభిమానం పొందిన సీనియర్ రాజకీయ నాయకుడని ఆయన సేవలను సీఎం కొనియాడారు. ప్రజలకు ఎంతో సేవ చేశారని తెలిపారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. హరీశ్వర్‌రెడ్డి కుమారుడు, పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కేసీఆర్ ఆదేశించారు.

పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత కొన్నేండ్లుగా పెండింగ్‌లో ఉన్న పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేనను శనివారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. పండితులు, పీఈటీల అప్‌గ్రెడేషన్ సమస్యకు సంబంధించి కోర్టు తుదితీర్పు వెలువరించినందున దాన్ని అనుసరించి ప్రస్తుతం ఉపాధ్యాయులకు జరుగుతున్న పదోన్నతుల షెడ్యూల్‌లోనే వారికి కూడా ప్రమోషన్లు కల్పించాలని సూచించారు. ఇందుకు మంత్రి అంగీకరించారని తెలిపారు. ఏర్పాట్లను త్వరగా చేయాలంటూ విద్యాశాఖ అధికారులను ఆదేశించారని పేర్కొన్నారు. 317 జీవో అమలు అనంతరం కోర్టు కేసులు, అక్రమ ఉత్తర్వులు తదితర కారణాల వల్ల రంగారెడ్డి, మేడ్చల్ సహా పలు జిల్లాల్లో ఉపాధ్యాయ ఖాళీలు పూర్తిగా లేకుండా పోవడంతో పదోన్నతులు, నిరుద్యోగులకు ఇబ్బంది కలుగుతున్నదని పేర్కొన్నారు. దీంతో ఈ జిల్లాలకు అదనపు పోస్టులను మంజూరు చేయాలని కోరారు.

సామాజిక, ఆర్థిక అసమానతలపై కలిసి పోరాడాలి

- మార్క్స్, అంబేద్కర్లు మన మార్గదర్శకులు పుస్తకావిష్కరణలో
- బీ.వీ.రాఘవులు, జే.బీ.రాజు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సామాజిక, ఆర్థిక అసమానతలపై కలిసి పోరాటం చేయాల్సిందేనని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీ.వీ.రాఘవులు, సీనియర్ అంబేద్కరిస్టు జే.బీ.రాజు అభిప్రాయపడ్డారు. లాల్-నీల్ మైత్రి వేదిక ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మార్క్స్-అంబేద్కర్ మన మార్గదర్శకులు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. మొదటి ప్రతిని ఎంసీపీఐ (యు) ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ్ పరివార్ శక్తుల మనువాద పోకడలు, ఫాసిజం ప్రమాదం ఎదుర్కొనేందుకు మార్క్సిస్టులు, అంబేద్కరిస్టులు నేటితరంలో చైతన్యం పెంచాల్సిన అవసరముందని తెలిపారు.

బీ.వీ.రాఘవులు మాట్లాడుతూ కుల, వర్గ వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులతో పాటు అన్ని రకాల అణచివేతల వ్యతిరేక పోరాట శక్తులతో ఐక్యంగా ముందుకెళ్లాలని సూచించారు. లాల్-నీల్ మైత్రి భావన మంచిదనే అభిప్రాయం వ్యక్తం చేస్తూనే అదే సమయంలో అణచివేతకు గురవుతున్న వారంతా మన మిత్రులేనని తెలిపారు. అణచివేత, దోపిడీ వ్యవస్థలకు పరస్పరం సంబంధం కలిగి ఉన్నాయనీ, దోపిడీ వ్యవస్థలు కులాన్ని అంతం కాకుండా కాపాడుతున్నదని తెలిపారు. పితృస్వామిక వ్యవస్థను నిర్మూలించకుండా కులవ్యవస్థను నిర్మూలించలేమని తెలిపారు. అందుకే కుల, వర్గ వ్యవస్థలకు వ్యతిరేకంగా రెండు పోరాటాలు కొనసాగాల్సిందేననీ, ఆయా సందర్భాలను బట్టి పోరాటాల ప్రాధాన్యతలుంటాయని వివరించారు. కారంచేడు లాంటి సందర్భాల్లో కులవ్యవస్థపై, సమ్మె జరిగే సందర్భాల్లో వర్గపోరాటం ప్రాధాన్యతగా ఉంటుందని ఉదహరించారు.

బీజేపీని ఓడించడం చిన్న మజిలీ అన్నారు. మనువాదాన్ని ఓడించేందుకు దీర్ఘకాలిక పోరాటం గురించి ఆలోచించాలని సూచించారు. ఆర్ఎస్ఎస్‌పై పోరాటం అంత సులభమేమి కాదనీ, దాని ప్రభావం దక్షిణాది కన్నా ఉత్తరాదిలో చాలా ఎక్కువగా ఉన్నదని తెలిపారు. విప్లవం రావాలంటే కుల, పితృస్వామిక వ్యవస్థలపై పోరాటం తప్పనిసరి అని రాఘవులు తెలిపారు. వాటిని విస్మరించి వర్గపోరాటం సాధించలేమనీ, రెండూ మిళితంగా సాగాల్సిందేన్నారు.

జే.బీ.రాజు మాట్లాడుతూ అణగారిన వర్గాల విముక్తికి అంబేద్కర్, మార్క్స్ ఇద్దరూ అవసరమని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో విప్లవం సాధించడానికి కులం పెనుభూతంలా అడ్డుపడుతున్నదన్న అంబేద్కర్ మాటలను ఉటంకించారు. అంబేద్కర్ ఏనాడూ మార్క్సిజాన్ని గానీ, కమ్యూనిస్టులను గానీ వ్యతిరేకించలేదని తెలిపారు. కమ్యూనిస్టులతో కలిసి అంబేద్కర్ పోరాడిన సందర్భాలున్నాయని గుర్తుచేశారు. వర్కర్ల హక్కుల పోరాటంలో వారివురు కలిసి పోరాడారని తెలిపారు. సోషలిస్టులతో కలిసి అంబేద్కర్ తన చరమాంకంలో పార్టీ పెట్టాలని ప్రయత్నించారన్నారు.

పాలక వర్గాలు మళ్లీ మనువును, గోల్వాల్కర్‌ను తెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం మార్చే పెనుప్రమాదం ఆపాలంటే మార్క్సిస్టులు, అంబేద్కరిస్టులు కలిసి పోరాడాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ సభలో మద్దికాయల అశోక్ ఓంకార్, ప్రొఫెసర్ కాశీం, గాదె ఇన్నయ్య, ఎంసీపీఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదెపల్లి రవి, టీపీఎస్కే అధ్యక్షులు జి.రాములు, బీసీ సాధికారత నాయకులు ఇంద్రవెల్లి రమేష్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడారు. కార్యక్రమంలో పుస్తక ఆవిష్కరణ కమిటీ సభ్యులు నల్లా సూర్యప్రకాష్, బొజ్జా భిక్షమయ్య, వనం సుధాకర్ పాల్గొన్నారు. చంద్రశేఖర్ లాల్-నీల్ మైత్రి వేదిక ఆవిర్భావం, ఆవశ్యకత, ఉద్దేశాలను వివరించారు.

తమ శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రదర్శించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

నవతెలంగాణ-వరంగల్ : నేటి విద్యార్థులలో అసాధారణ ప్రతిభ వుంది. చేయాల్సిందల్లా వారి ప్రతిభకు మెరుగులద్దటం, వారి నైపుణ్యం ప్రదర్శించుకునే వేదిక అందించటం. అలాంటి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నైపుణ్యాలు, అత్యుత్తమ ఆలోచనలను ప్రదర్శించేందుకు వేదికగా వరంగల్ లో నిర్వహించిన NXplorers కార్నివాల్ నిలిచింది. బయో గ్యాస్ ను వంట చేసుకోవటానికి మాత్రమే కాదు, విద్యుత్ గా కూడా మార్చవచ్చు అని కాజీపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే (MJP) స్కూల్ (బాలికలు) చూపితే, పెద్దాపూర్‌లోని MJP(గర్ల్స్) స్కూల్‌చే అభివృద్ధి చేయబడిన తరగతి గది హెచ్చరిక అలారం వ్యవస్థ, ఆ విద్యుత్ ని ఎలా ఆదా చేయవచ్చో చూపింది. MJP (బాయ్స్), కమలాపూర్ తీర్చి దిద్దిన సేంద్రీయ నీటి శుద్ధీకరణ ప్రాజెక్ట్ కార్న్ కాపర్ ను ఉపయోగించి సేంద్రీయ నీటి శుద్ధీకరణను చూపితే, మరిడ్‌పెడలోని MJP స్కూల్ నుండి సోలార్ డ్రిప్ ఇరిగేషన్ మోడల్‌ను ప్రదర్శించింది. ఇవేనా వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగాం మరియు భూపాలపల్లి వంటి ఐదు జిల్లాలకు చెందిన పలు MJP ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 146 మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులు స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు గణితం) విభాగంలో తమ వినూత్న ఆలోచనలను ఇక్కడ ప్రదర్శించారు. వందలాది ఎంట్రీల నుండి ఎంపిక చేయబడిన మొత్తం 48 "మార్పు ప్రాజెక్ట్‌లు" ఇక్కడ ప్రదర్శించబడ్డాయి.



మహిళలంటే కాంగ్రెస్‌కు చులకన

- తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళలంటే కాంగ్రెస్ పార్టీకి చులకన అని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ విమర్శించారు. తెలంగాణకు చెందిన ఆ పార్టీ ఎంపీలు మహిళా బిల్లు సమయంలో ఓటేయలేదని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లను కల్పించాలంటూ సీఎం కేసీఆర్ ప్రధాని మోడీకి గతంలో లేఖ రాశారని తెలిపారు. ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత దేశంలోని అన్ని పార్టీలకూ లేఖలు రాసి... ఆ బిల్లుకు మద్దతు కూడగట్టారని వివరించారు. కాంగ్రెస్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించిందని తెలిపారు. పార్లమెంటులో బిల్లుపై ఓటింగ్ జరిగినప్పుడు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఓటేయకుండా దొడ్డిదారిన బయటకు వెళ్లిపోయారని విమర్శించారు.

ఆ ముగ్గురూ నమ్మక ద్రోహులు : దాసోజు శ్రావణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎంపీలైన ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహిళలకు నమ్మకద్రోహం చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ దాసోజు శ్రావణ్ విమర్శించారు. వారు మహిళా బిల్లుకు ఓటేయకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహిళలను ఓట్లడిగే నైతిక హక్కును వారు కోల్పోయారని తెలిపారు. మహిళా లోకానికి వారు తక్షణం క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

27న రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ పర్యాటక ఉత్సవాలు

మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ఈనెల 25, 26, 27 తేదీల్లో హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే మహబూబ్‌నగర్‌లోని శిల్పారామంలోనూ, అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలోకల ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. శనివారంనాడిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం రోజున ఆ రంగంలో విశేష సేవలు అందించిన 37 విభాగాలకు అవార్డులు అందిస్తామన్నారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి చేపడుతున్న పలు కార్యక్రమాల్ని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, టూరిజం డైరెక్టర్ నిఖిల, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎమ్‌డీ మనోహర్ పాల్గొన్నారు.

సోనీ లివ్ లో అఖిల్ అక్కినేని యాక్షన్-ప్యాక్డ్ గూఢచర్య థ్రిల్లర్ 'ఏజెంట్'

నవతెలంగాణ-హైదరాబాద్ : గూఢచర్య థ్రిల్లర్ ప్రేమికులందరికీ గమనిక! సోనీ లివ్ సగర్వంగా అఖిల్ అక్కినేని ఏజెంట్ ప్రత్యేక ప్రీమి యర్‌ను ప్రకటించినందున, ఉత్తేజపూర్వకమైన సినిమాటిక్ కోలాహలం కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి. థియేట్రికల్ విడుదల తర్వాత, ఈ స్పై-థ్రిల్లర్ మీ స్క్రీన్‌లను మరోసారి జ్వలింపజేయడానికి తిరిగి వస్తోంది 2023 సెప్టెంబర్ 29 నుండి సోనీ లివ్ లో మాత్రమే. ప్రశంసలు పొందిన చిత్రనిర్మాత సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించిన, ఏజెంట్ చిత్రం అంతా కూడా రికీ చుట్టూ తిరుగుతుంది. ఆయన ది డెవిల్ అని కూడా పిలువబడే రా చీఫ్ కల్నల్ మహదేవ్ చేత సవాలుతో కూడిన మిషన్‌ను కేటాయించబడిన ఔత్సాహిక రా ఏజెంట్. భారతదేశాన్ని నాశనం చేయడా నికి ఒక క్రూరమైన ప్రణాళికను కలిగి ఉన్న రా మాజీ ఏజెంట్, ధర్మ అలియాస్ ది గాడ్‌ని పట్టుకోవడానికి రికీ ఓ బిగినర్ గా చొరబడాలి. కానీ ఈ మిషన్ ఊహించని మలుపు తీసుకున్నప్పుడు ఏం జరుగుతుంది.

